జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 22 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 198 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:21 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృధా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అల్మట్టి డ్యాం ఎత్తుపెంపును వ్యతిరేకిస్తున్నాం

### భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

అల్మట్టి డ్యాం ఎత్తుపెంపును ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం గుండెబోయిన గూడెం

మిగతా1 2లో..

## పోలీసు వాహనాలపై 'టీఎస్' స్థానంలో 'టీజీ'

### ప్రభుత్వ నిర్ణయం మేరకు పోలీసు శాఖ చర్యలు

హైదరాబాద్ నగర రోడ్లపై తిరిగే పోలీసు వాహనాల రూపురేఖలు మారుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సంక్షిప్త నామాన్ని 'టీఎస్'

మిగతా 2లో..

## ప్రస్తుత వీసా, రెన్యువల్స్‌దారులకు ఊరట

- తాజా ఫీజు పెంపు నిబంధన వర్తించదని వెల్లడి
- లక్ష డాలర్ల ఫీజు జీవిత కాలానికి చెల్లింపు
- ఒకసారి మాత్రమే చెల్లించే వెసులుబాటు
- కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికే వర్తింపు
- వైట్ హౌజ్ నుంచి కీలక ప్రకటన
- భారత విదేశాంగ శాఖ సైతం ప్రకటన విడుదల




అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి జారీ చేసే హెచ్1-బీ వీసా దరఖాస్తు ఫీజు పెంపుపై ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు పుట్టిస్తుంది. ట్రంప్ నిర్ణయం ఎందరో ఉద్యోగార్ధులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈక్రమంలో తాజా 1-బీ వీసాపై వైట్ హౌస్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుత వీసాలకు, రెన్యువల్స్ కి తాజా ఫీజు పెంపు నిబంధన వర్తించదని వెల్లడించింది. కొత్తగా వచ్చే ఏడాది నుంచి జారీ చేయనున్న వీసాలకు మాత్రమే లక్ష డాలర్ల ఫీజు వర్తిస్తుందని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. 2025 లాటరీ వీసాలకు సైతం పాత ఫీజులే వర్తిస్తాయని వెల్లడించింది. అయితే కొత్తగా హెచ్1 బి వీసాకు

మిగతా 2లో..




"సోమవారం నుంచి జీఎస్టీ ఉత్సవ్ ప్రారంభం కానుంది. జీఎస్టీ తగ్గింపు వల్ల పేదలు, మధ్యతరగతికి ఎంతో మేలు జరుగుతుంది. ఈ మార్పులు రాష్ట్రాల అభివృద్ధికి దోహదం చేస్తాయి. ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుంది. ఆత్మనిర్భర్ భారత్‌కు మరింత ఊతమిస్తాయి. సరికొత్త చరిత్ర సృష్టించేందుకు ఇది దోహదం చేస్తాయి. దేశమంతా సంతోషపడే జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి వస్తున్నాయి. జీఎస్టీ 2.0 సంస్కరణలు భారత వృద్ధిరేటుకు మరింత ఊతమిస్తాయి. గతంలో దేశంలో రకరకాల పేర్లతో ఎన్నో పన్నులు ఉండేవి. రకరకాల పన్నులతో ప్రజలు అయోమయానికి గురయ్యేవారు. అన్నిరకాల పన్నులను రద్దు చేసి 2017లో జీఎస్టీ తీసుకువచ్చాం. దేశంలోని అన్ని వర్గాలతోనూ చర్చించి ఈ సంస్కరణలు తెచ్చాం. రేపటి నుంచి కేవలం రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. తాజా మార్పులతో వస్తు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పెట్టుబడుల ప్రవాహం పెరుగుతుంది. ప్రజల పొదుపు పెరుగుతుంది"

# జీఎస్టీ సంస్కరణలు విప్లవాత్మకం

- ఇకపై కేవలం రెండు శ్లాబులు మాత్రమే
- రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గాయి
- పెట్టుబడులు, పొదుపు చాలా పెరుగుతుంది
- జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోడీ



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. కొత్త జీఎస్టీ రేట్లు రేపు, సెప్టెంబర్ 22న అమలులోకి వస్తాయన్నారు. తదుపరి తరం జీఎస్టీసంస్కరణలు, ఈ పొదుపు పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మందికి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు మోదీ. నవరాత్రి మొదటి రోజున స్వావలంబన దిశగా ఒక పెద్ద అడుగు వేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రేపటి నుండి అందరికీ తీపి కబుర్లు అందుతాయన్నారు. పొదుపు పండుగ నుండి అందరూ ప్రయోజనం పొందుతారన్నారు. ఈ కొత్త రేట్లు అనేక వస్తువుల ధరలను తగ్గిస్తాయని, సామాన్యులకు గణనీయమైన ఉపశమనం కలిగిస్తాయని అన్నారు. జీఎస్టీ అమలు తర్వాత ఇది అతిపెద్ద సంస్కరణగా భావిస్తున్నారు. "జీఎస్టీని

మిగతా 2లో..

## నేటి నుంచే జీఎస్టీ 2.0

- దేశ ప్రజలకు కేంద్రం డబుల్ బొనాంజా..
- అమల్లోకి రానున్న జీఎస్టీ సంస్కరణలు
- మరింత సులభతరం కానున్న పన్ను రెట్లు
- జీఎస్టీ భారీగా తగ్గింపు, ట్యాక్స్ లిమిట్ పెంపు

దేశవ్యాప్తంగా నేటి నుంచి జీఎస్టీ సంస్కరణలు అమల్లోకి రానున్నాయి. పన్ను రేట్లను సులభతరం చేయడం, అసంబద్ధతలను తొలగించడం లక్ష్యంగా ఈ మార్పులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, కొత్త పన్ను రేట్లు, మినహాయింపులపై ప్రజలు, వ్యాపారుల్లో నెలకొన్న పలు సందేహాలను నివృత్తి చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక వివరణాత్మక ప్రకటన విడుదల చేసింది. తరచూ తలెత్తే కొన్ని ముఖ్యమైన ప్రశ్నలకు ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలు ఇక్కడ ఉన్నాయి. టర్మ్ ప్లాన్లు, ఎండోమెంట్ పాలసీలు, యూలిప్‌లతో సహా అన్ని రకాల వ్యక్తిగత జీవిత బీమా పాలసీలకు

మిగతా 2లో..

## సంస్థల ఎన్నికల నిర్వహణపై సీఎస్ సమీక్ష

### జిల్లాల కలెక్టర్లతో సుదీర్ఘంగా టెలికాన్ఫరెన్స్



రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రామకృష్ణారావు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఆదివారం సచివాలయంలో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, ఆ శాఖ డైరెక్టర్ సృజనతో కలిసి జిల్లాల కలెక్టర్లతో రెండున్న గంటలపాటు సుదీర్ఘంగా టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'ఏం చేద్దాం..

మిగతా 2లో..

## జీఎస్టీ అంటే 'వృద్ధిని అణిచివేసే పన్ను'

- జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయాల ఘనతను మోదీ సొంతమా?
- రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం ఎందుకు పొడిగించలేదు
- పెట్రోల్, మద్యం, విద్యుత్‌ను జీఎస్టీ పరిధిలోకి తేవాలి
- మోదీ జీఎస్టీ ప్రకటనపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు

జీఎస్టీ)లో కీలక సంస్కరణలు చేపడుతున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన కొద్ది గంటల్లోనే కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ప్రకటించిన మార్పులు ఏమాత్రం సరిపోవని, రాజ్యాంగబద్ధమైన జీఎస్టీ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాల ఘనతను ప్రధాని ఒక్కరే దక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపించింది. ఆదివారం సాయంత్రం ప్రధాని జాతినుద్దేశించి ప్రసంగించిన

మిగతా 12లో..



## కన్నులపండువగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు!

బతుకమ్మ సంబురం రాష్ట్ర వ్యాప్తంగా మొదలైంది. తంగేడు, గునుగు, గుమ్మడి, కట్ల, గులాబీ, బంతి పూలతో అందంగా పేర్చిన ఎంగిలి పూల బతుకమ్మల చుట్టూ.. ఏమేమీ పువ్వోప్పునే గౌరమ్మా.. ఏమేమీ కాయొప్పునే..!!, బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... అంటూ ఆడి, పాడిన మహిళా లోకం తొమ్మిది రోజులు పాటు సాగే బతుకమ్మ వేడుకలకు ఆదివారం అట్టహాసంగా శ్రీకారం చుట్టింది.

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

### నీటమునిగిన రహదారులు

హైదరాబాద్‌లో ఆదివారం సాయంత్రం నుంచి కుండపోత వర్షం కురిసింది. పలుచోట్ల వర్షం తీవ్రత ఎక్కువగా ఉండటంతో రహదారులు నీటమునిగాయి. ముఖ్యంగా బాలాపూర్, ఇబ్రహీంపట్నం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, మహేశ్వరం పరిసర ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.

మిగతా 12లో..

## సిద్దిపేట ఎవ్వరి జాగీరు కాదు

- ఆంక్షలకు భయపడేది లేదు
- తల్లికి పిల్లను పాపిన వాళ్లను వదిలిపెట్టా..
- మీరు వెంటుంటే జన్మభూమి కర్మభూమి కావొచ్చు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




సిద్ధిపేట,సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి): ఏ ఊరు ఎవ్వరి జాగీరు కాదని అడ్డుకోవాలని చూస్తే భరతం పడతానని తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. కొందరు సిద్దిపేట ను తన ప్రైవేట్ ప్రాపర్టీలాగా, కే జి ఎఫ్ సామ్రాజ్యాంగా మార్చుకున్నారని, ఇన్నాళ్లు చూస్తూ ఊరుకున్నా... ఇక పై వారి ఆటలు సాగవన్నారు. బతుకమ్మ సంబరాల్లో భాగంగా ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలో పాల్గొనేందుకు కల్వకుంట్ల కవిత సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామానికి వచ్చారు. గ్రామంలోనే బతుకమ్మ పేర్చి, పలు దేవాలయాల్లో మొక్కులు తీర్చుకొని, ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన

మిగతా 12లో..

## గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు

### ఒక్కసారిగా నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు

### కూల్చివేతలను వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళన



హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలు మరోసారి హాట్‌టాపిక్‌గా మారాయి. గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు హైటెన్షన్‌కు దారితీశాయి.. దీంతో గాజులరామారంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హైడ్రా కూల్చివేతలను వ్యతిరేకిస్తూ స్థానికులు ఆందోళన చేపట్టారు. ఇళ్ల కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాధితులు.. తాము కొనుక్కున్న ఇళ్లను కూల్చవద్దని వేడుకున్నారు. బతుకమ్మ పండుగ వేళ ఇళ్లను కూల్చివేయడంపై ఆవేదన వ్యక్తంచేశారు. జేసీబీలను అడ్డుకుని ధర్నాకు దిగిన గాజులరామారం బాధితులు.. ఇళ్లను అమ్మినవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ పండుగ వేళ ఇళ్లను కూల్చివేయడంపై బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. హైడ్రా కూల్చివేతల ప్రాంతంలో బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. సర్వే నంబర్ 307లో అక్రమంగా

మిగతా 12లో..

## కేఏ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు

హైదరాబాద్: ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డా. కె.ఎ. పాల్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చాయి. కేఏ పాల్ తనను లైంగికంగా వేధిస్తున్నాడంటూ ఓ మహిళా ఉద్యోగి షీ టీమ్‌ను ఆశ్రయించింది. బాధితురాలు కొంతకాలం నుంచి పాల్ కార్యాలయంలో పనిచేస్తున్నారని సమాచారం. కేఏ పాల్ తనపై లైంగిక వేధింపులపై

మిగతా 12లో..

# సంపాదకీయం

## మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయిస్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# ప్రస్తుత వీసా, రెన్యువల్స్‌దారులకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

దరఖాస్తు చేసుకునే వారు లక్ష డాలర్ల ఫీజు జీవిత కాలానికి ఒకసారి మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టీకరించింది. ఇప్పటికే హెచ్1-బీ వీసాలు కలిగి ఉన్నవారు, ప్రస్తుతం యూఎస్ వెలుపల ఉన్నవారు తిరిగి ప్రవేశించడానికి ఫీజు వసూలు చేయమని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఎక్స్‌లో చేసిన ట్వీట్‌లో స్పష్టం చేశారు.ఇది వార్షిక రుసుము కాదు. ఇది పిటిషన్‌కు మాత్రమే వర్తించే ఒకేసారి చెల్లించాల్సిన రుసుము. హెచ్1-బీ వీసా హోల్డర్లు ఎప్పటి మాదిరిగానే దేశం విడిచి వెళ్లి తిరిగి ప్రవేశించవచ్చు. వీరికి నిన్నటి ప్రకటన ఏవిధంగానూ ప్రభావితం చేయదు.. ఇది కొత్త వీసాలకు మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుత వీసాదారులకు, రెన్యువల్‌కు వర్తించదు. ఇది కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుంది' అని ఆమె తెలిపారు. ఈ కొత్త నిబంధనపై భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా హెచ్1-బీ వీసా కార్యక్రమంపై ప్రతిపాదిత ఆంక్షలకు సంబంధించిన నివేదికలను ప్రభుత్వం పరిశీలిస్తోంది. ఈ నిర్ణయం ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నాము. భారతీయ పరిశ్రమ కూడా ఈ నిబంధనలకు సంబంధించి కొన్ని అపోహలను తొలగించేందుకు ప్రయత్నిస్తోందని తెలిపింది. ఈ నేపథ్యంలో అమెరికాలో ఉన్న భారతీయులకు సహాయం చేసేందుకు భారత రాయబార కార్యాలయం ఒక అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్‌ను విడుదల చేసింది. ఈ నంబర్ ద్వారా తక్షణ సహాయం కావాల్సిన భారతీయులు సంప్రదించవచ్చు.o1-202-550-9931 (ఫోన్ %ఓ% వాట్సాప్). ఈ నంబర్ సాధారణ కాన్సులర్ సేవల కోసం కాదని, కేవలం అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఈ నంబర్ ఉపయోగించాలని రాయబార కార్యాలయం స్పష్టం చేసింది.

# జీఎస్టీ సంస్కరణలు విప్లవాత్మకం

మొదటిపేజీ తరువాయి..

సంస్కరించాలనే ఈ నిర్ణయం స్వావలంబన భారతదేశం వైపు ఒక ప్రధాన అడుగు" అని ప్రధాని మోదీ జాతినుద్దేశించి అన్నారు. "జీఎస్టీ



సంస్కరణ దేశంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తుంది. వివిధ పన్నుల కలయికగా ఉన్న మునుపటి పన్ను వ్యవస్థ సామాన్య పౌరుడికి మేలు చేస్తుంది. ప్రజా ప్రయోజనం కోసం, జాతీయ ప్రయోజనం కోసం జీఎస్టీని అమలు చేసాము. ఇప్పుడు దేశం డజన్ల కొద్దీ పన్నుల భారం నుండి విముక్తి పొందింది. 'ఒకే దేశం, ఒకే పన్ను' కల సాకారమైంది." అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. తగ్గిన జీఎస్టీ రేటుతో పౌరులు తమ కలలను సాధించుకోవడం ఇప్పుడు సులభం అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. చాలా రోజువారీ వస్తువులు మరింత సరసమైనవిగా మారాయి. 99% వస్తువులపై ఇప్పుడు 5% మాత్రమే పన్ను విధించడం జరగుతుందని ఆయన అన్నారు. స్వతంత్ర భారతదేశంలోని ప్రధాన పన్ను సంస్కరణలు అన్ని రాష్ట్రాలను కలుపుకోవడం ద్వారా సాధ్యమయ్యాయని ప్రధాని మోదీ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాల ఫలితంగా దేశం ఇప్పుడు డజన్ల కొద్దీ పన్నుల నుండి విముక్తి పొందిందని ప్రధాని అన్నారు.

2014లో దేశసేవ చేసే అవకాశం మాకు ఇచ్చినప్పుడు, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా %+టా%ని ప్రాధాన్యతగా చేసుకున్నామని ప్రధాని మోదీ తెలిపారు. ప్రతి వాటాదారుడితో చర్చించాము, ప్రతి రాష్ట్రంలోని ప్రతి సందేహాన్ని పరిష్కరించాము. ప్రతి ప్రశ్నకు పరిష్కారాలను కనుగొన్నాము" అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సంస్కరణలు భారతదేశ వృద్ధిని వేగవంతం చేస్తాయి, వ్యాపారం చేయడాన్ని సులభతరం చేస్తాయి. అభివృద్ధి కోసం పోటీలో ప్రతి రాష్ట్రాన్ని సమాన భాగస్వామిగా చేస్తాయి" అని ప్రధాని మోదీ అన్నారు. మన వ్యాపారులు పన్నుల వలలో చిక్కుకున్నారు. %మీవీజు%లతో అనుబంధించిన వ్యాపారాల నుండి గొప్ప అంచనాలు ఉన్నాయి. మన చిన్న పరిశ్రమలు ఏమి ఉత్పత్తి చేసినా, అవి ప్రపంచంలోనే అత్యుత్తమంగా ఉండాలి" అని ప్రధాని మోదీ అన్నారు. దేశ ప్రజలను ఉద్దేశించి 19 నిమిషాల పాటు చేసిన ప్రసంగంలో, ప్రతి ఇల్లు స్వదేశీకి చిహ్నంగా మారాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. "నేను స్వదేశీని కొంటున్నానని గర్వంగా చెప్పండి" అని అన్నారు.

## సంస్థల ఎన్నికల నిర్వహణపై సీఎస్ సమీక్ష

మొదటిపేజీ తరువాయి..

ఎలా వెళ్దాం.. మీరు రెడీగా ఉన్నారా? హైకోర్టుకు ఈ నెల 30వ తేదీలోపు సమాధానం చెప్పాల్సి ఉన్నందున.. ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడవచ్చు. రిజర్వేషన్ల పరిస్థితి ఏమిటి? ముందు జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు పెట్టడమా? లేదా సర్పంచ్‌ల ఎన్నికకు పోదామా? అన్నీ ఒకేసారి పెట్టడం సాధ్యమా? ప్రజలు ఏమనుకుంటున్నారు? ఎన్నికలపై ప్రజల పల్స్ ఎలా ఉన్నది?'.. ఇలా అనేక అంశాలపై సీఎస్ అధికారులతో చర్చించినట్టు తెలిసింది. ఈ సందర్భంగా బీసీ కమిషన్ డాటా కూడా కలెక్టర్లకు అందజేశారు. రఫ్‌గా రిజర్వేషన్లు అమలుపై కరసత్తు చేయాలని ఆదేశించినట్టు సమాచారం. తాజాగా ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్ చేస్తూ.. ఇప్పట్లో స్థానిక సంస్థల ఎన్నికలు లేవని చెప్పడం, మరోవైపు స్థానిక పోరుపై సీఎస్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించడం ప్రాధాన్యం సంతరించుకున్నది. గత ఫిబ్రవరిలోనూ ఎంసీఆర్‌హెచ్చార్డీలో కలెక్టర్లు, ఎంపీడీవో ఇతర అధికారులతో కూడా సమావేశాలు నిర్వహించారు. అప్పుడు ఎన్నికల షెడ్యూల్ విడుదల అవుతున్నది అన్నట్టుగా కాంగ్రెస్ నేతలు లీకులు ఇచ్చారు. తీరా చూస్తే ఏమీలేదు. గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నదని సర్వేల్లో, ఫీడ్‌బ్యాక్‌ల్లో తేలడంతో ప్రభుత్వం వెనుకడుగు వేసింది. ఈ నేపథ్యంలో కొందరు సర్పంచ్‌లు హైకోర్టును ఆశ్రయించడంతో సెప్టెంబర్ 30వ తేదీలోగా ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో హైకోర్టు విధించిన డెడ్‌లైన్ సమీపిస్తున్న తరుణంలో ఈ సారి కనీసం షెడ్యూల్ ప్రకటించాలని చూస్తున్నట్టు తెలిసింది. అయితే, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తున్నట్టు ప్రభుత్వం జీవో జారీచేయాల్సి ఉంటుంది. జీవోను సవాల్ చేస్తూ ఎవరైనా కోర్టుకు వెళ్తే న్యాయ విచారణకు అది నిలబడదని న్యాయ నిపుణులు చెప్తున్నారు. అన్నీ అనుకున్నట్టు జరిగితే.. జీవో జారీ తర్వాత రిజర్వేషన్ల కేటాయింపు, మహిళా రిజర్వేషన్లు, రొటేషన్ మార్పు, గెజిట్ జారీకి ఎటులేదన్నా కనీసం వారం పది రోజులు పడుతుందని అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే వార్డులవారీగా పోలింగ్ కేంద్రాలను, ఓటర్ల తుది లిస్టును తెలంగాణ ఎన్నికల కమిషన్ సిద్ధం చేసింది

## కన్నులపండువగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు!

మొదటిపేజీ తరువాయి..

పల్లె నుంచి పట్టణం దాకా ప్రతి ఊరిలో, ప్రతి వీధిలో పండగ శోభ సంతరించుకోగా.. ఎక్కడికక్కడ బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ధర్మపురి క్షేత్రంలో బతుకమ్మ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా క్షేత్రంలోని మున్సిపాలిటీ, వివిధ వీధుల్లో, కోనేరు వద్ద అనేక మంది మహిళలు, యువతులు, చిన్నపిల్లలు సాంప్రదాయ రీతిలో తెలంగాణ జానపద, బతుకమ్మ, గౌరీ దేవి పాటలుపాడుతూ ఆటలు ఆడారు. రాత్రి వేళలో బతుకమ్మలను వాడలో ఏర్పాటు చేసిన గుంతలు, కోనేరు, గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. స్థానిక మున్సిపాలిటీ వద్ద ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సంగి సత్యమ్మ సహా, మాజీ మహిళా కౌన్సిలర్లు, రిసోర్స్ పర్సన్లు ఒకే రకం చీరెలు ధరించి బతుకమ్మ ఆట ఆడారు. ఈ సందర్భంగా పట్టణ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వివిధ వీధుల్లో, కోనేరు, గోదావరి నది వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది బతుకమ్మను ఆడారు. కార్యక్రమంలో ఎంపీవో రవిబాబు, పంచాయితీకార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.మండలంలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. రాంపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ బద్దం తిరుప తిరెడ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మహిళలు పెద్ద ఎత్తు న తరలివచ్చి బతుకమ్మ ఆడారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిగాయి. సాయంత్రం ప్రధాన కూడళ్ల వద్ద , ఆలయాల వద్ద బతుకమ్మలను పెట్టి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. బతుకమ్మ పాటలతో వీధులన్నీ మార్మోగిపోయాయి. అనంతరం జన్మభూమినగర్‌చెరువులో, ప్రధానకూడళ్ల వద్ద, రాళ్లవాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. కాగా విశ్వనాథ ఆలయం ప్రధాన అర్చకుడు నరహరిశర్మ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వం, ఆచార వ్యవహారాలకు బతుకమ్మ పండగ అద్దం పడుతుందన్నారు. మంచిర్యాల మార్కెట్ ప్రాంతంలో ఉదయం వ్యాపారులు వివిధ రకాల పూలను విక్రయించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో మార్కెట్‌లో పూలను కొనుగోలు చేశారు. బీఆర్ఎస్ ప్రధాన కార్యాలయం తెలంగాణభవన్‌లో ఆదివారం నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ సంబురం అంబరాన్నంటింది. బీఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళా నేతలు తరలివచ్చారు. రంగురంగుల పూలు, కోటొక్క పాటలతో కోలాహలం నెలకొన్నది. 'బతుకమ్మ.. బతుకమ్మ మా తల్లీ బతుకమ్మా.. చిత్తూ చిత్తూల బొమ్మా.. శివుని ముద్దుల గుమ్మా.. బంగారు బొమ్మ దొరికెనమ్మా ఈ వాడలోనా.. బంతి పూదోటలన్నీ బంగారు వర్ణమై బతుకమ్మ రూపంలో మెరిసెనే..' లాంటి బతుకమ్మ పాటలతో తెలంగాణభవన్ ప్రాంగణం ప్రతిధ్వనించింది. మధ్యాహ్నం మహిళా నేతలందరూ కలిసి సంప్రదాయబద్ధంగా పాటలు పాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. అనంతరం తెలంగాణభవన్ ప్రాంగణంలో ఉంచి 'బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో.. రామనే శ్రీరామ ఉయ్యాలో' అంటూ పాడుతూ లయబద్ధంగా బతుకమ్మ ఆడారు. చిన్నారులు సైతం వారితో పాదం కలిపారు. అనంతరం సమీపంలోని నీటి కొలనులో నిమజ్జనం చేశారు. అనంతరం ఫలహారం ఇచ్చిపుచ్చుకొని ఇండ్లకు తిరుగు పయనమయ్యారు.



## పోలీసు వాహనాలపై 'టీఎస్' స్థానంలో 'టీజీ'

మొదటిపేజీ తరువాయి..

నుంచి 'టీజీ'గా మార్చిన నేపథ్యంలో, హైదరాబాద్ పోలీసులు తమ వాహనాల నెంబర్ ప్లేట్లను మార్చే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, కొత్త 'టీజీ' నెంబర్ ప్లేట్లతో కూడిన 134 పెట్రోలింగ్ వాహనాలను ఆదివారం తిరిగి విధుల్లోకి ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ సూచనలతో ఈ మార్పులు జరుగుతున్నాయి. సిటీ ఆర్మ్ రిజర్వ్ (సీఏఆర్) హెడ్‌క్వార్టర్స్ అధికారులు ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 188 ప్రభుత్వ వాహనాలకు కొత్త నెంబర్ ప్లేట్లు అమర్చడంతో పాటు, వాటికి అవసరమైన మరమ్మతులు కూడా చేపడుతున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా పాత ప్లేట్లను తొలగించడం, బంపర్లు, డోర్లకు పెయింటింగ్, ఇంజిన్ రిపేర్లు, ఇతర పనుల కోసం సుమారు రూ. 1.6 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (సీఏఆర్) తెలిపారు. నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అత్యవసర సమయాల్లో తక్షణ స్పందన వంటి కీలక విధుల్లో ఈ వాహనాలు పాలుపంచుకుంటాయని అధికారులు పేర్కొన్నారు. తొలి దశలో పెట్రోలింగ్ వాహనాల ప్రక్రియ పూర్తి కాగా, త్వరలోనే ట్రాఫిక్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, పైలట్, ఇంటర్‌సెప్టర్ వాహనాలకు కూడా 'టీజీ' నెంబర్ ప్లేట్లను అమర్చనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వాహనాలను ఎల్లప్పుడూ శుభ్రంగా, మంచి కండిషన్‌లో ఉంచుకోవాలని డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, 2024 ఫిబ్రవరిలో రాష్ట్ర సంక్షిప్త నామాన్ని మార్చాలని నిర్ణయించింది. గత ప్రభుత్వం ఎలాంటి నియమాలు పాటించకుండా 'టీఎస్'ను ఎంచుకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కూడా వాహన రిజిస్ట్రేషన్ల కోసం 'టీజీ' కోడ్‌ను అధికారికంగా ప్రకటించడంతో, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాల్లో ఈ మార్పును అమలు చేస్తున్నారు.

## అల్మట్టి డ్యాం ఎత్తుపెంపును వ్యతిరేకిస్తున్నాం

మొదటిపేజీ తరువాయి..

శివారులో జరుగుతున్న జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ పనులను ఆదివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ఆల్మట్టి డ్యాం పెంపుపై సుప్రీం కోర్టులో కేసు నడుస్తుందని, దీనిపై కృష్ణా ట్రిబ్యునల్‌లో పోరాటం చేస్తున్నట్టు తెలిపారు. తాను సోమవారం ఢిల్లీ వెళ్లి ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపు అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.కృష్ణా, గోదావరి జలాల కోసం తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదని తెలిపారు. తమ్మిడిహట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ నిర్మించేందుకు సంసిద్ధంగా ఉన్నామని, దీనిపై త్వరలో కార్యాచరణ చేపడుతమని పేర్కొన్నారు. ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్ట్ బరాజ్ పునరుద్ధరణ పనులు చేసేందుకు ముందుకు వెళ్తామని చెప్పారు. గుండెబోయిన గూడెం గ్రామశివారులో రూ.302 కోట్లతో నిర్మిస్తున్న జాన్‌పహాడ్ లిఫ్ట్ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## నేటి నుంచే జీఎస్టీ 2.0

మొదటిపేజీ తరువాయి..

ఈ మినహాయింపు వర్తిస్తుంది. వీటి రీ-ఇన్సూరెన్స్‌కు కూడా జీఎస్టీ నుంచి మినహాయింపు ఉంటుంది.వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలు, ఫ్యామిలీ ఫ్లోటర్, సీనియర్ సిటిజన్ ప్లాన్‌లకు జీఎస్టీ నుంచి మినహాయింపు కల్పించారు. వీటి రీ-ఇన్సూరెన్స్‌కు కూడా ఇది వర్తిస్తుంది.దు. రోడ్డు మార్గంలో ప్రయాణికుల రవాణాపై ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) లేకుండా 5% జీఎస్టీ కొనసాగుతుంది. ఆపరేటర్లు కోరుకుంటే ఐటీసీతో 18% ఎంచుకోవచ్చు. విమాన ప్రయాణంలో ఎకానమీ క్లాస్‌పై 5%, ఇతర క్లాసులపై 18% పన్ను ఉంటుంది.రవాణాలో విమాన ప్రయాణం లేకపోతే, పరిమిత ఐటీసీతో 5% పన్ను వర్తిస్తుంది. ఒకవేళ రవాణాలో కొంత భాగం విమాన మార్గంలో జరిగితే, పూర్తి ఐటీసీతో 18% రేటు వర్తిస్తుంది.డెలివరీ సేవలు అందించే వ్యక్తి జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే, ఈ-కామర్స్ ఆపరేటర్ జీఎస్టీ చెల్లించాలి. ఒకవేళ సర్వీస్ ప్రొవైడర్‌కు రిజిస్ట్రేషన్ ఉంటే, వారే పన్ను చెల్లించాల్సి ఉంటుంది. లోకల్ డెలివరీ సేవలపై 18% జీఎస్టీ వర్తిస్తుంది.పాత స్టాక్‌ను వెనక్కి పిలవాల్సిన పనిలేదు. తయారీదారులు సవరించిన ధరల జాబితాను డీలర్లు, రిటైలర్లు, రెగ్యులేటర్లకు పంపిస్తే సరిపోతుంది. మార్కెట్లో ఉన్న స్టాక్‌ను కొత్త ధరలతో బిల్లింగ్ చేస్తూ అమ్ముకోవచ్చు.మందులకు పూర్తి మినహాయింపు ఇస్తే, వాటి తయారీలో వాడే ముడిపదార్థాలపై చెల్లించిన పన్నుకు తయారీదారులు ఐటీసీని క్లెయిమ్ చేసుకోలేరు. దీనివల్ల ఉత్పత్తి వ్యయం పెరిగి, ఆ భారం వినియోగదారులపై పడుతుంది. అందుకే 5% రాయితీ రేటును కొనసాగిస్తున్నారు.పత్తిపై రివర్స్ ఛార్జ్ విధానంలో పన్ను విధిస్తారు, కాబట్టి రైతులు నేరుగా జీఎస్టీ చెల్లించరు. టెక్స్‌టైల్ పరిశ్రమకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చైన్ దెబ్బతినకుండా ఉండేందుకు ఈ విధానం సహాయపడుతుంది.

## మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**మంచిర్యాల ,21,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ గౌరవ అధ్యక్షులు శుద్ధ మల్ల హరికృష్ణ మాట్లాడుతూ, తమ ప్రియతమ నేత ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రాఉ ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని మనసారా దేవుని కోరుకుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యామ్ కుమార్, ఆవుల శ్రీను, చిప్పకుర్తి లింగయ్య, అవునూరి రాజేశం, మధుకర్,సుధాకర్, లక్ష్మీనారాయణ, కుయ్యల వెంకటి, రాజేందర్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

:::

36. 036

నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన 3కే రన్‌లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి







**మంచిర్యాల, 21, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవ పక్షంలో భాగంగా బీజేపీ రాష్ట్ర యువ మోర్చా ఆధ్వర్యంలో ఆదివారం "ఫర్ ఎ డ్రగ్ ఫ్రీ నేషన్ "నినాదంతో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో నిర్వహించిన 3కే రన్‌లో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిగ, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, ఎమ్మెల్సీలు అంజి రెడ్డి, మల్కా కొమురయ్యలతో కలిసి ప్రారంభించారు.

## మహాకవి గురజాడ వేంకట అప్పా రావు తెలుగు సాహిత్యానికి ఆధునికత్వం తెచ్చిన మహాకవి





**మంచిర్యాల, 21, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** మహాకవి గురజాడ వేంకట అప్పా రావు తెలుగు సాహిత్యానికి ఆధునికత్వం తెచ్చిన మహాకవి అని, తెలుగు నాటకం,కవిత్వం సామాజిక సంస్కరణలకు చిరస్థాయిగా నిలిపిన వ్యక్తని గురజాడ అప్పా రావు సాహితీ సేవల, వారి రచన సంస్థ గౌరవ అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు బిజుమళ్ళ ఆనంద రావు అన్నారు. జిల్లా సాహితీ సంరక్షణ సమితి సెప్టెంబర్ మాస మొదటి సమావేశము సంస్థ అధ్యక్షుడు దండనాయకుల వామన్ రావు అధ్యక్షతన మంచిర్యాల జిల్లా కేంద్రం లో ఆదివారం నిర్వహించారు. నేడు గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా గురజాడ అప్పా రావు సాహితీ సేవలను , వారి రచనలపై సంస్థ గౌరవ అధ్యక్షులు బిజుమళ్ళ ఆనంద రావు సాహితి ప్రసంగం చేశారు. ఆయన రచనలో సమాజంలోని అసమానతలు, మూఢనమ్మకాలు, స్త్రీలు హక్కులపై దృష్టి సారించారని అన్నారు. కన్యాశుల్కం,ముత్యాల సరాలు, సారంగధర ముఖ్య రచనలని ఆయన "కన్న కలపు చిన్న బుద్దులు" అనే వ్యాసంలో మూఢ విశ్వాసాలను ఖండించినారని వివరించారు.

ఆయనకు నేడు సమితి పక్షాన ఘన నివాళులర్పించు కోవడం అదృష్టంగా భావిస్తున్నానని వివరించారు. ఈ సందర్భంగా కవులు ఘనపురం సంతోష్ శ్రీనివాస్ తమ కవితా గానం చేశారు.

## దేశసేవకు అంకితమైన ఉద్య మాల ఊపిరి డా,కొండాలక్ష్మణ్ బాపూజీ

**– బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆ చార్య కొండా లక్ష్మణ్ బాపూజీ పోషించిన పాత్ర మరువలేనిదని, 1969లో తొలి దశ పోరా టంలోనే కీలక పాత్ర పోషించి, మంత్రి పదవిని కూడా త్యజిం చిన త్యాగశీలి అని, మూడు దశల ఉద్యమాలకు ఊపిరి లూదిన కొండా లక్ష్మణ్ బాపూ జీ అని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కొనియాడారు. విశా లాంధ్రను తీవ్రంగా వ్యతిరేకించి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో కీల క పాత్ర పోషించారని అన్నారు. నిజాం నవాబు నిరంకుశ పాల నపై అలుపెరగని పోరాటం చే శారని పేర్కొన్నారు. ఆదివారం నేరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన నివాసంలో ఏర్పాటు చేసిన డా,కొండ లక్ష్మన్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ ప్రత్యేక స్వా తంత్ర పోరాటం, నిజాం నిరం కుశ వ్యతిరేక ఉద్యమం, ప్రత్యే క తెలంగాణ కోసం ఇలా మూ డు దశల ఉద్యమాల్లో ప్రముఖ పా త్ర పోషించి దేశ సేవకు అంకితమైన వ్యక్తి కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యమాలతోపాటు ప్రజా ప్రతినిధిగా నిరంతరం ప్ర జాసేవ కోసం తపించారని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాంకిడిలో 1915 సెప్టెం బరు 27న జన్మించిన కొండా ల క్ష్మణ్ న్యాయవాద విద్యను అ భ్యసించారని, నాడు నిజాం ని రంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ విముక్తి పో రాటంలో చురుగ్గా పాల్గొన్నార ని ఈ సందర్భంగా గుర్తు చేశా రు. ఈ కార్యక్రమంలో బోథ్ ని యోజక వర్గంలో వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పా ల్గొన్నారు.

## అటవీ ప్రాంతంలో చెట్లు నరికిన 26 మంది అరెస్ట్

**– 14 రోజుల రిమాండ్ – అటవీ ప్రాంతాన్ని ఆక్రమిస్తే కఠిన చర్యలు. ఎఫ్.డి.ఓ రామ్మోహన్**





**జన్నారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** అటవీ ప్రాంతంలో అక్రమంగా గుడిసెలు వేసుకొని, విలువైన టేకు చెట్లు నరికిన గిరిజనులకు లక్షెటిపేట కోర్టు 14 రోజులు రిమాండ్ విధించినట్లు జన్నారం ఎఫ్.డి.ఓ రామ్మోహన్ తెలిపారు. ఆదివారం రోజున మండల కేంద్రంలోని అటవీశాఖ టిడిసి సెంటర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రంలోని జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ కవ్వాల్ సెక్షన్ లోతొర్రే బీట్ లోని పాలగోరి అటవీ ప్రాంతంలో కంపార్ట్ నెంబర్ 280 లో అక్రమంగా గుడిసెలు వేసుకొని విలువైన టేకు చెట్లను నరికిన కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ యు జైనుర్ లింగాపూర్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 26 మంది గిరిజనులపై మంచిర్యాల డి.ఎఫ్.ఓ శివ్ ఆశిష్ సింగ్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం అరెస్టు చేసి లక్షెట్టిపేట జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరుచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు జన్నారం ఎఫ్.డి.ఓ రామ్మోహన్ తెలిపారు.వీరిని జన్నారం,ఇంధనపెల్లి రేంజ్ అధికారులు సుష్మ రావు,శ్రీధరా చారి ,అటవీ శాఖ అధికారులు ఆదిలాబాద్ జల జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలగొరి అటవీ ప్రాంతంలోని 112 సర్వే నెంబర్ లోని దాదాపు 9600 ఎకరాల పైన భూమి పూర్తిగా అటవీశాఖకు చెందినదేనని స్పష్టం చేశారు. వారు వేసుకున్న గుడిసెలను 2024 లో చట్టప్రకారం తొలగించడం జరిగిందని,వారు మళ్లీ ఆగస్ట్ లో పూజలు చేయడానికి వచ్చి మెల్లి మెల్లిగా గుడిసెలు వేయడం ప్రారంభించారు.అటవీశాఖ, పోలీస్ డిపార్ట్మెంట్, రెవెన్యూశాఖ కు చెందిన అధికారులు అటవీశాఖ భూములు ఆక్రమించుకోవడం చట్టారీత్యా నేరమని,ఇబ్బందులు పడతారని పలుమార్లు కౌన్సెలింగ్ చేసిన కూడ వారిలో మార్పు రావడం లేదని,చివరికి వారి కుల పెద్దలతో చెప్పించిన కూడ వారు వినలేదు.శుక్రవారం రోజున పాలగొరి ప్రాంతంలోని దాదాపు 4 లక్షల రూపాయల విలువైన టేకు చెట్లను నరికివేశారు.వారిని అడ్డుకున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది పైన కారం చల్లి,కర్రలతో దాడికి దిగారని అన్నారు.వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరుచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించిందని తెలిపారు. అరెస్ట్ అయినవారు అక్రమ ఆక్రమణదారులే కానీ పోడు రైతులు కాదని స్పష్టం చేశారు. ఫారెస్ట్ భూములను ఆక్రమించిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేయబడునని, వారికి సహకరించిన వారి పైన కూడా కేసులు నమోదు చేయబడును హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎఫ్.ఆర్.ఓ సుష్మ రావు,డి.ఆర్.ఓ కుమార స్వామి,ఎఫ్.ఎస్.ఓ భోజ్యా నాయక్,బీట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేయడంతో అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు

**జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్**





**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడవచ్చు అని జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక కళ్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సొసైటీ జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితులలో, సికిల్ సెల్ తల సేమియా వ్యాధిగ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని, శరీరంలో నూతన రక్తం పెంపొంది ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.సికిల్ సెల్ తల సేమియా బాధితులకు రక్తం అవసరం ఎప్పటికీ ఉంటుందని, యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. పోలీస్, ఇతర శాఖల వారీగా స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రక్తదాన శిబిరాలు నిర్వహించి యూనిట్లను సేకరించి ప్రజల ప్రాణ రక్షణలో వినియోగించడం జరుగుతుందని తెలిపారు. మెగా రక్తదాన శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయడం అభినందనీయమని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బైలా ప్రకారం గ్రామ సంఘాలలో కాలం పూర్తి అయిన లీడ ర్లు మార్పిడి కావాల్సిందే





**అడిషనల్ డిఆర్‌డిఓ గోవిం దరావు**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** బైలా ప్రకారం గ్రామ సంఘాల లో లీడర్లు మార్పిడి కావాల్సిం దేనని ఆదిలాబాద్ అడిషనల్ డిఆర్ డిఓ గోవిందా రావు అ న్నారు.ఆదిలాబాద్ జిల్లా ఉ ట్నూరు మండలంలోని మహి ళా శక్తి మండల మహిళా స మాఖ్య పరిధిలోని షాంపూర్ గ్రామ సంఘంలో గత ఐదు సం వత్సరాల నుంచి లీడర్ మా ర్పిడి జరగకపోవడంతో శనివా రం సాయంత్రం అడిషనల్ డి ఆర్ డి ఓ గోవిందరావు, ఐబీ డీపీఎం రమాకాంత, మహిళా శక్తి మండల సమాఖ్య కార్యా లయంలో షాంపూర్ గ్రామ సం ఘం పరిధిలోని స్వయం సహా యక సంఘాల లీడర్లతో సమా వేశం ఏర్పాటు చేశారు. గత ఐదు సంవత్సరాల నుంచి గ్రా మ సంఘాలలో లీడర్ల మార్పి డి జరగకపోవడంతో. అడిషన ల్ డి ఆర్ డి ఓ గోవిందరావు ఐబీ డీపీఎం స్వయం సహాయ క సంఘాలలతో లీడర్ల కు ప్ర త్యేక సమావేశం నిర్వహించి గ్రామ సంఘాలలో బైలా ప్రకా రం లీడర్ మార్పిడి జరగాలని కోరారు. ఈ సమావేశానికి హాజరైన 20 స్వయం సహాయ క సంఘాల లీడర్లు హాజరై అం దరు కలిసి అందరి సమక్షంలో అధ్యక్షురాలిగా పుష్ప, కార్యద ర్శిగా రేఖ, కోశాధికారిగా కళ్యా ణి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. అనంతరం ఏపీడీ గోవింద రావు మాట్లాడుతూ గ్రామ సం ఘాల అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి పైన చాలా గురుత రమైనటువంటి బాధ్యతలు ఉంటాయని, గ్రామ సంఘం లో ని సంఘాలన్నీ సక్రమంగా న డిచే విధంగా ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల ను ప్రతి సంఘానికి తెలిసే వి ధంగా ప్రతి మహిళలకు లబ్ధి చేకూర్చే విధంగా తెలియజేయ వలసిన బాధ్యత గ్రామ సంఘా ల ఓబీలపై ఉంటుందని అన్నా రు. ఒక గ్రామ సంఘం అన్ని రంగాలలో ప్రగతి సాధించాలంటే అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి పారదర్శకంగా ఉ న్నప్పుడే అది సాధ్య పడుతుం దని అన్నారు. స్వయం సహక సంఘాల సభ్యులు ఎవరి లా వా దేవుని భార్య నిర్వహించు కోవాలని, ఎవరిపై ఆధారపడకుండా ప్రతి సంఘం సభ్యులు ప్రతినెల ఒకరు బ్యాంకుకు వెళ్లి సంఘానికి సంబంధించిన పొ దుపులు, బ్యాంక్ అప్పులు, స్వ యంగా బ్యాంకు వెళ్లి కట్టి రిసిప్ట్ తీసుకోవాలని అన్నారు. రుణాలతో పాటు స్త్రీ నిధి రు ణాలు, ఇతర రుణాలు కూడా కట్టినప్పుడు ప్రతిదానికి రిసిప్ట్ ఉంచుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన ఉండాలని అన్నా రు. ఆర్థిక అక్షరాస్యత పై అవ గాహన లేకపోతే నష్ట పోవల సిన పరిస్థితి ఉంటుందని అ న్నారు. ఇప్పటికైనా ఆర్థిక అక్ష య రాజశేఖర్ పై అవగాహన పెంపొందించుకోవాలని అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వాలు మహి ళా సంక్షేమం కోసం ఎన్నో రకా ల పథకాలను అమలు చేస్తుం దని వాటిని సద్వినియోగం చే సుకొని ఆర్థికంగా ఎదగాలని మహిళలని కోరారు. అనంత రం స్నేహ కిషోర్ బాలికలు డ్రా ప్ అవుట్ బాలికలు, ఆ సం ఘాలు చేయడం వల్ల కలిగే లా భాలు, నష్టాల గురించి వివ రించారు. వాటి యొక్క అవశ్య కత గురించి మహిళలకు వివ రించారు. ప్రస్తుతం ప్రభుత్వ ము, ప్రతి గ్రామ సంఘానికి నా లుగు సంఘాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని, గ్రామ సంఘంలో ఒక వృద్ధ మహిళా సంఘం కిషోర్ బాలిక సంఘం వికలాంగుల సంఘాల లేని వారితో కొత్త సంఘాలు ఏర్పా టు చేయడం, కాల సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎవరు కూడా బయట ఉండ కుండా రాత ఉన్నా ప్రతి మహి ళా సంఘాలలో చేరి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో లబ్ధి పొందాలని కోరారు. ఐబీ డీపీఎం రమాకాంతా మాట్లా డు తూ స్వయం సంఘాల ప నితీరు, గ్రామ సంఘాల పని తిరు, గురించి మండల సమా ఖ్య పనితీరు పంచ సూత్రాలు గ్రామ సంఘాల అధ్యక్షులు కా ర్యదర్శులు, కోశాధికారుల వి ధులు, బాధ్యతల గురించి వివ రించారు. చేయవలసిన పను ల గురించి తెలిపారు. బైలాంటి లీడర్ మార్పిడి ఎప్పుడు ఎలా చేయాలి అనే అంశాల పైన వి వరంగా వివరించారు. ఈ స మావేశాల్లో మండల సమాఖ్య ఏపిఎం రాథోడ్ రామారావు, ఎస్ వి ఏపిఎం మాధవ్ రావ్, షాంపూర్ గ్రామ సంఘాల పా త అధ్యక్షులు, కార్యదర్శి, కోశా ధికారి కొత్తగా ఎన్నికైన అధ్యక్షు లు కార్యదర్శి కోశాధికారులు, సీసీలు నాందేవ్, రాజేశ్వర్, ల క్ష్మణ్, సత్యశిల, బి చంద్రకళ, అకౌంటెంట్ విక్రమ్ రాథోడ్, కా ర్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సంతోష్







**జన్నారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** లక్షెటిపేట కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్( ఏ జి పి) గా జన్నారం మండలంలోని హాస్టల్ తండా కు చెందిన బాణావత్ నియామకమయ్యారు. లక్షెట్టిపేట కోర్టు 100 సంవత్సరాలు చరిత్రలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టులో ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు ఇప్పటివరకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకం కాలేదని, మొట్టమొదటి సారిగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బాణావత్ సంతోష్ అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకం కావడం పట్ల ఆయనను బంజారా సోదరులు, పలువురు అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఏ.జి.పిగా నియామకమైన బాణావత్ సంతోష్ మాట్లాడుతూ ఏ.జి.పిగా నియామకమవ్వడం చాలా సంతోషంగా ఉందని, లక్షెటిపేట కోర్టు ఏ.జి.పిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బెజ్జూర్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి



**బెజ్జూర్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలో ఆదివారం కొండా లక్ష్మన్ బాపూజీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.మూడు ఉద్యమాలను ముద్దాడిన నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేసిన పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు సామల తిరుపతి, ప్రధాన కార్యదర్శి తనుకుట్ల వెంకటేష్, సామల వెంకటేశం, పర్శ గణేష్, సామల జనార్ధన్, ఇప్పకాయల శంకర్, కూషణ శ్రీకాంత్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని సన్మానించిన చిన్ననాటి మిత్రులు



**జన్నారం, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్ ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనతో కలిసి చదువుకున్న చిన్ననాటి మిత్రులు అసిస్టెంట్ ప్రొఫెసర్ జాడి శంకరయ్య, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బంద లక్ష్మణరావు, మంచిర్యాల జిల్లా పిడి సంఘం అధ్యక్షుడు రేణి రాజయ్య, నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర అధ్యక్షుడు భూక్య మోహన్ నాయక్, సీనియర్ జర్నలిస్టు ఎండి ముస్తఫా, సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్,ఇరిగేషన్ డిపార్ట్మెంట్ మామిడి శంకర్ లు ఆదివారం రోజున రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దాముగా కమలాకర్ ను ఘనంగా సన్మానించారు.

## ఘనంగా కొండా లక్ష్మన్ బాపూజీ 14వ వర్ధంతి



**వాంకిడి, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి) :** వాంకిడి మండలంలోని మాధవి దౌలత్ కాంప్లెక్స్ లో ఆదివారం కొండా లక్ష్మన్ బాపూజీ గారి 14వ వర్ధంతి కార్యక్రమాన్ని లక్ష్మణ సేవా సదన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



సంస్థ అధ్యక్షులు గాదె అవినాష్ మాట్లా డుతూ మండల కేంద్రానికి చెందిన వారు కావడం గౌరవ కారణమని అన్నారు. 2010 సంవత్సరం నుండి నేటి వరకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని,ప్రతి గురువారం బీదలకు అన్నదానం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా ఈ నెల 27 నిర్వహించే కొండా లక్ష్మన్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని సైతం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ సేవా సదన్ ప్రధాన కార్యదర్శి మాధవి దౌలత్,కార్యక్రమ ఇంచార్జ్ అరుణ్ మహుల్కార్,ఫీల్డ్ ఆఫీసర్ మాధవి రామచందర్, శాంతిలాల్ సోలంకి తదితరలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది

**– రెండేళ్లలో రూ.800 కోట్లు క్రీడలకు కేటాయించింది – వనపర్తి విద్యాపర్తి మాత్రమే కాదు క్రీడలకు కూడా నిలయం**
**– వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి**







**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహించి అంతర్జాతీయ స్థాయిలో వారు అత్యుత్తమంగా రాణించేలా చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న 11వ అంతర్ జిల్లా సీనియర్ మెన్స్ అండ్ ఉమెన్స్ సెపక్ తాక్రా చాంపియన్షిప్ క్రీడా పోటీలకు శివసేన రెడ్డి స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ క్రీడలకు వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస గౌడ్ అధ్యక్షత వహించారు. క్రీడలను ప్రారంభించడానికి ముందు ముఖ్య అతిథులు ప్రముఖ క్రీడాకారుడు, హాకీ దిగ్గజం మేజర్‌హ్యాన్ చాంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మహబూబ్నగర్, ఆదిలాబాద్ జట్ల మధ్య ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో తెలంగాణలోని 10 ఉమ్మడి జిల్లాల వారీగా ఒక్కో జిల్లా నుంచి మెన్స్ ఉమెన్స్ రెండు జట్లు చొప్పున మొత్తం 20 జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలోహరూ.800 కోట్లు క్రీడలకు కేటాయించిందని చెప్పారు. రాష్ట్రంలో క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకు వెళ్లేందుకు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. సెపక్ తాక్రా క్రీడకు సంబంధించి బాల్స్ కొనుగోలు చేసేందుకు కొంత ఇబ్బందులు ఉన్నట్లు తెలిసిందని ఇందుకు సంబంధించి అట్టి క్రీడకు సంబంధించిన అసోసియేషన్ వారు తమకు నివేదిక ఇస్తే మలేషియా నుంచి బంతుల్ని తెప్పించేందుకు తప్పనిసరిగా కృషి చేస్తామన్నారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని సదుపాయాలని కల్పిస్తామని, క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించి మెడల్స్ తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో మైదానాలను ఏర్పాటు చేసే దిశగా కసరత్తు చేస్తోందని చెప్పారు. ఇక వనపర్తి జిల్లాకు రూపాయలు 57 కోట్లతో స్పోర్ట్స్ స్కూల్ శాంక్షన్ చేయడం జరిగిందని చెప్పారు. వచ్చే ఏడాదికి వనపర్తి లో ఇండోర్ స్టేడియం అందుబాటులోకి తెచ్చే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల కాలంలో విద్యార్థులు క్రీడలు నుంచి దూరం కావడం వల్ల మానసికంగా, శారీరకంగా అనారోగ్యం పాలవుతున్నారని, కాబట్టి తల్లిదండ్రులు పిల్లల్ని క్రీడల వైపు దృష్టి సాధించేలా ప్రోత్సహించాలన్నారు. క్రీడలు ఎంత ఎక్కువగా ఆడితే అంతగా ఆరోగ్య తెలంగాణను నిర్మించగలమని, అంతేకాకుండా విద్యార్థులను ఇతర చెడు వ్యసనాల వైపు మల్లకుండా కాపాడగలమన్నారు. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని దాన్ని సాధించేవరకు కష్టపడాలని, గత ఏడాది తెలంగాణ నుంచి పారా ఒలంపిక్స్ లో మెడల్ సాధించిన దీప్తి జీవాంజిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి విద్యాపర్తి మాత్రమే కాదని క్రీడలకు కూడా నిలయమని అన్నారు. క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి వనపర్తి వారే కావడం, రాష్ట్ర క్రీడా మంత్రి కూడా ఉమ్మడి పాలమూరు జిల్లా వారే కావడం ఎంతో గర్వించదగిన విషయం అన్నారు. సీఎం రేవంత్ కూడా క్రీడల పట్ల చాలా మక్కువ ఉంటుందని, ఇక్కడే చదువుకొని ఇక్కడే అనేక క్రీడల్లో పాల్గొన్నారన్నారు. క్రీడాకారులకు ఏ విధమైన సహాయ సహకారాలు కావాలన్నా హైదరాబాద్లోని క్రీడా ప్రాధికార సంస్థకు వెళ్లి కలిస్తే ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని చెప్పారు. వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు చేసిందని, అదేవిధంగా పెద్దమందడి, ఘనపూర్ మండలాలకు మినీ స్టేడియంలో శాంక్షన్ చేసిన సీఎంకు, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కేంద్రానికి సమీపంలో 9 ఎకరాల్లో క్రికెట్ కోసం స్థలాన్ని కేటాయించినట్లు కూడా ఎమ్మెల్యే తెలియజేశారు. ప్రభుత్వం అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని విద్యార్థులు చక్కగా చదువుకోవడమే కాకుండా, కొత్తగా ఆడుకొని అన్ని రంగాల్లో రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. సెపక్ తాక్రా క్రీడల్లో రాణించి ఇన్కమ్ టాక్స్ విభాగంలో ఉద్యోగాన్ని సంపాదించిన ఘనపురం అమ్మాయి నవతను ఎమ్మెల్యే అభినందించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని అందరూ క్రీడల్లో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో సెపక్త్రా క్రీడల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సెపక్ థాక్రా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సెక్రెటరీ పబ్బ భాస్కర్ గౌడ్, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేను నుంచి ప్రారంభం
## కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**దేవరకద్ర సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** నేటి నుంచి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవరకద్ర మండల కేంద్రంలో మండపాలు సిద్ధం అవుతున్నాయి. ప్రతి సంవత్సరము పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు ఈసారి శివాలయం ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగిందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా అమ్మవారి విగ్రహం కూడా తీసుకొని రావడం జరిగింది. ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కూడా దేవి శరన్నవరాత్రి ఉత్సవ సందర్భంగా మండపాలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే స్థానిక హరిజనవాడలో కూడా దుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మండపాలు సిద్ధం చేసుకుంటున్నారు. అక్కడ వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అన్ని విధాలా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఉత్సవ కమిటీ సభ్యులు చెప్పారు.

## తపోవన్ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు




**దేవరకద్ర సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని డోకూరు గ్రామ శివారులో ఉన్న తపోవన్ హై స్కూల్ లో బతుకమ్మ కార్యక్రమం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్కుటి నిరంజన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు , రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ జాతీయ మహాసభలు



**కొల్లాపూర్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 25వ జాతీయ మహాసభలు చండీగడ్ పంజాబ్ రాష్ట్రంలో తేదీ 21 నుంచి 25 వరకు అందులో భాగంగానే జాతీయ సమితి. పిలుపుమేరకు కొల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో, జాతీయ మహాసభల సూచికగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి తుమ్మల శివుడు. పట్టణ కార్యదర్శి ఎండి యూసుఫ్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ చౌరస్తాలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జెండా ను కొల్లాపూర్ మండల కార్యదర్శి కామ్రేడ్ తుమ్మల శివుడు ఆవిష్కరించడం జరిగింది తదనంతరం వీరు మాట్లాడుతూ 19 25 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో పార్టీని ఆవిర్భవించడం జరిగింది. ఆ రోజు నుండి ఈరోజు వరకు ఏ రోజు కూడా అధికారంలో లేకున్నా పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని అంచలంచలుగా ఎదుగుతూ భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో పార్టీ విస్తరించడం జరిగింది ఈనెల 21 నుంచి 25 వరకు జరిగే జాతీయ మహాసభలు పంజాబ్ రాష్ట్రంలోని చండీగడ్ లో జరిగేటటువంటి మహాసభలలో భవిష్యత్తు గురించి చర్చించడం జరుగుతుంది. ఈ దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం సమన్వయ పరిపాలన పక్కకు పెట్టి దళితుల పైన గిరిజనుల పైన మైనార్టీల పైన అనేక రకాలుగా దాడులకు పాల్పడుతున్నారు ఈ దేశంలో ప్రజల యొక్క స్వేచ్ఛను బిజెపి వారు దుర్వినియోగపరుస్తున్నారు అని మాట్లాడారు. కార్యక్రమంలో. మొలచింతపల్లి శాఖ కార్యదర్శి జంగం శివుడు. సింగోటం శాఖ కార్యదర్శి కామ్రేడ్ చందు. కుడికిల శాఖ కార్యదర్శి శంకర్. తిర్నంపల్లి శాఖ కార్యదర్శి కామ్రేడ్ వెంకటస్వామి తిరుపతయ్య. కొల్లాపూర్ పట్టణ సహాయ కార్యదర్శి వెంకటరమణ. ఏఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి అన్నలదాస్ రమేష్ పగడాల దామోదర్ కమాండర్ యూనియన్ నాయకులు శంకర్ శేఖర్ సుంకన్న ఆటో యూనియన్ నాయకులు మజాహార్ . సాధకలి మస్తాన్ కురుమూర్తి చారి సిపిఐ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు ఎంబిబిఎస్ సీట్

**– పేదింటి బిడ్డ అఖిలకు ఎంబీబీఎస్ సీటు – వనపర్తి స్వేరో కమిటీ ఘన సన్మానం**



**చిన్నంబావి,మండలం సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** వనపర్తి జిల్లా వీపనగండ్ల గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన అఖిల ఎంబీబీఎస్ సీటు సాధించి, తన తండ్రి కలను నెరవేర్చింది. ఈ సందర్భంగా జిల్లా స్వేరో కమిటీ ఆధ్వర్యంలో అఖిలకు ఘన సన్మానం నిర్వహించారు. అఖిల తండ్రి ఏ.రాజు చిన్న వయస్సులోనే వికలాంగుడై తన విద్య కలను. నెరవేర్చుకోలేకపోయాడు. ఆ కలను తన కూతురు నెరవేర్చాలని సంకల్పించారు. అఖిల ప్రాథమిక విద్యను స్థానిక వీపనగండ్లలో పూర్తి చేసి, గురుకుల సెక్రటరీగా డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఉన్న కాలంలో గురుకుల ఎంట్రన్స్ పరీక్ష రాసి విజయవంతమైంది. కమ్మదనం గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివి, ఆ తరువాత బుద్దారం గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. ఇంటర్‌లో అద్భుతమైన ఫలితాలు సాధించిన అఖిల, తన తండ్రి కష్టాలు చూసి వైద్యవిద్యనే లక్ష్యంగా పెట్టుకుంది. గొల్లోడ్డిలో నీట్ కోచింగ్ తీసుకొని, మెరుగైన ర్యాంక్ సాధించి, వనపర్తి జిల్లా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకుంది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమంలో స్వేరో నాయకులు మాట్లాడుతూ "నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టాలను అధిగమించి, అక్షర జ్ఞానాన్ని ఆయుధంగా మార్చుకుని విజయాలు సాధించడం నిజమైన విద్యార్థి లక్షణం. అఖిల విజయంతో విద్యకు దూరంగా ఉన్న విద్యార్థులకు ప్రేరణ లభిస్తుంది" అని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్వేరో ప్రధాన కార్యదర్శి పరమల ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ తోలు రామకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేతాపగ మధు, జాయింట్ సెక్రటరీ వి.మహేష్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు రామచంద్ర స్వేరో, సీనియర్ నాయకులు వేణు, మీసాల నాగరాజు, బాలరాజు స్వేరో, అంజి స్వేరో, మహేష్ స్వేరో తదితరులు పాల్గొన్నారు.


## నవరాత్రి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** విజయదశమి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని నల్లజానమ్మ ఆలయంతో పాటు బ్రాహ్మణవాడలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉత్సవాల ఏర్పాట్లను మున్సిపల్ శాఖ అధికారులు పరిశీలించారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం శుభ్రం చేసి, రహదారిని పూర్తిగా శుభ్రంగా ఉంచి భక్తులకు పూర్తిగా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టారు. నవరాత్రి ఉత్సవాలు జరిగే అన్ని రోజులపాటు పూర్తిగా పారిశుద్ధ పర్యవేక్షణను ఇప్పటికప్పుడు పరిశీలించి, పరిసరాలను శుభ్రంగా ఉంచే బాధ్యత మున్సిపల్ సిబ్బందిదే అని తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నవరాత్రి ఉత్సవాలు జరుపుకునేందుకు మున్సిపల్ శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఏర్పాట్లను పర్యవేక్షించినలో మున్సిపల్ కమిషనర్ శ్రీరాములు, ఏఈ నాగ శివ, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ.రవికుమార్ పాల్గొన్నార.

### మీ భూమిని మీకు తెలువకుండా ఇతరుల పేరు మీదికి మారుస్తే
## చట్ట పరంగా లీగల్ ప్రకారంగా అధికారులను శిక్షించే చట్టం ఉన్నది

– బిఆర్ఎస్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా యువ నాయకులు కారింగి బ్రహ్మయ్య



**కొల్లాపూర్ సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి)** విలేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. పెంట్లవెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రింట్ మీడియా సమక్షంలో ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పోడు భూముల పైన జూన్ మూడవ తేదీన ప్రకటన చేశారు. ఒక్క రైతుకు కూడా ఇంతవరకు పాసుబుక్కులు రాలేదని రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు విషయంలో ఒక్కరి భూమి మరొక్కరి 1బి ఆడంగల్ మంజూరు చేస్తే ఆడంగల్ మరియు 1బి కరెక్షన్ కోసం రైతులు %=నా=% చట్టం కింద రెవిన్యూ డివిజనల్ అధికారి దగ్గర అప్పీల్ గాని, జాయింట్ కలెక్టర్ దగ్గరకు గాని అప్పీల్ వెళ్ళవలసిన అవసరం లేదు. సంబంధిత తహసిల్దార్ గారికి అర్జీ పెట్టుకోవాలి (మీ భూమి పత్రాలు చూపించి ఆ అర్జీకి జిరాక్స్ జతపరచాలి) మీతో విచారణ చేయకుండా మీ భూమిని ఇతరులకు ఆన్లైన్ నందు 1బి, ఆడంగల్, పట్టాదారు పసుపుస్తకం మంజూరు చేసినందుకు గాను విలేజ్ రెవిన్యూ ఆఫీసర్, మండల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్, మండల సర్వేయర్, తహసిల్దార్ సెక్షన్ 197 సీఆర్పీసి ప్రకారం నేరస్తులు అవుతారు. వీరి మీద చర్యలు తీసుకోమని పై అధికారులకు రైతులు ఫిర్యాదు చేయవచ్చు పై అధికారులు చర్యలు తీసుకొనకపోతే. స్థానికంగా ఉండే కోర్టులో ఆపిల్ చేసుకోవచ్చు రైతులు. తదుపరి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు క్రిమిల్ అప్పీల్ నెం 1837/2019 కింద శిక్షకు అర్హులు. తప్పుచేసిన ప్రతి ప్రభుత్వ అధికారుల మీద క్రిమినల్ చర్యలు తీసుకొనవచ్చు. చట్టాలు సుప్రీంకోర్టు తీర్పులు రైతుల పక్షాన ఉన్నది. భూమికి సంబంధించిన పై అధికారుల అనుమతి అవసరం ఈ తీర్పు ప్రతి ప్రభుత్వ అధికారికి వర్తిస్తుంది. మీ భూమి ఇతరుల పేరు మీదికి మారిందని.ఎ ఒక్కరు టెంక్షన్ పడకూడదనే. భారత రాష్ట్ర సమితి పార్టీ రైతులకు అండగా ఉంది అని మాట్లాడారు, భూ సమస్యలో ఉన్న రైతులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము ఆదుకొని రైతులకు పట్టాలు ఇవ్వాలి అని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## ఎంగిలిపూలతో బతుకమ్మ సంబరాలు ప్రారంభం

**దేవరకద్ర సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం భాగంగా అంతకన్నా ముందు రోజు ఆదివారము ఎంగిలిపులతో బతుకమ్మ సంబరాలు గ్రామ గ్రామాల్లో ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో అనుష హై స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు బతుకమ్మను రంగురంగు పూలతో అలంకరణ చేసి తలపై పెట్టుకుని ఆటపాటలతో తెలంగాణ సాంస్కృతి అద్దం పట్టే విధంగా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పిల్లలు ఉపాధ్యాయులు మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా బతుకమ్మ ఆటలు పాటలు పాడారు. మొత్తం మీద ఈసారి బతుకమ్మ సంబరాలు గ్రామ గ్రామాల్లో ఎటు చూసిన ఆటపాటలు బొడ్డెమ్మలు వినిపిస్తున్నాయి. 11 రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలు వచ్చేవారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

### కోస్గి బస్టాండ్‌లో ఫింగర్ ప్రింట్
## డివైస్‌తో తనిఖీలు: కోస్గి ఎస్సై బాలరాజు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి సెప్టెంబర్21:** నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కోస్గి బస్టాండ్ లో దొంగతనాలు నిర్మూలించడానికి



ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని కోస్గి ఎస్సై బాలరాజు తెలిపారు. ఆదివారం రోజు కోస్గి బస్టాండ్ లో ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో కోస్గి పోలీసులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్సై బాలరాజు తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ప్రయాణికులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని మరియు అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.


## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్




**రాయపర్తి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లారాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సర్వసభ్యులు కలిసి తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు అలాగే రాష్ట్ర కమిటీ సభ్యులకు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్ కు రాష్ట్రము నుండి విచ్చేసిన బృందమునకు రాయపర్తి మండలం తరపున హృదయపూర్వక ఆహ్వానము పలకడం జరిగినది. మొదటగా మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి ఉద్యమకారులు పాదయాత్రగా బస్టాండ్ వరకు చేరుకొని ఉపన్యసించడం జరిగినది. మొదటగా రజనీ కాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వారు 2023 ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలైన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, ఉద్యమ కారులకు 250 చదరపు గజాల స్థలము, పెన్షన్ సౌకర్యములు కల్పించాలని ముఖ్యమంత్రి కోరడం జరిగినది. మండల అధ్యక్షులు ఎనగందుల శ్యాంసుందర్ మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణ పోరాటం చేస్తూ ఉంటే 2001లో స్థాపించబడిన టిఆర్ఎస్ తెలంగాణ కొరకే ఏర్పాటు ఐ 14 సంవత్సరముల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ప్రభుత్వము 10 సంవత్సరములు పాలించినను ఉద్యమకారుల గురించి పట్టించుకోకపోవడంచే నిరాశ నిస్పృహలకు గురైన ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీ పెట్టిన మేనిఫెస్టో చూసి ఇకనైనా బాగుపడతావని ఉద్దేశంతో శా యయశక్తుల శ్రమించి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవడం జరిగింది. అయినను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ఉద్యమకారుల గూర్చి పట్టించుకోకపోవడం చే గత రెండు సంవత్సరాల నుంచి వివిధ రకాలుగా పోరాడినను ఫలితం లేనందున శనివారం 584 మండల కేంద్రాలలో రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణలోని ఉద్యమకారులం దరినీ ఏకం చేయడానికి నడుము కట్టి శ్రమిస్తున్న డాక్టర్ చీమ శ్రీనివాస్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని కోరినారు. జిల్లా ఉపాధ్యక్షులు సుదగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమకారులను ఉపయోగించుకొని గద్దెనెక్కి 10 సంవత్సరములు పాలించినను ఉద్యమకారుల ఉసిత్తడకపోవడంచే ఓటమిని చవి చూడవలసి వచ్చిందని, ప్రస్తుత పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరముల కాలం జరుగుతున్న ను ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో రకరకాలైన పోరాటాల చేసుకుంటూ ఈరోజు ప్రతి మండల కేంద్రానికి బస్సు యాత్రగా వెళ్లి ఉద్యమకారులను సంఘటితం చేయడం జరుగుతుంది. ఉద్యమకారుల గూర్చి పట్టించుకోకపోతే స్థానిక సంస్థల ఎన్నికలలో తమ సత్తా చూపించుకోగలమని తెలిపినారు. చివరగా డాక్టర్ చీమ శ్రీనివాస రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం స్థాపించి 8 సంవత్సరాల అయిందని నాటి నుండి ప్రభుత్వానికి ఎన్నో విజ్ఞప్తులు చేసినామని. తద్వారా కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఉద్యమకారుల అంశాన్ని పొందుపరచడానికి కృషి చేశామని తెలిపారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారుడికి 250 చదరపు గజాలు ఇంటి స్థలము, జార్ఖండ్ తరహాల రూపాలు 25000 పెన్షన్ సౌకర్యం, ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ నేర్పరచాలని, ఉద్యమకారుల కొరకే ఒక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ పథకాలలో ఉద్యమకారులకు 20% వాటా కల్పించాలని, ఉద్యమ కారులకు ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులను ఇవ్వాలని ఇట్టి హామీలు ఈ సమావేశంలో ఈ సమావేశంలోనెర వేర్చేంతవరకు ఉద్యమకారులను సంఘటితం చేసుకొని ప్రభుత్వంపై పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపినారు. ఇట్టి సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శిలు నాగండ్ల భాస్కర్, రావు రాజిరెడ్డి, సహాయ కార్యదర్శులు తేజ వల సంతోష్ నాయక్, ఒడుగుల వెంకన్న, ముత్యం రవి మండల కమిటీ సభ్యులు మంద యాకూబ్ రెడ్డి, ఉద్యమకారులు ఎండి నయీమ్, చెడు పాక కుమార్, దురిశెట్టి కొమురయ్య, చిన్నాల యాకయ్య, గుమ్మడవెల్లి శ్రీనివాస్, కొయ్యడ సుబ్బారావు, సంకినేని సారయ్య, వర్షపాక కుమార్, ఎస్ రెడ్డి మోహన్ రెడ్డి, సుధా గాని నరసయ్య గౌడ్, మునావత్ సేవిలాల్, తాళ్ల పెల్లి మదర్, పాశం శ్రీనివాసరెడ్డి, కులుసోత్ నందియా, ఆంగోత్ గర్జన నాయక్ మొదలగు వారలు పాల్గొనడం జరిగినది. జిల్లా అధికార ప్రతినిధి చల్లా వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి గారు రాష్ట్ర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## పండగకు ఊరెళ్తున్నారా.. జరభద్రం- ఘనపూర్ పోలీస్



**స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** దసరా పండగ సందర్భంగా ఊర్లకు వెళ్ళేవారు లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వండి. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ పరిమిత వేగంలో ప్రయాణించండి. మద్యం సేవించి వాహనం నడపరాదు. రాత్రి పూట డ్రైవింగ్‌లో ప్రత్యేక శ్రద్ధ వహించండి. పండగ సమయంలో దొంగతనాలు, ఆస్తి నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండని ఆదివారం ఘనపూర్ పోలీస్ వారు తెలిపారు. దసరా పండగ సెలవుల దృష్ట్యా స్కూల్స్, కళాశాలలకు సెలవులు రావడంతో చాలా వరకు సొంత గ్రామాలకు కానీ, ఇతర ప్రాంతాలకు గాని ప్రయాణాలు చేస్తూంటారు. ఇదే అదునుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారాని, ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రయాణాలలో హెల్మెట్, సీట్ బెల్ట్ దరించి, పరిమిత వేగంలో వెళ్లాలని అన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, జాగ్రతగా వాహనాలను నడుపుతూ క్షేమంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని స్టేషన్ ఘనపూర్ ఇన్స్పెక్టర్ గుజ్జేటి వేణు గారు సూచించారు. ప్రజలకు పోలీసు వారు ఈ విధంగా పలు సూచనలు చేస్తూ ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అని అన్నారు. ఊర్లకు వెళ్తున్నప్పుడు పక్కింటి వారిని ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. ఊళ్ళకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, ఇంటి బయట ఒక లైటు వేసి ఉంచాలన్నారు. ఆరు బయట వాహనాలకు హ్యాండిల్ లాక్ తో పాటు వీల్ లాక్ వేయాలి. ఇంటికి సెంట్రల్ లాకింగ్ సిస్టం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిదని పేర్కొన్నారు. సిసి కెమెరాలను ఇంటర్నెట్ కు అనుసంధానం చేస్తే మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా ప్రత్యక్షంగా చూసుకునే వీలుంటుందని అన్నారు. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. తమ ప్రాంతం పరిధిలోని పోలీస్ స్టేషన్ అధికారి ఫోన్ నెంబర్ ఇతర అధికారుల నెంబర్ లు ప్రజలు తమ సెల్ ఫోన్ లలో ఉంచుకోవాలి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ కు గాని సంబందిత పోలీస్ అధికారులకు గాని సమాచారం ఇవ్వాలి. సుదూర ప్రాంతాల ప్రయాణాలకు వెళుతున్నట్లైతే, పోలీసు స్టేషన్ లో మీ ఫోన్ నంబర్స్ ఇచ్చి వెళ్లాలని, తద్వారా ఎలాంటి విపత్కర పరిస్థితులలో నైనా గుర్తించడానికి వీలుగా ఉంటుందని తెలిపారు.

# శ్రీ భద్రకాళి దేవాలయంలో దేవ శరన్నవరాత్రి మహోత్సవాల అంకురార్పణ

**జగత్ప్రసూతికా అలంకారం హరిద్రా దర్శనం కల్పించారు. 27 కిలోల పసుపు చూర్ణంతో హరిద్రాభిషేకం**



**హన్మకొండ 21 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** వరంగల్ మహానగర గర్వకారణమైన చారిత్రాత్మక శ్రీ భద్రకాళి దేవస్థానంలో రేపటి నుండి ప్రారంభమయ్యే శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల కోసం ఈ రోజు (ఆదివారం) అంకురార్పణ కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించబడింది. ఉదయం అమ్మవారికి నిత్యాహ్నికం అనంతరం జగత్ప్రసూతికా అలంకారం చేసి భక్తులకు ప్రత్యేక హరిద్రా దర్శనం కల్పించారు. భక్తులు సమర్పించిన 27 కిలోల స్వచ్ఛమైన పసుపు చూర్ణంతో అమ్మవారికి హరిద్రాభిషేకం నిర్వహించగా, అనంతరం వైదిక క్రతువులు, అభిషేకాలు జరిగాయి. పసుపుమయమైన అమ్మవారిని దర్శించిన భక్తులు అపారమైన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం వరకు ప్రతి భక్తుడు దర్శించుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు శేషు మాట్లాడుతూ.. మహాలక్ష్మి నుండే మహాకాళి, మహాసరస్వతీ ఆవిర్భవించారు. ఈ త్రిశక్తుల నుండే సృష్టి, స్థితి, లయం జరుగుతుంటాయి. కాబట్టి శరన్నవరాత్రుల ముందు రోజు అమావాస్యనాడు అమ్మవారిని జగత్ప్రసూతికా అలంకారంగా పసుపుతో అలంకరించి దర్శనం కల్పించడం సంప్రదాయం. ఇది జగత్తు ఉద్భవానికి ప్రతీక అని వివరించారు. అలాగే ఆయన మాట్లాడుతూ అమావాస్య తిథి అధిదేవతలు పితరులు. ఎలాంటి శుభకార్యానికి ముందుగా నాందీ సమారాధన జరిపే విధంగానే, దేవీ శరన్నవరాత్రుల ముందు రోజు అమ్మవారికి జగత్ప్రసూతికా అలంకారం నిర్వహిస్తారు. దీని ఫలితంగా పితృశాపాలు తొలగి, పితృదేవతల అనుగ్రహం కలుగుతుందని నమ్మకం అని తెలిపారు. పసుపుతో అలంకరింపబడి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారి రూపం ఒక అద్భుతమైన, ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని అనేక మంది భక్తులు పేర్కొన్నారు.

అనంతరం వాస్తు యాగం, పర్యగ్నికరణం జరిపి సాయంత్రం అంకురార్పణ ముగిసింది. సోమవారం (సెప్టెంబర్ 22) తెల్లవారు జామున 4 గంటలకు అమ్మవారికి పూర్ణాభిషేకం నిర్వహించబడుతుంది. దీనితో విశ్వావన నామ సంవత్సర శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు ఆలయంలో ఘనంగా ప్రారంభమవనున్నాయి. అని రామల సునీత శ్రీ భద్రకాళి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సహాయ కమిషనర్ తెలియచేశారు.

# కిట్స్ వరంగల్‌లో ఘనంగా అంతర్గత హ్యాకథాన్






**హసన్ పర్తి, సెప్టెంబర్-21(ప్రజాజ్యోతి) :** కిట్స్ వరంగల్‌లో "స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025" కోసం నిర్వహించిన అంతర్గత హ్యాకథాన్ ఘనంగా జరిగింది. మొత్తం 145 సాంకేతిక బృందాలు పాల్గొనగా, విద్యార్థుల ఆవిష్కరణ, సృజనాత్మకత, సాంకేతిక సమస్యల పరిష్కార నైపుణ్యాలకు వేదికగా నిలిచింది. వీటిలో 50 జట్లను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ విద్యలో ఆవిష్కరణలు, వ్యవస్థాపకత పెంపొందించుకోవడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మొత్తం 21 వేదికలపై జరిగిన ప్రదర్శనలో న్యాయనిర్ణేతలు వినూత్న ఆలోచనలను అంచనా వేశారు. వెబ్ అప్లికేషన్లు, గేమింగ్, డేటా సైన్స్, సెన్సార్ సాంకేతికత వంటి విభాగాల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఐ స్వేర్ ఆర్ ఇ విభాగాధిపతి డాక్టర్ రాజ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రపంచ సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనే నైపుణ్యాలను పెంపొందించుకుంటారని అన్నారు. కార్యక్రమం విజయవంతానికి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్ రెడ్డి, డాక్టర్ డి.కుమార్, డాక్టర్ ఎ.జ్యోతిప్రభ, డాక్టర్ కె.శివకుమార్, డాక్టర్ పి.విజయ్‌కుమార్, డాక్టర్ డి.ప్రభాకరాచారి తదితర అధ్యాపకులు, సుమారు 560 మంది విద్యార్థులు కీలకంగా సహకరించారు.

# దసరా పండుగ సెలవులకి ఊరికెళ్తున్నారా జర ఇల్లు భద్రం


**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు పలు సూచనలు, జాగ్రత్తలు**




**హన్మకొండ 21 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** దసరా సెలవులకు వెళ్లే ప్రజలు జాగ్రత్తగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలను అప్రమత్తం చేశారు. దసరా సెలవులను పురస్కరించుకొని తమ స్వగ్రామాలు, విహార యాత్రలకు తరలి వెళ్తుండడంతో ఇండ్లల్లో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికై ప్రజలు సైతం తమ వంతు భాధ్యత పోలీసులు తెలిపిన ఈ క్రింది సూచనలను పాటించాల్సిందిగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోండం మంచిది. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్‌లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పని సరిగా చైన్స్‌తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్‌లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్‌కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ఈ ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి.ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని సీపీ తెలిపారు..

# కాకతీయ నృత్య నాటకోత్సవాలు..

**పాల్గొన్న డిప్యూటీ సీఎం, మంత్రులు**







**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో హన్మకొండలోని కాళోజీ కళా క్షేత్రంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న కాకతీయ నృత్య నాటకోత్సవాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉమ్మడి, వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రొహిబిషన్ ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖామంత్రి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్యలతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించగా ఈ నాటకోత్సవాల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, సిపి సన్ ప్రీత్ సింగ్, జిడబ్ల్యుఎంసి కమీషనర్ చాహత్ వాజ్ పాయి, సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల, ప్రజాప్రతినిధులు, అధికారులు కవులు, కళాకారులు, కళాభిమానులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆచార్య అలేఖ్య పుంజాల బృందంచే ప్రదర్శించిన చాకలి ఐలమ్మ నాటకం గాఢమైన అభినందనలతో ముగిసింది. చరిత్రలో సమూలంగా మారిపో యిన ఓ మహిళా యోధురాలి గాధను, నేటి ప్రేక్షకులకు సజీవంగా, ఉదాత్తంగా అందించగలిగిన నాట్య ప్రదర్శన. ఈ నాటకంలో ఐలమ్మ వ్యతిరేకత, వ్యథ, పోరాటస్ఫూర్తి అన్నీ శక్తివంతంగా ఆవిష్కరించబడ్డాయి. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ భూసం స్కరణ చరిత్రలో ఒక అధ్యాయంగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితాన్ని ఆధునిక రంగస్థలంపై నాట్యరూపంలో తీసుకురావడం ఆచార్య అలేఖ్య పుంజాల బృందం గొప్ప నాటకసాహసమే అని చెప్పాలి. నాటకం ద్వారా చాకలి వర్గానికి చెందిన ఒక సాధారణ మహిళ పల్లె పాలకుల అక్రమాలకు, జమీందారి వ్యహారాలకు, శోషణకు వ్యతిరేకంగా ఎలా నిలదీసిందో ప్రబలంగా ప్రదర్శించడం జరిగింది. నాటకం ముగిసిన వెంటనే చప్పట్లు హర్షధ్వనులతో ప్రేక్షకులు స్పందించారు.నేటి తరం యువతకు చాకలి ఐలమ్మ వంటి విప్లవ మహిళల గురించి తెలియజేసే ప్రయత్నానికి విశేష ప్రశంసలు లభించాయి. అనంతరం ఉప ముఖ్య మంత్రి, మంత్రులు ఆలేఖ్య బృంద సభ్యులకు శాలువలతో సత్కరించారు.

## వీరన్న సన్నిధిలో చండీ హోమం





**భీమదేవరపల్లి, సెప్టెంబరు 21 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన కొత్తకొండ వీర భద్ర స్వామి దేవాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలనుసారం వీరన్న సన్నిధిలో చండీ హోమ కార్యక్రమం కనుల పండుగ వేద బ్రాహ్మణోత్తమల ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. భాద్రపద అమావాస్య నందు అమ్మవారికి చండీ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ హోమం వల్ల విశేష కార్యసిద్ధి సకల చరాచర జగత్తు సృష్టికి స్థితిలయ మూల కారణమైన జగన్మాతృనను ఆరాధించడం అనాదిగా వస్తుందని ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా ఆర్థిక సమస్యలు ఆరోగ్య సమస్యలు తొందరగా తొలుగుతాయని భక్తుల నమ్మకం అని అర్చకులు అన్నారు. అంతకుముందు జానపద యక్షగానకులు స్వామివారి చరిత్రను జానపద రూపంలో భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కిషన్ రావు ఆలయ ఉప ప్రధాన ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, సందీప్, శివకుమార్, కిరణ్, శ్రావణ్, శశాంకు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

- తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చిన ఆడబిడ్డలు



**భీమదేవరపల్లి, అక్టోబర్ 21 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంతో పాటు కొత్తకొండ, చంటయ్యపల్లి కా ముల్కనూర్, గట్ల నర్సింగాపూర్, చంటయ్యపల్లి, వివిధ గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి పూలను సేకరించిన మహిళలు.. తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారుఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి పూలను సేకరించిన మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం సంప్రదాయ దుస్తుల్లో గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, చెరువుల ప్రాంతాలు, ఆట స్థలాలకు బతుకమ్మలతో చేరుకున్న ఆడబిడ్డలు ఒకచోట చేరి కోలాటాలు, బతుకమ్మ పాటలతో అలరించారు. రాత్రి వరకు ఆటలు ఆడి బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం ముత్తయిదువలు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని తిరిగి ఇండ్లకు చేరుకున్నారు. బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని గ్రామ పంచాయతీ పాలకవర్గాలు ఘనంగా ఏర్పాట్లు చేశాయి.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**పరకాల, సెప్టెంబర్ 21, (ప్రజాజ్యోతి) :** పరకాల పట్టణంలో తెలంగాణ గాంధీ, మాజీ మంత్రి, పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు బాసని దయాకర్ ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ చైర్మన్ డాక్టర్ పి. రాజేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కోసం తన ఇల్లు ఉద్యమానికి అడ్డాగా చేసి, మంత్రి పదవికి రాజీనామా చేసిన బాపూజీ త్యాగస్ఫూర్తి గుర్తించాల్సినదని అన్నారు. పద్మశాలి ఐక్యతకు సహకార సంఘాలను ఏర్పాటు చేసి మార్గదర్శకుడిగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ మంత్రి కాశయ్య, చిదురాల దేవేందర్, రాచర్ల అశోక్, మెండు రవీందర్, దుంపేటి నాగరాజు, సామంతుల రాజేందర్, తౌటం మధు, కుమారస్వామి, సతీష్, శ్రీధర్, నరేందర్, సంతోష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలయ అమావాస్య (పితృ అమావాస్య)పర్వదినం

- పితృ దేవతలకు తర్పణం చేస్తున్న ప్రజలు



**రాయపర్తి సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో మహాలయ అమావాస్య (పితృ అమావాస్య) ను పురస్కరించుకొని గ్రామాలలో ప్రజలు చనిపోయినటువంటి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం తెల్లవారేసరికి స్నాన పానాధులు ఆచరించి సాహిత్యం అనగా బియ్యం పప్పు ఉప్పు నూనె కూరగాయలు పెరుగు మొదలగు దినుసులను చేటలలో తీసుకుని వెళ్లి ఆ యొక్క గ్రామాల బ్రాహ్మణోత్తముల ఇంటికి లేదా దేవాలయాలకు వెళ్లి సాహిత్యాలను సమర్పించి వారి ఆశీర్వాదాలు తీసుకుంటున్నారు. మహాలయ అమావాస్య ప్రతి సంవత్సరం భాద్రపద మాసం కృష్ణ పక్షం అమావాస్య రోజున వస్తుంది అని తెలిపారు.దీంతో గ్రామాలలో పండుగ వాతావరణం ఉదయాన్నే నెలకొంది. ప్రతి ఒక్కరు కోళ్లను కోసుకొని తీసుకుని వెళ్లి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వంటలు చేసి బంధువులను పిలుచుకొని భుజిస్తుండటం తో కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లి విరుస్తున్నాయి. బియ్యం, పప్పు, ఉప్పు, కూరగాయలు బ్రాహ్మనోత్తములకు అందజేత. సందర్భంగా బ్రాహ్మణ ఉత్తములు మాట్లాడుతూ వారి పూర్వీకులు చనిపోయిన తేదీలు గుర్తు లేక ఈ పెద్దల పండుగ (మహాలయ అమావాస్య)పర్వదినాన్ని పురస్కరించుకొని వారికి తర్పణాలను అందిస్తుంటున్నారని, పితృదేవతల ఆశీస్సులు తీసుకుంటున్నారని తెలిపారు.

## 25న కోదాడలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలి

**ఆలేరు సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి):**
ఈనెల 25, 26వ తేదీలలో కోదాడ పట్టణంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం( పి వై ఎల్) రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆలేరు పట్టణంలోని రైల్వే గేట్ సమీపంలో శిక్షణ తరగతులకు సంబంధించి కరపత్రాన్ని



ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు నిరుద్యోగ యువకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వైద్యరంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ, రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలన ను ఎండగాడుతూ కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండు రోజుల పాటు జరిగే తరగతులను నిర్మాణం పని విధానం అని అంశంపై రాష్ట్ర నాయకులు పి వై ఎల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు ఐలయ్య, రాజకీయ పరిస్థితులపై సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జీవి చలపతిరావు ప్రసంగించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారుజోడు సిద్దేశ్వర్, సాదుల శ్రీకాంత్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ నాగరాజు, చికిలం వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఎలగందుల సిద్ధులు, చీర బోయిన బాలకృష్ణ, జిల్లా నాయకుడు కుండే బీరయ్య, దడిగే కృష్ణ, ఆర్ ఉదయ్ తదితరులు ఉన్నారు.

## ఫోటోగ్రాఫర్ దశరథకు సన్మానం

**ఆలేరు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
ఫోటో వీడియో రంగంలో అద్భుతంగా రాణిస్తున్న ఆలేరు పట్టణానికి



చెందిన తునికి దశరథ ను తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. 19, 20, 21వ తేదీలలో హైదరాబాద్ నర్సింగి ఓం కన్వెన్షన్ హాల్లో జరిగిన ఫోటో ఎగ్జిబిషన్ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి హుస్సేన్, కోశాధికారి భీమిలి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు బోవ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చిలహరి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిలువేరు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

**ఆలేరు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, నిబద్ధత కలిగిన రాజకీయవేత్త, మాజీ మంత్రివర్యులు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ




13వ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం బిఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మాజీ పట్టణ అధ్యక్షుడు మొరిగాడి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ బేతి రాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్, మాజీ ఆర్టీఏ మెంబర్ పంతం కృష్ణ, గట్టు రాజు, తునికి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ బాసాని ప్రశాంత్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారుడికి స్వాన్ భరోసా ...

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ):**
పట్టణా కేంద్రానికిచెందిన మలిదశ తెలంగాణ ఉద్యమ కారుడి కుటుంబ సభ్యులకు,మరియు నార్కట్ పల్లి ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ



విద్యార్థి 1998 బ్యాచ్ కి చెందిన మట్టిపల్లి యాదగిరి ఆకస్మికంగా మృతిచెందగా స్వాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మామిళ్ల సత్తిరెడ్డి ఆదేశాల మేరకు యాదగిరి పార్థివ దేహానికి నివాళులర్పించి రూ. ▯10,000/- అందజేశారు, మిగతా రూ. 90,000 దశదిన కర్మ రోజు స్వాన్ సంస్థ ద్వారా ఆర్థిక భరోసా కల్పించనున్నారు.ఈ కార్యక్రమంలో స్వాన్ వైస్ ప్రెసిడెంట్స్ మామిడి సుధాకర్ రెడ్డి,కన్నెబోయిన నర్సింహా యాదవ్,అధ్యక్షులు గూడూరు అంజిరెడ్డి, పులిజాల నర్సింగ్ రావు, కోఆర్డినేటర్ దామరఉదయ్ కుమార్, ప్రెస్ రిపోర్టర్ గిరి సోషల్ మీడియా కన్వీనర్, గడ్డం నాగరాజు, పుల్లెంల నాగరాజు,కొత్త లింగయ్య, కొత్త దుర్గయ్య,అంతటి రవి, రావుల రంగయ్య,మిర్యాల సైదులు,పాలకూరి రమేష్,వివిధ బ్యాచుల రిప్రజెంటేటివ్స్ మరియు స్వాన్ సభ్యులు పాల్గొన్నారు .

## ఆలేరు లో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి ఘనంగా నిర్వహణ

**ఆలేరు, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**
ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి పురస్కరించుకొని ఆదివారం ఆలేరు పట్టణం సిల్క్ నగర్ సమీపంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణంలో పద్మశాలి ఘనంగా సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పాశికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ కుమార్ లు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సహకార ఉద్యమ పితామహుడు, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు అయిన బాపూజీ సేవలను స్మరించారు. ఆయన శాసనసభ్యునిగా, డిప్యూటీ స్పీకర్‌గా, మంత్రిగా ఎన్నో పదవులు చేపట్టినా తెలంగాణ ఉద్యమం కోసం పదవులను వదిలిపెట్టిన త్యాగం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. మరో కార్యక్రమంలో ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో గ్రామ పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఎలగందుల



లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బాపూజీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. తెలంగాణ కోసం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద కూడా నిరాహార దీక్ష చేపట్టిన బాపూజీ త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమాల్లో బేతి రాములు, బింగి నరసింహులు, గుండు జగన్మోహన్, బేతి శ్రీనివాస్, గట్టు రాజు, రాచర్ల నరసింహులు, గుజ్జ అశోక్, మెరుగు శ్రీధర్, భోగ సంతోష్, బొంతపల్లి మధు, రేగోటి వెంకటేష్, చింతకింది సిద్ధులు, బేతి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగడానికే డబుల్ బెడ్ రూమ్లా?..

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో జాప్యం తగదు**

**నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంపిణీ చేయాలి**

**సిపిఎం డిమాండ్**

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):**
మందుబాబులు మద్యం తాగనికే డబుల్ బెడ్ రూమ్ లు ఉపయోగపడుతున్నాయాన్ని, ఇక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో జాప్యం తగదు అని వెంటనే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని జిబ్లక్ పల్లి గ్రామంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసి వదిలేసారని ప్రభుత్వాలు మారిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మాత్రం జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇప్పటికే కిటికీలు పగిలిపోయాయని అక్కడ రోజు మద్యం తాగనికే డబుల్ బెడ్ రూములు ఉపయోగపడుతున్నాయని మద్యంతోపాటు కూడా మొదటి దశ బిల్లులు కూడా వారికి చెల్లించలేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి డబ్బులు రాక పని ఆపేసుకున్నారని అన్నారు. వెంటనే నిర్మాణం ప్రారంభించిన వారందరికీ



అక్కడ ఉన్న రూములలో పూర్తిగా మరుగుదొడ్డలాగా ఉపయోగించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో చాలామందికి ఇల్లు నిర్మాణం ప్రారంభించిన డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, మండల కమిటీ సభ్యులు సామ జంగారెడ్డి, నాయకులు సత్తిరెడ్డి, మల్లారెడ్డి, పాండు రంగారెడ్డి, సుధాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, మల్లారెడ్డి, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో 25, 26న జరిగే పివైఎల్ రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):**
కోదాడ పట్టణంలో ఈనెల 25, 26న జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులకు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి పిలుపునిచ్చారు. ఆదివారం కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువకులకు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఆ హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వైద్యరంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వైద్యరంగంలో, మెడికల్




మాఫియాలో జరుగుతున్న దోపిడిని అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగానే పేద ప్రజలను వైద్యం పేరుతో పీల్చి పిప్పి చేస్తున్నారని అన్నారు. నిరుద్యోగం, వైద్యం, గంజాయి, డ్రగ్స్, యువకుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహించే క్రమంలో రాజకీయంగా మరిన్ని విషయాలు తెలుసుకోవడం కోసం రాజకీయ శిక్షణ తరగతులు కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణం పని విధానం, ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవిత చరిత్ర, మతం ఫాసిజం, నిరుద్యోగ సమస్య మన కర్తవ్యం అనే అంశాలపై క్లాసులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రాజకీయ శిక్షణ తరగతులకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## కొల్లూరులో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

**ఆలేరు, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి):**
ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో ఆదివారం కుమ్మర సంఘం



గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నేతృత్వంలో, జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కొల్లూరు గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ జివిలికపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్, గంగాధరి శ్రావణ్ కుమార్, గుండ్లగూడెం శాఖ అధ్యక్షుడు గంగాధరి శ్రీనివాస్ సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కట్కూరి రవి, ఉపాధ్యక్షుడు కట్కూరి కృష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి కట్కూరి గోపి, కోశాధికారి కట్కూరి కరుణాకర్, సభ్యులుగా కట్కూరి బిక్షపతి, కట్కూరి పాపయ్య, కట్కూరి ఉప్పలయ్య, కట్కూరి చంద్రయ్య, కట్కూరి యాదగిరి, కట్కూరి రాములు, కట్కూరి స్వామి, కట్కూరి నరసింహులు, కట్కూరి అశోక్, కట్కూరి సిద్ధులు, కట్కూరి శ్యామ్, కట్కూరి రాజు, కట్కూరి బాలరాజు, కట్కూరి భాను ప్రసాద్, ఏదునూరి బాల్ రాజ్, ఏదునూరి భాను ఎన్నికయ్యారు.

## ఆలేరు ను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కై ఉద్యమిస్తాం

**ఆలేరు, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):**
ఆలేరును రెవిన్యూ డివిజన్ సాధించేంతవరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాల తో ఉద్యమిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు ఆదివారం ఆలేరు పట్టణంలో సిపిఐ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల



సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ఆలేరు ప్రజల తలరాత మారడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహించినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఆలేరు తో పాటు మరో ఐదు మండలాలను కలిపి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు డివిజన్ ఏర్పాటు కై ఆలేరు ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింద అన్నారు రెవెన్యూ డివిజన్ సాధన కోసం తమ పార్టీ ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందించుకొని దశలవారీగా ఉద్యమిస్తామన్నారు ప్రజా ఉద్యమానికి ప్రజా సంఘాల నాయకులు మేధావులు సహకరించాలని కోరారు ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పట్టణ కార్యదర్శి గొట్టిపాముల శ్రీనివాసరావు, నాయకులు కందుల మధు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## రిటైర్డ్ ఏఎస్ఐ జ్ఞాపకార్థంగా నిరుపేదలకు అన్నదానం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21 ( ప్రజా జ్యోతి ):**
ప్రతినిత్యం నిరుపేదలకు, నిస్సలకు, మరియు బాటసారిలకు మనం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు దైద నాగరాజ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో, పట్టణ కేంద్రానికి చెందిన కురుమిళ్ళ బిక్షం రీటైర్డ్ ఏఎస్ఐ జ్ఞాపకార్థంగా



ఆయన సతీమణి కళావతి, వారి కుమారుడు రఘురాం మూర్తి, అపర్ణ, లక్ష్మణ్, స్వాతి వారి సంతానం, ప్రముఖ పత్రిక విలేకరి కొప్పు రాము గౌడ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మనం స్వచ్ఛంద సేవ సంస్థ సేవలందిస్తున్న దైవ నాగరాజుకు, మరెన్నో సేవా కార్యక్రమాలకు తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.

## అయ్యప్ప కోవెలలో వైభవంగా మహా మృత్యుంజయ హోమం

**అనంతగిరి, సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి:**
తెలంగాణ శబరిమల అనంతగిరి శ్రీ అయ్యప్ప స్వామి కోవెలలో అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి



ఆధ్వర్యంలో ఆదివారం అమావాస్య సందర్భంగా మహా మృత్యుంజయ హోమం వైభవంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో సమస్త ప్రజలు అప మృత్యు బయ దోషాలు తొలగి ఆరోగ్యంగా జీవించాలని హోమం నిర్వహించడం అయినది ఈ హోమానికి దాతలుగా హనుమకొండ వాస్తవ్యులు కూనబోయిన రాజ మహేందర్ మంగతాయారమ్మ దంపతులు వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, కొండపల్లి కిషన్ రావు, కొమరగిరి సాయి ప్రమోద్, గాదం శ్రీను, గరిడేపల్లి ఉపేందర్ యాగ్నిక స్వామి తీర్థం వెంకటేష్ శర్మ మరియు భక్తులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి):**
తెలంగాణ ఉద్యమకారుడు మంటిపల్లి యాదగిరి గుండెపోటుతో మృతి చెందగా వారి పార్థివ దేహం వద్ద



నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పాల్గొని ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ కేంద్రానికి చెందిన సొల్లేటి శివ అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి పార్థివదేహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఊశయ్య, కన్నబోయిన సైదులు యాదవ్, గడుసు శశిధర్ రెడ్డి, మంటి పల్లిశ్రీనివాస్, పాశం శ్రీనివాస్ రెడ్డి, జేరిపోతుల భరత్ గౌడ్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, వడ్డేపల్లి నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగశీలి.. కొండా లక్ష్మణ్ బాపూజీ

**తుంగతుర్తి, సెప్టెంబర్ 21,(ప్రజా జ్యోతి):**
నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొని 1952లో ఎమ్మెల్యేగా



చట్టసభకు ఎన్నికైన నాటి నుండి తన జీవితాంతం ప్రజల హక్కుల కొరకు మన ప్రాంత అభివృద్ధికొరకు పాటు పడిన గొప్ప నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. బండరామారం లోని తన నివాసం లో కొండలక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి 13వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్,తునికి సాయిలు,వెంకటనారాయణ, గోపగాని వెంకన్న ,గ్రామ నాయకులు కొల్లూరి మహేందర్,అకారపు భాస్కర్ పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 21** బీబీపేట మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత కీ,శే, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 13వ వర్ధంతిని పురస్కరించుకొని పద్మశాలి సంఘం వారు చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కామారెడ్డి డివిజన్ అధ్యక్షులు తుమ్మ మచ్చేందర్ మాట్లాడుతూ బాపూజీ గారు స్వాతంత్ర సమరయోధులు, బహుజనుల ఆశాజ్యోతి, రాజకీయ మంత్రి పదవులను సైతం త్యాగం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించి అనేక పోరాటాలు చేసిన వీరుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం జలదృశ్యంలో ఉన్న తన సొంత ఇంటిని తెలంగాణ పార్టీ ఆఫీసు కొరకు ఇచ్చిన మహా త్యాగశీలుడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ పోరాటంలో తొలి మలి ఉద్యమాలలో పాలకొన్నాడు 96 సంవత్సరాల వయస్సులో డిల్లీలో జంతర్ మంతర్ లో నిరహార దీక్ష చేశాడు. అతడు అలుపెరుగని ఉద్యమ పోరాట యోధుడు అని అతనిని యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చందుపట్ల విఠల్, మండల ప్రధాన కార్యదర్శి తుమ్మ రవీందర్ మండల ఉపాధ్యక్షుడు తుమ్మ శంకర్, పట్టణ మహిళా అధ్యక్షురాలు చందుపట్ల జమున,పట్టణ అధ్యక్షుడు అంకాలం నరేందర్, ప్రధాన కార్యదర్శి చందుపట్ల పురుషోత్తం, గౌరవ సభ్యులు చందుపట్ల శ్రీహరి,సిరిగాద బాల్ రాజు, బోడ ఆనందం, శివరాత్రి లక్ష్మీనారాయణ, చింతకింది వేణు, చిలుక భాస్కర్, చింత లింగం, చందుపట్ల సందీప్ మరియు అవధూత విఠల్ అత్యధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

### అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని
## ప్రజావాణిలో ఫిర్యాదు: జ్ఞాన ప్రకాష్ రెడ్డి





**భిక్కనూరు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని గ్రామపంచాయతీకి ఎదురుగా అక్రమంగా నిర్మించిన రేకుల షెడ్డును తొలగించాలని, గ్రామానికి చెందిన పెద్ద బచ్చ గారి జ్ఞాన ప్రకాష్ రెడ్డి శనివారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని డిపిఓ కార్యాలయంలో డి ఎల్ పి ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగించాలని ఎంతోమంది పెద్ద మనుషులకు ,గ్రామపంచాయతీలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, అందువల్లే సెప్టెంబర్ 15వ తారీఖు నాడు ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని ,దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ...డిఎల్పిఓ కి అక్రమ షెడ్డు తీయించవలసిందిగా ఆదేశించారని తెలిపారు. ఒకవేళ నిర్మాణాన్ని తొలగించిన యెడల మళ్లీ ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తానన్నాడు.


### నేటి నుండి దోమకొండలో
## చాముండేశ్వరి చరణ్ నవరాత్రోత్సవాలు ప్రారంభం
- ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం





**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శ్రీ చాముండేశ్వరి ఆలయం ఆవరణలో ప్రతిఏటా దసరా పండగకు తొమ్మిది రోజులపాటు ఘనంగా శరన్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది ఈ ఉత్సవాలు ప్రతి ఏటా రంగ రంగ వైభవంగా నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది వివిధ ప్రాంతాలలో గల గ్రామస్తులు వారి బంధువులు తొమ్మిది రోజులపాటు గ్రామంలోనే ఉంటూ అమ్మవారికి ప్రత్యేక పూజలు హారతులు నిర్వహిస్తుంటారు ఉత్సవాలు లో పాల్గొనేందుకు సుదూర ప్రాంతంలో ఉన్నవారు సైతం తమ కుటుంబీకులను కలవడానికి మిత్రులను కలవడానికి గ్రామానికి చేరుకుంటారు ఈనెల 22 నుండి వచ్చేనెల మూడో తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించుటకు ఆలయ కమిటీ కార్యక్రమాల రూపకల్పన రూపొందించారు ప్రతిరోజు అమ్మవారికి ఐదున్నర గంటలకే సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమై రాత్రి 10 గంటల వరకు కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉత్సవాలు జరుపుతారు రాత్రివేళ భక్తుల కోసం ప్రతిరోజు ఒక సాంస్కృతిక కార్యక్రమం జరిగే విధంగా ఏర్పాటు చేశారు చాలా కోసం ఆలయాన్ని ఆలయ కమిటీ వారు రంగురంగుల విద్యుత్ దీపాలతో పూలతో అలంకరించారు ఉత్సవాలలో ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్క ర్ పాల్గొంటారని ఆలయ కమిటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి తెలిపారు భక్తులు నవరాత్రి ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ ప్రతినిధులు పత్రికాముఖంగా కోరారు.

### రాష్ట్ర బ్రాహ్మణ
## అర్చక విభాగ అధ్యక్షుడిగా రామగిరి శర్మ



**భిక్కనూరు, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ స్వయంభు సిద్ధ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య అర్చక విభాగ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య చైర్మన్ వన్నెంపల్లి జగన్మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామగిరి శర్మ మాట్లాడుతూ.. అర్చకులకు ఎటువంటి సమస్యలు లేకుండా చూస్తానని, ఆలయ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సక్రమంగా వినియోగించేలా చూస్తానని తెలిపాడు. ఇతని నియామకం పట్ల ఆలయ ఈవో శ్రీధర్ మరియు సిబ్బంది అభినందనలు తెలిపారు

### రక్తదానం చేసే వారికి గుండె
## జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 21. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన మురికి రాజు మానవత దృక్పథంతో స్పందించి రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సర్వేల ప్రకారం ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండెచప్పుడు క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి అని తెలియజేయడం జరిగిందని అన్నారు.దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, మానవతదృక్పథంతో స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానం పైన ఉన్న అపోహలను విడనాడాలని సూచించారు.

## అంబులెన్సులోనే బిడ్డ జననం



**గాంధారి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)**ంగాంధారి మండలంలోని నాగ్లూర్ తాండాకు చెందిన బస్సి గంగకు ఆదివారం పురిటి నొప్పులు అధికమయ్యాయి. ఆందోళన చెందిన కుటుంబసభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సిబ్బంది స్పందించి గర్భిణిని ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించారు.అయితే మార్గమధ్యలోనే ప్రసవ వేదన పెరగడంతో అంబులెన్స్‌లోనే సుఖప్రసవం జరిగిందని 108 సిబ్బంది తెలిపారు. తల్లి, శిశువు క్షేమంగా ఉన్నారని, అనంతరం వారిని సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు వారు వివరించారు.ఈ సందర్భంగా 108 సిబ్బంది మాట్లాడుతూ, "ప్రతి పిలుపు మాకు అత్యంత ప్రాధాన్యమైనది. గర్భిణులకు అత్యవసర సమయంలో సమయానికి సహాయం చేయడం మా బాధ్యత" అని తెలిపారు. గ్రామస్తులు, బంధువులు 108 సిబ్బంది చొరవను ప్రశంసించారు.

### రెంజల్ మైనార్టీ పాఠశాల
## విద్యార్థిని జాతీయ క్రీడలకు ఎంపిక



**రెంజల్, సెప్టెంబర్ 21 ( ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలం లో గల మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలకు చెందిన ఓ.స్ఫూర్తి బాల్ బ్యాడ్మింటన్ జాతీయ పోటీలకు ఎంపిక అయింది.విద్యార్థిని కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుతుంది.ఇటీవల ఆసిఫాబాద్ లో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు.రాష్ట్ర స్థాయి పోటీలలో విద్యార్థిని బాల్ బ్యాట్మెంటన్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో జాతీయ క్రీడ పోటీలకు ఎంపిక చేసినట్లు కళాశాల పిడి భాగ్యశ్రీ,పిఈటి శ్యామల తెలిపారు.జాతీయ స్థాయి క్రీడ పోటీలకు ఎంపికైన విద్యార్థినినీ పాఠశాల ప్రిన్సిపల్ ఆర్షియా నజమ్,కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

## ఆధునిక వైద్యం అందిస్తున్న ఎస్ వి న్యూరో హాస్పిటల్
- స్పెషల్‌గా న్యూరో, క్రిటికల్ కేర్ డాక్టర్లు
- రాజన్ ఇంగోలే, న్యూరో సాంకేత్ ఎంబిబిఎస్





**ఆర్మూర్, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి)** ంఆర్మూర్, పట్టణ కేంద్రంలో కోర్టు ఎదురుగా ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ప్రక్కన ఎస్ వి న్యూరో హాస్పిటల్ లో పరిసరాలు అన్ని శుభ్రంగా ఉంచుతూ రోగులకు ప్రత్యేక వైద్యాన్ని అందిస్తున్నారం. అన్ని సదుపాయాలు సౌకర్యాలు హాస్పిటల్లో ఉన్నాయని ఇక్కడికి పరీక్షల కొరకు వచ్చేవారికి మెరుగైన సౌకర్యాలు తో వైద్యం అందించబడుతుందని డాక్టర్లు తెలిపారు. పక్షవాతం, నరాల బలహీనత, మోకాళ్ళ నొప్పులు, కీళ్లవాతం, జ్వరం, జలుబు, తల తిరగడం వెన్ను నొప్పి, మెడ నొప్పులు, తిమ్మిర్లు, లాంటి వాటికి వైద్యం ఇక్కడ అందించబడుతుంది ఎమర్జెన్సీ కేసులు కూడా చూడబడుతుంది ప్రతి రోగిని క్షుణంగా పరీక్షలు చేసి సరైన రోగానిర్ధారణ గుర్తించి దానికి తగినట్టే మందులు ఇవ్వబడతాయని, అనవసరమైన భయాలను రోగులకు చెప్పి భయభ్రాంతులకు గురి చేయమని వ్యాధిని గుర్తించి దానికి తగిన సరిపడా మందులను మాత్రమే ఇవ్వడం జరుగుతుంది, అని ప్రజలకు సేవ చేయడమే మా ఉద్దేశం సరసమైన ధరలోనే ఫీజులను తీసుకుంటామని చిన్న చిన్న వ్యాధుల తో వచ్చే వారికి మంచి మాటలు చెప్పి వారికి ధైర్యాన్ని చెప్పి వారి రోగాన్ని కూడా నయం చేసి వారి వద్ద నుండి ఎలాంటి ఫీజు తీసుకోకుండా కూడా పంపిన రోజులు ఉన్నాయని డాక్టర్లు తెలిపారు. ఎస్ వి న్యూరో హాస్పిటల్ యజమాన్యం సిబ్బంది అందరం రోగులపట్ల జాగ్రత్త వహించి హాస్పిటల్ వచ్చే రోగులతో మంచి ప్రవర్తనతో మాట్లాడి వారు ఏ సమస్యతో వచ్చారో పూర్తిగా విని అప్పుడు కావలసిన వైద్యం అందించడానికి మేము ఏర్పాట్లు చేస్తాం మా హాస్పిటల్ వచ్చే ప్రతి ఒక్కరికి మంచి ఆరోగ్యాన్ని అందించి పంపడమే మా లక్ష్యం ఆరోగ్యమే మహాభాగ్యం అని డాక్టర్లు, తెలిపారు. డిఆర్ రాజన్ ఇంగోలే, ఎండి, డి ఎం,న్యూరో, డిఆర్, సాంకేత్, ఎంబిబిఎస్, క్రిటికల్ కేర్, ఐసీయూ ఇన్చార్జ్, అలాగే ఎస్ వి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారి సిబ్బంది హాస్పిటల్ కు వచ్చే రోగులతో పాటు వచ్చే వారి బంధువులతో మంచి ప్రవర్తన కలిగి ఉంటారు.

### కమ్మర్ పల్లి మండల కేంద్రంలో
## రైల్వే హద్దు రాయికి దగ్గర గృహ నిర్మాణాలు



**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రం నుండి ఉప్లూర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే వంతెన (నెంబర్ 702, కిలోమీటర్ రాయి 102 వద్ద) వర్షాకాలంలో వాహనదారులకు తలనొప్పిగా మారింది. వంతెన కింద వర్షపు నీరు కుంటలుగా మారి నిల్వ ఉండడంతో రెండు వైపులా వాహనాలు నిలిచిపోతున్నాయి. ఫలితంగా స్థానిక ప్రజలు తరచుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంతెన ఇరువైపులా చెట్లు, పొదలు పుష్కలంగా పెరిగి రహదారి మరింత ఇరుకుగా మారింది. అదేవిధంగా రైల్వే లైన్ ఆనుకుని అనుమతి లేకుండా నిర్మాణాలు జరగడం కూడా ప్రజలలో ఆందోళనకు కారణమవుతోంది. రైల్వే హద్దు రాయికి దగ్గరగా గృహ నిర్మాణాలు జరిగి, కొన్ని ఇళ్లు కిరాయికి కూడా ఇవ్వబడ్డాయనే సమాచారం వెలువడుతోంది. స్థానికులు చెబుతున్న మేరకు రైల్వే లైన్ వేసే సమయంలో తొలగించని ఇళ్లు ఇప్పుడు పాములకు, పిచ్చి మొక్కలకు నిలయంగా మారాయి. ఈ పరిస్థితిని పట్టించుకోవడంలో రైల్వే అధికారులు విస్మరించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు రైల్వే శాఖ తక్షణమే జోక్యం చేసుకుని వంతెన కింద నీటి నిల్వ సమస్యను పరిష్కరించాలని, రైల్వే హద్దుల వద్ద జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

### అక్రమంగా ఇసుక
## తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత





**మోర్తాడ్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి )** మండలంలోని రామన్నపేట్ గ్రామంలో రాత్రి అందాజ రెండు గంటలకు రామన్నపేట నుండి జాగిరాలకు వైపు ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను తలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్టు ఏఎస్ఐ గోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి సమయంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆ సమయంలో కానిస్టేబుల్ వసంత్ రాజేష్లు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్ఐ జి గోపాల్ తెలిపారు

## ఆడపడుచులకు ప్రతీక బతుకమ్మ పండగ
- ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ - వాడవాడలలో బొడ్డెమ్మలతో పిల్లల ఆనందోత్సహం



**ఇందల్వాయి, ( ప్రజా జ్యోతి న్యూస్ ) సెప్టెంబర్, 21** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎంగిలిపూల బతుకమ్మను పిల్లలు ఎంతో ఉత్సాహంగా రంగురంగుల పూలు కోసుకొచ్చి సంబరంగా బొడ్డెమ్మలను పేర్చి బతుకమ్మ పాటలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో అంటూ చప్పట్లు కొడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. బతుకమ్మ పండగ అనేది ఆడపడుచులకు అలాగే గ్రామంలో వినాయకుడి పండగ తర్వాత జరుపుకునేదే బతకమ్మ దీని ద్వారా గ్రామాలలో సమృద్ధిగా వర్షాలు పడి చెరువుల నుండి పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలనేది బతుకమ్మ పండుగ యొక్క ఉద్దేశం అని చెబుతుంటారు. ఈ బతుకమ్మ పండుగ ద్వారా పెళ్లయిన ఆడపడుచులు తల్లిగారింటికి బతుకమ్మ పండుగకు ఎంతో ఆతృతగా ఎదురు చూస్తుంటారు.మొదటిరోజు ఎంగిలి పూల బతుకమ్మ పండుగ, రెండవ రోజు అత్కుల బతుకమ్మ, మూడవరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగవ రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, అట్ల బతుకమ్మ.ఆరవ రోజు అలిగిన బతుకమ్మ,ఏడవ రోజు వేపకాయల―బతుకమ్మ, ఎనిమిదవ రోజు వెన్నముద్దల బతుకమ్మ, 9వ రోజున సద్దుల బతుకమ్మ, పండుగను ఘనంగా జరుపుకుంటారు.

## బతుకమ్మ అంటేనే తెలంగాణ సాంస్కృతిక ప్రతీక

**నిజామాబాద్ రూరల్: సెప్టెంబర్' 21 (ప్రజా జ్యోతి)** బతుకమ్మ పాటల లో మహిళల కష్టసుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం ఉంటాయి. సుమారు 1000 సంవత్సరాల నుండి బతుకమ్మను తెలంగాణ ప్రజలు తమ ఇంటి దేవతగా పూజిస్తున్నారు.ఆడపడుచుల అస్తిత్వం బతుకమ్మ పండుగలో వుంది.భూస్వాముల పెత్తం దారితనంలో నిజాం కాలంలో జరిగిన, అకృత్యాలకు నలిగిపోయిన మహిళలు, ఆత్మహత్యలు చేసుకునేవారు. వారిని తలచుకొని ఆయా గ్రామాల మహిళలు వారికి ప్రతీకగా ప్రత్యేకమైన రంగురంగుల అందమైన పువ్వులను పేర్చి, నూరేండ్లు బతకవమ్మా అని దీవించేవారు. బతుకమ్మ పండుగను సంతాన సాఫల్య పండుగగా కూడా వ్యవహరిస్తారు.భూమికి, నీరుకు, మానవులకు మధ్య ఉండే సంబంధాలను తెలియజేసే పూల పండగగా కూడా చెప్పవచ్చును. చరిత్ర లిఖించని ఎన్నో కథలు బతుకమ్మ పండుగ వెనకాల ఉన్నవి. ఇంత అందమైన అద్భుతమైన పండుగ ప్రపంచంలో ఎక్కడా కనిపించదు, అందుకే ఇప్పుడు ప్రపంచం మొత్తం బతుకమ్మ పండుగ విస్తరిస్తుంది.బతుకమ్మ ఏ కవి కలానికి అందని తీయని మహాకావ్యం. ఆ రోజులలో మంచినీటి చెరువులు ఉండేవి ఆ నీటిని తాగేవారు. వివిధ పువ్వులతో అలంకరించిన బతుకమ్మలను ఆ చెరువు త్రాగే నీటిలో వేస్తే పురుగులు చనిపోయి నీటిని శుద్ధి చేస్తాయని, పువ్వులకు అటువంటి గుణం ఉందని ఆ రోజులలో బతుకమ్మలు చెరువులలో వేసేవారు. నీటిని గాలిని శుద్ధి చేసి ప్రజలందరికీ ఆరోగ్యాన్ని ప్రసాదించే వైద్య చర్య లాగా కూడా భావించవచ్చును. తామర, తంగేడు, అల్లి, చేబంతి, మందార, బంతి, గునుగు మొదలైన తెలంగాణలో దొరికే ప్రతి పువ్వుతో బతుకమ్మను పేరుస్తారు. వీటిలో నీటిని శుభ్రపరిచే ఔషధ గుణాలు కోకొల్లలుగా ఉన్నాయి. ఆడ బిడ్డను తన ఇంటిలో జన్మించిన మహాలక్ష్మి అని కుటుంబ సభ్యులందరూ పాదాలకు నమస్కరించే సంప్రదాయం కూడా తెలంగాణలో వుంది స్త్రీలను ఇంతలా గౌరవించే సంప్రదాయం ప్రపంచంలో మరే క్కడ లేదన్నది నిజం, ఇది తెలంగాణ ప్రజల గొప్పతనం, ప్రతి ఏడాదిపసిడి పాప అయి వస్తుంది బతుకమ్మ, పాలపిట్ట అయిపోతుంది బతుకమ్మ,మహిళా తల్లులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు


# సమస్య ఏదైనా సమాచారం ఇవ్వండి

- సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి
- సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి
- మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు
- సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్



**సిద్దిపేట అర్బన్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)** సమస్య ఏదైనా సమాచారం ఇవ్వాలని సమస్య లు పరిష్కరించే దిశగా కృషి చేస్తా మని సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ తెలిపారు.ఆదివారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామాన్నిసందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా గ్రామాలను సందర్శించి గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీయడం జరుగుతుందన్నారు.ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామ ప్రధాన కూడలిలో, ఎగ్జిట్ ఎంట్రీ పాయింట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని అన్నారు. గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలనే కారణాలతో సైబర్ నేరగాళ్లు ఫోన్ చేస్తారని ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ వ్యక్తిగత వివరాలను తెలుపవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు కు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినా, అనుమానాస్పదంగా ఎవరు కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు.ప్రజల సమస్యలతీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ పాలధార పాటల పుస్తకంలో పిన్నింటి రత్నం రచన




**కొమురవెల్లి, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** గద్దర్ అమరత్వానికి అంకితమిస్తూ గద్దర్ ఫౌండేషన్ "పాలధార గద్దర్ యాధిలో పాటలు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించింది. ఇందులో గోరేటి వెంకన్న, మిత్ర, ఏపూరి సోమన్న, అభినయ శ్రీనన్న, యశ్పాల్, జలజక్క, అంబటి వెంకన్న, దయ నర్సింగ్, చీకోడు నర్సన్న వంటి ప్రముఖులతో పాటు పిన్నింటి రత్నం రచన కూడా చోటు చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా రత్నం, అవకాశం కల్పించిన ఫౌండేషన్ చైర్మన్ ప్రొఫెసర్ శాంత సిన్హా, సెక్రటరీ జి.వి. సూర్య కిరణ్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ వెన్నెలలకు కృతజ్ఞతలు తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీం, సీనియర్ జర్నలిస్టు కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## దుబ్బాకలో దొంగనోట్ల కలకలం

- వృద్ధులను ఆసరాగా చేసుకుని నడిపిస్తున్న కేటుగాళ్ళు
- శనివారం సంతలో 200 రూపాయల నకిలీ నోట్లు
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు




**దుబ్బాక ప్రతినిధి సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి)** నకిలీ 200 నోట్లు దుబ్బాక పట్టణంలో కలకలం రేపుతున్నాయి. కొందరు గుర్తు తెలియని వ్యక్తులు నిన్న శనివారం సంత కావడంతో ఎక్కువ జనాభా రద్దీగా ఉంటుందని తెలుసుకున్న కొందరు వ్యక్తులు 200 రూపాయల నోట్లను తీసుకువచ్చి మార్కెట్లో కూరగాయల విక్రయిస్తున్న వాళ్లకు నకిలీ నోట్లను ఇచ్చి వెళ్లారు. కూరగాయలు విక్రయించే వ్యక్తి మరో వ్యక్తికి ఇచ్చే సందర్భంలో అవి నకిలీ నోటుగా గుర్తించగా సుమారు మూడు నోట్లు ఒకే సీరియల్ నెంబర్ ఉండడంతో ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే అక్కడ ఉన్న రైతులు నకిలీ నోట్లు చలామణి జరుగుతున్నాయని అందరు జాగ్రత్తగా ఉండాలని కోరుకుంటూ చెప్పుకున్నారు. గతంలో కూడా దుబ్బాకలో 100 రూపాయల నోట్లు సంతలో చలామణి అయ్యాయి. మళ్లీ కొన్ని సంవత్సరాల తర్వాత నిన్న శనివారం వారాంతపు సంతలో 200 రూపాయల నకిలీ నోట్లు కనబడడంతో వ్యాపారులు ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మొత్తం పైన నిన్న 4 నకిలీ నోట్లను గుర్తించి ఆదివారం ఉదయం పోలీస్ స్టేషన్లో అప్పగించారు. అట్టి నోట్లోను పరిశీలించిన దుబ్బాక పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా కొన్ని సంవత్సరాల తర్వాత మళ్లీ నకిలీ నోట్లు దుబ్బాకలో చలామణి కావడంతో ప్రజల్లో ఆందోళ మొదలైంది.

## పామాయిల్‌కు ఆద్యం పోసింది కేసీఆర్ హరీష్ రావే

- మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి



**నంగునూరు సెప్టెంబర్ 21 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలోని నంగునూరు మండలంలోని నర్మెట్ట గ్రామంలో అన్ని అంగుళాలతో దేశంలో ఎక్కడా లేనివిధంగా 300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆయిల్ ఫ్యాక్టర్ కీ మొట్టమొదటిసారిగా ఆద్యం పోసింది మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావులే అని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సారయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగం గౌడ్ అన్నారు ఆదివారంనాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నర్మెట్ట గ్రామంలో ఫ్యాక్టరీ ఏర్పాటుకు ఆద్యం పోసింది టిఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావులయితే కాంగ్రెస్ నాయకులు ఫ్యాక్టరీ మేమే ఏర్పాటు చేశామని చెప్తున్నారు ఒకరు చేసిన పని మేమే చేస్తామని చెప్పడం అవివేకమే అన్నారు టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ ప్రాంత రైతులు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రాంతంలో పామాయిల్ తోట లను ఏర్పాటు చేసిన ఘనత హరీష్ రావుకే దక్కుతుందన్నారు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు మేమే ఫ్యాక్టరీ ఏర్పాటు చేసినాం అనడం సిగ్గుచేటు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య వేముల వెంకట్ రెడ్డి పి సి ఎస్ చైర్మన్లు కోల రమేష్ గౌడ్ ఎల్లంకి మైపాల్ రెడ్డి కోల మహేందర్ గౌడ్ లక్ష్మారెడ్డి వేణుచక్రవర్తి మల్లయ్య పర్శరాములు గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

పితృపక్షాల అల్పాహారం పంపిణీ ముగింపు




**గజ్వేల్ సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ మహాలయ అమావాస్య రోజు వరకు గత 15 రోజులుగా పితృపక్షాల సందర్భంగా ప్రతిరోజు ఉదయం అల్పాహార పంపిణీ నిర్వహించడం అభినందనీయమని, ప్రతిరోజు క్రమం తప్పకుండా అల్పాహారం లాభా పేక్ష లేకుండా అందజేసిన సామా శ్రీధర్ కు, అల్పాహారం పంపిణీ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ అత్తెల్లి లక్ష్మయ్య,సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,నాయకులు తోట బిక్షపతి, ఆదిమూలం నారాయణ, తోడుపునూరి కాశీనాథ్, సిరిపురం సత్యనారాయణ,అంతునూరి శివకుమార్,కైలాస ప్రశాంత్ ,బి, సంతోష్, అత్తెల్లి నాగేందర్, సామ శ్రీధర్,కొడిప్యాక రాజశేఖర్, గందే సంతోష్, చెన్న మధు, దూబకుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవలందించిన అధికారులకు

## ప్రశంసాపత్రాలు అందజేసిన గవర్నర్

- గవర్నర్ చే ప్రశంసా పత్రం అందుకొన్న డిఈఈ చెన్ను శ్రీనివాస్ రావు, సిఐ లతీఫ్





**తొగుట సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** ంప్రజల అవసరాల కోసం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న అధికారులకు తెలంగాణ గవర్నర్ ఆదివారం ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రశంసా పత్రాలు అందుకొన్న వారిలో సిద్దిపేట జిల్లా నీటిపారుదల శాఖ లో డిఈఈ గా మల్లన్నసాగర్ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న చెన్ను శ్రీనివాస్ రావు, తొగుట సిఐ గా పనిచేస్తున్న ఎస్.కే లతీఫ్ లు ప్రశంసా పత్రం అందుకొన్న వారిలో ఉన్నారు. తెలంగాణలో గ్రామ స్థాయిలో ప్రజలతో మమేకమై వివిధ రంగాలలో సేవలందించిన అధికారులను, సంస్థలను ఒక సంవత్సరం పైగా తెలంగాణలోని 31 జిల్లాల్లో ఆశా గీతాంజలి వేదిక ద్వారా 8300 కిలోమీటర్ల మేర ప్రయాణం చేసిన ప్రముఖ రంజీ క్రికెటర్ నాగేంద్ర నేరుగా సంప్రదించి గుర్తించడం జరిగిందని, వారిలో డిఈఈ చెన్ను శ్రీనివాస్ రావు, సిఐ లతీఫ్ లు ఉత్తమ సేవలందించిన వారిలో ఉన్నారని, వారిని తెలంగాణ గవర్నర్ జిష్ను దేవ్ వర్మ, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ లచే ప్రశంసా పత్రాలు అందుకున్నారన్నారు. ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను పలువురు అభినందించారు.

## పద్మశాలి భవన్‌లో జరిగిన బతుకమ్మ సంబరాలు

- పాల్గొన్న టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్




**జహీరాబాద్, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్ )**నిన్న పద్మశాలి భవన్ లో మాణిక్ ప్రభు స్కూల్ విద్యార్థులు విద్యార్థినులు అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలను జరుపుకోవడం జరిగింది. టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్, పద్మశాలి సంఘం పెద్దలు జనార్దన్ ప్రధాన కార్యదర్శి కర్దాస్ మనోహర్ ఉపాధ్యక్షులు ఉపాధ్యా యులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి విద్యార్థినులతో పాటు కలిసి అతిధులు అందరు కూడా బతుకమ్మ ఆడడం జరిగింది. అలాగే చివరగా విద్యార్థినులు ఎవరైతే బతకములను చేశారో ఆ బతుకమ్మ ల్లో ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ లని అనౌన్స్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండాల్, పద్మశాలి సంఘం పెద్దలు, మాణిక్ ప్రభు ప్రిన్సిపాల్, విద్యార్థులు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు అందరు కూడా పాల్గొనడం జరిగింది.



## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా బొడ్డు నర్సింలు





**తొగుట సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా తొగుట మండల పరిధిలోని చందాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బొడ్డు నర్సింలు రాష్ట్ర బీసీ సంక్షేమ సంగం కార్యదర్శిగా నియమితులయ్యారు. గత శనివారం హైదరాబాద్ లోని విద్యానగర్ లోగల బీసీ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంలో బొడ్డు నర్సింలు మాట్లాడుతూ తనపై నమ్మకం తో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని, తనకు ఇప్పటి వరకు సహకరించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం కో కన్వీనర్ ఆర్. అరుణ్ కుమార్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కొమ్ము ఉమేష్ యాదవ్ లకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర బీసీ సంక్షేమ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నర్సింలును బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకులాభరణం కృష్ణ మోహన్ రావు అభినందించారు. రాష్ట బీసీ సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి గా ఎన్నికైన బొడ్డు నర్సింలు యాదవ్ ను మండల వ్యాప్తంగా పలువురు నాయకులు అభినందలు తెలిపారు.

## "మంత్రులకు ఆహ్వానం"

ఆహ్వాన పత్రికలు అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు





**వర్గల్ సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యా సరస్వతి శరన్నవరాత్ర మహోత్సవాలు ఈనెల 22వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆదివారం ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు లకు ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి ఆహ్వాన పత్రికలు అందజేశారు. కాగా దేవి శరన్నవరాత్ర మహోత్సవాల్లో తాము పాల్గొన నుండగా, ఈ పర్వదిన రోజుల్లో హాజరయ్యే భక్తులపై అమ్మవారి సంపూర్ణ ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు..

## చిన్న పిల్లలకు శాపంగా మారిన నాసిరక వస్తువులు

- కురుకురే ప్యాకెట్స్ చాక్లెట్లు చిప్స్ ప్యాకెట్లు, లాలిపాప్ పిల్లలు తినే అడ్డమైనవి తయారి
- పిల్లల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు
- ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ ఇలాంటి తయారు చేస్తున్న కంపెనీల మీద చర్యలు తీసుకోవాలి






**జహీరాబాద్, సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి న్యూస్)** తన కొడుకు రోజులాగే ప్రతి రోజు స్కూలుకి వెళ్లడం చక్కగా ఆడుకోవడం మంచిగా తన దినచర్య కొనసాగుతుండగా ఒకరోజు ఉదయం లేవగానే తన కొడుకు పెదాలు ఉబ్బటం స్టార్ట్ అయ్యింది. వాళ్లకు అర్థం కావడం లేదు. సరే అని హాస్పిటల్ కి తీసుకెళ్లి డాక్టర్ కి చూపిస్తే డాక్టర్ చెక్ చేసి 2 రకాల యాంటీ బయోటిక్ మెడిసిన్ రాసిచ్చాడు. అయిన తగ్గకపోగా మళ్ళీ 3 డేస్ తరవాత మళ్ళీ చెకప్ కి తీసుకెళ్లారు. అప్పుడు యూరిన్, రక్తపరిక్ష ఇలా సాధ్య మైనంత పరీక్షలు చేయించారు. అయినా ఆ బాబుకి వాపు మాత్రం తగ్గటంలేదుకు అయితే తండ్రి తన కొడుకు తింటున్న ఆహారపదార్థాల మీద అనుమానం వచ్చింది తరచు తన కొడుకు తీసుకునే ఆహార వస్తువులతో కిండర్‌బిజోయ్ క్రింద ఫొటోలో చూపిన వస్తువు, ఆ వస్తువును పరిసిలించడం మొదలు పెట్టాడు. అందులో విచిత్రం ఏమిటనే ఆ బాబు కిండర్ జాయ్ తినడం వల్ల ఇన్ఫెక్షన్ వస్తుందని డాక్టర్స్ డిక్లేర్ చేశారు. కిండర్ జొయ్ ఇప్పుడు ఇండియాలో బ్యాన్ చేశారు. దయచేసి పిల్లలు మారం చేసి నప్పుడు ఈ వస్తువు పిల్లకు ఇవ్వొద్దని తన తండ్రి సోషల్ మీడియా ద్వారా అందరికి తెలియజేస్తున్నాడు. జాగో తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు పి రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యవర్గ సభ్యులు మహమ్మద్ ఇమ్రాన్, మాదినం శివప్రసాద్ దశరథ్ మహమ్మద్ ఫసివుద్దిన్ తండ్రి ఆవేదన వ్యక్తం చేశారు.

## మన్సురాబాద్ ప్రజలకు అండగా యువ నేత జక్కిడి రఘువీరారెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోకి వరద నీరు చేరి మన్సురాబాద్ డివిజన్‌లోని పలు కాలనీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరిస్థితిని తెలుసుకున్న మనసురాబాద్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నేత జక్కిడి రఘువీరారెడ్డి ఆయా కాలనీలో పర్యటించి వారికి ధైర్యాన్ని నూరి పోశారు. ఇళ్లలోకి నీరు చేయడంతో పెద్దలతో పాటుగా పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని, తాత్కాలికంగా వారిని మరో చోటికి పంపించారు, ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలకు కొంత ఆర్థిక సాయం చేయడంతో పాటు, మరికొందరికి నిత్యావసర సరుకులను అందించారు. ఈ సందర్భంగా జక్కిడి రఘువీరారెడ్డి మాట్లాడుతూ తనను మీ కుటుంబ సభ్యుడి గానే భావించాలని అర్ధరాత్రి అయిన ఆపద వస్తే తనను కలుసుకోవడానికి సంకోచించవద్దన్నారు. మీ అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకునేందుకే తాను ప్రజల్లోకి వస్తున్నానన్నారు. కొండంత భరోసా అందించిన జక్కిడి రఘువీరారెడ్డికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రతిభకు ప్రతీకలుగా నిలవాలి విద్యార్థులు

### ఎస్ఐ ప్రణయ్

**షాద్ నగర్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు చదువుతోపాటు



ప్రతిభకు ప్రతీకలుగా నిలవాలని షాద్ నగర్ ఎస్ఐ ప్రణయ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని యూనిక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జిల్లాస్థాయి కుంగ్ ఫు కరాటే టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై ప్రణయ్ హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కుంగ్ ఫు కరాటే ఆత్మరక్షణ తోపాటు శారీరక ధారుఢ్యం, మానసిక ఎదుగుదలకు, సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నేటి ప్రస్తుత పరిస్థితుల్లో ఆత్మరక్షణ కోసం విద్యార్థినులకు కరాటే లాంటివి ఎంతగానో దోహదపడుతాయని వివరించారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణతో క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆయన పేర్కొన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాస్టర్, అహ్మద్ ఖాన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల, చిం తల్‌లోని సెయింట్ జార్జ్ ఆర్థోడాక్స్ చర్చి తన 25వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ జూబ్లీ వేడుకల్లో భాగంగా సమాజ శ్రేయస్సును ప్రోత్సహించే ఉద్దేశంతో ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌తో కలిసి ఉచిత వైద్య, రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి స్థానికుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. సుమారు 150 మందికి పైగా ఈ శిబిరంలో పాల్గొని ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. ఈ శిబిరంలో ఆరోగ్య పరీక్షలైన ఎత్తు, బరువు, బీఎంఐ, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి, హిమోగ్లోబిన్, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్, దంత పరీక్షలు, ఈసీజీ వంటి అనేక రకాల పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అంతేకాకుండా వైద్యులు ఉచిత వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడమే కాకుండా ఉచిత మందులను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి కూడా భారీగా స్పందన లభించింది. అనేకమంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగమ య్యారు. ఈ కార్యక్రమం చర్చి గత 25 సంవత్సరాలుగా సమాజానికి అందిస్తున్న సేవలను, నిబద్ధతను తెలియజేస్తుంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చర్చి కమిటీ సభ్యులు తెలిపారు. ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ సమాజానికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడానికి తమ ప్రయత్నాలను కొనసాగిస్తామని పేర్కొంది. ఈ కార్యక్రమం ద్వార సమాజంలో సమిష్టి స్ఫూర్తిని, ఆరోగ్య సంరక్షణ పట్ల అవగాహనను పెంపొందించేందుకు దోహదపడిందన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు మర్యాదపూర్వకంగా కలిశారు వారు సానుకూలంగా స్పందించారు. వారు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గౌరవనీయులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## కూల్చిన దర్గాను యధా స్థానంలో ఏర్పాటు చేయాలి





- పెద్ద ఎత్తున మైనారిటీల ర్యాలీ, ధర్నా
- పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు
- ధర్నా నిర్వహిస్తున్న మైనార్టీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలింపు

**కొడంగల్ సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** కోడంగల్ పట్టణంలోని కోస్గి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దర్గా, స్మశాన వాటికలను తొలగించడంతో మైనారిటీల మనోభావాలను దెబ్బతీశారని మైనార్టీ నాయకులు ఎస్ఎం. గౌసన్, షాకీర్‌లు అన్నారు, ఆదివారం కోడంగల్‌లోని వినాయక చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున మైనారిటీలు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో ధర్నా నిర్వహించారు, మైనార్టీల ర్యాలీ, ధర్నాతో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మైనార్టీలు వ్యతిరేకం కాదని దర్గాతో పాటు స్మశానవాటికలను తొలగించడం సరైంది కాదన్నారు, తొలగించిన దర్గాను, యధా స్థానంలో ఉండే విధంగా చూడాలన్నారు, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ఆలోచించి యధా స్థానంలో దర్గాను, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, అనంతరం పోలీసులు మైనార్టీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

### శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల బాపూనగర్, గోపినగర్, ప్రశాంతి నగర్ కాలనీలలో స్థానిక వాసులతో కలిసి సీసీ రోడ్డు పనులను,పలు సమస్యలపై పాదయాత్ర చేసి పరిశీలించిన కార్పొరేటర్. అనంతరం బాపునగర్ లో పూర్తయిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. మిగిలిన అంతర్గత సిసి రోడ్లను స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా దసరా నవరాత్రులను దృష్టిలో పెట్టుకొని దుర్గా దేవి ఆలయం వద్ద త్వరితగతిన మిగిలిన డ్రైనేజీ పనులను పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను పూర్తిచేయాలని అధికారులకు ఫోన్లో ఆదేశించారు.సీసీ రోడ్డు వేసేటప్పుడు నాణ్యతగా క్యూరింగ్ చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు మాట్లాడుతూ... డివిజన్ లోని కాలనీల్లో, బస్తీల్లో నెలకొన్న సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తున్నామని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాజీ పడే ప్రసక్తే లేదని అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్, ముక్రమ్, నర్సింహా రెడ్డి, మల్లేష్, మహేష్, ప్రవీణ్, కృష్ణ, శ్రవణ్, సైదులు యాదవ్, ఇర్ఫాన్, ఆంజనేయులు, బిచ్చయ్య, ముంతాజ్ బేగం, అశోక్, శ్రీను, సాయి, శ్రీశైలం, కుమార్,సతీష్, రమేష్,అక్షయ్,ఖలీం, షైక్ రబ్బానీ,షైక్ ముహమ్మద్, నదీమ్ స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి సహితమే శివం - శక్తి రహితమే శవం : తాడేపల్లి హనుమత్ ప్రసాద్

- ఘనంగా ఆర్ఎస్ఎస్ శత జయంతి ఉత్సవాలు ప్రారంభం - ప్రశాంత్ నగర్ బస్తీలో కన్నుల పండువగా విజయదశమి ఉత్సవం






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) ఆవిర్భవించి 100 వసంతాలు పూర్తయిన సందర్భంగా శేరిలింగంపల్లి నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలో శతజయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆదివారం విజయదశమి ఉత్సవం కన్నుల పండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో సాహితీ విద్యాసంస్థల చైర్మన్ డిబి రావు ముఖ్యఅతిథిగా, వనవాసి కళ్యాణాశ్రమం ప్రాంత సహ కోశాధికారి తాడేపల్లి హనుమత్ ప్రసాద్ ముఖ్య వక్త గా వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశం ఎన్నో దాడులను ఎదుర్కొని తట్టుకొని నిలబడగలిగిందని అన్నారు. స్వాతంత్రోద్యమ సమయంలో మనమంతా ఒక్కటిగా కలిసి పోరాటం చేసేలా సమిష్టి భావన పెంపొందించాలనే ఉద్దేశంతో 1925లో డాక్టర్ హెడ్గేవార్ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ఎన్నో ఆటుపోట్లను, పరీక్షలను ఎదుర్కొని ఆర్ఎస్ఎస్ శత వసంతాలను పూర్తి చేసుకున్నదని అన్నారు. ఎక్కడ ప్రకృతి విపత్తులు సంబవించినా మొదట సేవలో నిమగ్నమయ్యేది స్వయం సేవకులేనని అన్నారు. నాటి దివిసీమ ఉప్పెన ఐనా.. నిన్న మొన్నటి కరోనా విపత్కర పరిస్థితులైనా.. సంఘ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో బాధ్యతగా వ్యవహరించారన్నారు. శక్తి సహితమే శివం శివం... శక్తి రహితమే శవం శవం... కాబట్టి అందరూ సంఘటితమై ఉండాలన్నారు. అందుకోసం ఐదు అంశాలపై సూచించారు. 1)కుటుంబ విలువలు కాపాడాలి. 2)స్వదేశీ వస్తువులను వాడాలి. 3)పర్యావరణ పరిరక్షణ. 4)పౌర విధులకు కట్టుబడటం. 5) సామాజిక సమరసత అంటే అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్సవంలో భాగంగా మొదట ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది గణ వేష ధారి స్వయం సేవకులతో పాటు ఆదర్శనగర్ కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారులు కూల్చడం - కబ్జాదారులు కట్టించడం శాశ్వత పరిష్కారం చూపాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 21(ప్రజా జ్యోతి) :** గాజులరామారం రెవెన్యూ డివిజన్ పరిధిలోని సర్వే నెంబర్ 307 నేడు చేపట్టినటువంటి కూల్చివేతలు, గతంలో కూడా జరిగాయని అప్పుడే కఠినమైన చర్యలు తీసుకుని ఉంటే నేడు ప్రజలు మోసపోయే వాళ్ళు కాదని, అధికారులు కేవలం కూల్చివేతలతోనే ఆపకుండా దానికి సహకరించినటువంటి అధికారులు, ప్రభుత్వ సిబ్బంది, కబ్జాదారులను, రాజకీయ నాయకులను కూడా గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే మరోసారి ఆ కబ్జాలు జరగవని నేడు జరిగిన కూల్చివేతల సందర్భంగా ప్రకటనలో పేర్కొన్నారు. కబ్జాదారులకు కూల్చివేతలు నేడు జరుగుతా యని తెలిసి జాగ్రత్త పడటం వల్ల కొన్ని గదులలో అప్పటికప్పుడు ఆ గదిలో ఓనర్లను లేక కొంతమంది ప్రజలను ఉంచారని ఇదంతా ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఈ కూల్చివేతలు కొన్ని సర్వేనెంబర్లోకి పరిమితం కాకుండా గాజులరామారంలోని సర్వే నెంబర్ 326, 329, 342 లలో కూడా పూర్తిగా చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం జరిగిన కూల్చివేతలు పోలిస్తే ఆ కూల్చివేతల నిర్మాణాలు సక్రమమై దాని తర్వాత నిర్మించిన గదులను మాత్రమే నేలమట్టం చేశారని, ఇంత జరిగినా కూడా కబ్జాదారులు కబ్జాలు చేయకుండా మానేస్తారని సిపిఐ గా మాత్రం భావించట్లేదని ముందుగా అక్కడ కరెంటు స్తంభాలు ఏర్పాటు కావడానికి, ఎలక్ట్రిక్ మీటర్లు అమర్చడానికి కారణమైనటువంటి విద్యుత్ అధికారులను, ఇంటి నెంబర్లు కేటాయించిన మున్సిపల్ అధికారులను, ఇన్ని నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసినటువంటి రెవెన్యూ అధికారులను, ఎస్ ఎఫ్ సి అధికారులను ఉద్యోగాల నుండి డిస్మిస్ చేసి వారిపైన అవినీతి నిరోధక శాఖ ద్వారా నివేదికను తెప్పించుకోవాలని, అదేవిధంగా ప్రజల నుండి వసూలు చేసిన డబ్బులను కబ్జాదారుల నుండి వసూలుచేసి ప్రజలకు తిరిగి ఇచ్చి వరిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నామని అన్నారు. నేడు పార్టీ జాతీయ మహాసభలు పంజాబ్ రాజధాని చండీగఢ్ లో ఉన్నందువల్ల బాధితులకు సానుభూతిని తెలియజేస్తూ జాతీయ మహాసభల అనంతరం సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఎలాంటి రాజకీయాలకు తలోగ్గకుండా చర్యలు చెప్పట్టాలని కోరారు.

## భక్తులకు ఇబ్బంది కలగకుండా తాత్కాలికంగా మరమ్మతులు చేయిస్తున్న ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్

- పిట్టల శ్రీశైలం ముదిరాజ్ ఉప్పునూతల యాదయ్య

**మహేశ్వరం, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల జన్నాయిగూడ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే దారిలో నిన్న మొన్న కురిసిన వానకు రోడ్డు పూర్తిగా దెబ్బ తినడం జరిగింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి అమావాస్య పల్లకి సేవ కార్యక్రమం ఉన్నందున దాదాపు 1500 నుంచి 2000 మంది భక్తులు హాజరవుతారు కావున భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తుక్కుగూడ మున్సిపాలిటీ కమిషనర్ తో, ఏఈ తో మాట్లాడి రోడ్డుపైన ఎక్కడ వాటర్ నిలవకుండా మట్టి పోయించి చదును చేయించడం జరిగింది. అడగగానే వెంటనే స్పందించి సిబ్బందిని పంపించి రోడ్డు మరమ్మత్తును చేయించినందుకు





కమిషనర్ కి ,ఏఈ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్, పిట్టల శ్రీశైలం ముదిరాజ్,ఉప్పునూతల యాదయ్య, రాజు, కమిటీ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో మహిళా దారుణ హత్య

- మేనల్లుడే హంతకుడు.!



**తాండూరు సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఓ మహిళా దారుణ హత్యకు గురైన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు పట్టణ పోలీసులు తెలిపిన వివరల ప్రకారం తాండూరు పట్టణం వాల్మీకీనగర్ ప్రాంతానికి చెందిన పిచ్చకుంట్ల పద్మమ్మ (50) మహిళాను స్వంత బంధువే ఆమె పాలిట యముడ య్యాడు స్థానికంగా పందుల పెంపకంతో జీవనోపాధి పొందుతూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఆదివారం రోజు మృతు రాలు పిచ్చకుంట్ల పద్మమ్మ తాండూరు పట్టణంలోని (మల్లప్ప మడిగ)చించోలి చౌరస్తా వద్ద రోడ్డు పక్కన పంది మాంసం విక్రయించేందుకు వచ్చిందని వివరించారు. పంది మాంసం విక్రయిస్తున్న పద్మమ్మ ను గమనించిన ఓ వ్యక్తి పద్మమ్మ వద్దకు వచ్చి అక్కడే ఉన్న కత్తితో ఆమెపై దాడి చేసి పరారయ్యాడు. దీంతో రక్తపు మడుగులో కొన ఊపిరిలో ఉన్న పద్మమ్మను స్థానికులు ఓ ఆటోలో పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని చెప్పారు. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు పద్మమ్మ హత్యకు గల కారణాలపై అరా తీశారు. హత్యకు పాల్పడిన వ్యక్తి అదే వర్గానికి చెందిన వెంకటేష్ గా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డువిస్తరణ భాగంగా డబ్బాలను తొలగింపు





**బషీరాబాద్ సెప్టెంబర్ 21 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో సేవాలాల్ విగ్రహం నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న రేకులు డబ్బాలను తొలగించడంజరిగింది బషీరాబాద్ టు కరణ్ కోట్ 30 కోట్ల నిధులుతోడబుల్ రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయి ఇట్టి రోడ్డు పనులు సేవాలాల్ విగ్రహం నుండి పోచమ్మ గుడివరకు సిసి రోడ్డు పనులకు మార్గమధ్యంలో, పశువుల దవఖాన, టెలిఫోన్ భవనం ముందు, హిటాచితో మట్టిని తొలగించే పనులు ప్రారంభించారు. సేవాలాల్ విగ్రహం నుండి పాత పోలీస్ స్టేషన్ వరకు రోడ్డు వెడల్పుకు ఇరువైపులా ఉన్న రేకులడబ్బాలను ఆదివారంరోజు డాబ్బల యజమానులు కొలతలు చూసుకొని వాటిని తొలగించడం జరిగింది. వర్షాకాలం ఉన్నది కాబట్టి ఆ మట్టి తీసిన ప్రాంతంలో వాహనాలు నిత్యం తిరిగే ప్రజలు తిరగాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఇట్టి పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని స్థానికులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి రైతు పొలానికి వచ్చే కొత్త వ్యవసాయ డ్రోన్





**యాలాల్, సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** యాలాల్ మండల పరిధిలోని బెన్నూరు గ్రామంలో డ్రోన్ ద్వారా వరి పొలానికి మందు పిచికారి విధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా బెన్నూర్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి అనే రైతు సుమారుగా నాలు గున్నర లక్షల రూపాయలు వెచ్చించి డ్రోన్ ను కొనుగోలు చేయడం జరిగింది అని తెలిపారు దీంతో వరి పత్తి కంది మినుము పెసర మొక్కజొన్న వంటి పంటలు కూడా మందును పిచికారి చేయవచ్చని తెలిపారు ఒక్కరోజు సుమారుగా 30 ఎకరాల నుండి 40 ఎకరాల వరకు డ్రోన్ ద్వారా మందు పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు పంటకు పూర్తిస్థాయిలో మందు పిచికారి చేసేందుకు ఉపయోగపడుతుందని అన్నారు,తక్కువ సమయంలో పెద్ద ప్రాంతంలో మందు పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు మనుషులు చేసే పని రోజులు పడితే అది గంటల్లోనే పూర్తి చేస్తుందని అన్నారు ఇప్పటివరకు 200 ఎకరాలకు పైగా పంటలకు మందుల పిచికారిని చేయడం జరిగిందని అన్నారు డోను వినియోగించడానికి మూడు రోజులు ట్రైనింగ్ తీసుకోవడం జరిగిందని తెలిపారు వ్యవసాయ రంగంలో ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి పంటలో ఉత్పత్తిని పెంచుకోవచ్చు అని అన్నారు.

## కంపు కొడుతున్న శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ -1

- ముక్కు మూసుకొని రాకపోకలు కొనసాగిస్తున్న కాలనీవాసులు





**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ కుంట్లూరు రోడ్డులోని మదర్ డైరీ సమీపంలో గల శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 1 లో డ్రైనేజీ పొంగిపొర్లి మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ తీవ్రదుర్గంధం వెదజల్లుతోంది. ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే కాలనీవాసులు దుర్వాసన భరించలేక ముక్కు మూసుకొని వెళుతున్నారు. బతుకమ్మ పండుగ వేళ మహిళలు కష్టపడి ఇంటి ముందు కల్లాపి చల్లుకొని అందంగా ముగ్గులు వేసుకుంటే డ్రైనేజీ నుండి వచ్చే మురుగునీరు ముగ్గుల పై నుండి పారుతూ వెళ్లడంతో పండగ వేళ తమ కష్టం మొత్తం వృధా అవుతుందంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని మహిళలు కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ సూర్య దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల టౌన్, సెప్టెంబర్21, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో2025సెప్టెంబర్ 21 ఆదివారం (భానువాసరే ) భాద్రపద మాసం శుక్ల పక్షం అమావాస్య పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు .సూర్య భగవానుని విశిష్టత ను ఆలయ అర్చకులు నరేష్ వివరిస్తూఆదివారం సూర్య



భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఆదివారం రోజున సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం అని అన్నారు.అమావాస్యపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు ఈ కార్యక్రమములో ఫౌండర్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజెందర్, భారతాల రాజసాగర్, కోటగిరి శ్రీనివాస్,రాజేష్,సత్యనారాయణ – మాధవి, సత్య నారయణ, సురేష్, సుజాత, చైతన్య, భవాని, నిర్మల, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

జగిత్యాల టౌన్, సెప్టెంబర్21, ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణములో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలంగాణ ఉద్యమ కారుడు, రాజకీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, నైజాం వ్యతిరేక పోరాట యోధుడు, చేనేత ఉద్యమకారుడు, బీసీల కోసం విశేష కృషి చేసిన వ్యక్తి, ఉద్యమ శిఖరం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అనికొనియాడారు.



తెలంగాణ కోసం మూడు దశల ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రముఖపాత్రపోషించారని, తెలంగాణ ఉద్యమ పితామహుడు కొండ లక్ష్మణ్



బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, ఉపాధ్యక్షులు భోగ రాజ్ కుమార్ పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు నాయకులు తదితరులు ఉన్నారు.

## జగిత్యాల్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ కి జనఘణ మన సభ్యులచే సన్మానం

జగిత్యాల టౌన్, సెప్టెంబర్21, ప్రజాజ్యోతి.

జగిత్యాల్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ లో ఏఎస్ఐగా బాధ్యతలు నిర్వర్తిస్తూ అనేక సామాజిక, ఆర్థిక సేవలు చేస్తూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరుచుకున్న రాజేశుని శ్రీనివాస్ కి భారత ప్రభుత్వం 2025 ఆగస్టు 15వ తేదీన ఇండియన్ పోలీస్ మెడల్ అవార్డును ప్రకటన చేసిన సందర్భంగా జగిత్యాల ప్రజలకు ఎంతో గర్వకారణం దీనిని జనవరి 26 వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేస్తారు అని జగిత్యాల జనఘణమణ సభ్యులు తెలిపారు గత ఎనిమిది సంవత్సరాలుగా జగిత్యాలలో ప్రతిరోజూ




నిర్వహించబడుతున్న నిత్య జాతీయ గీతం నిత్య జనగణమన కార్యక్రమంలో ఫౌండర్ సభ్యులుగా కొనసాగుతూ దేశభక్తిని చాటుతున్న ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ ని నిత్య జనగణమన బృందం సభ్యులు ఘనంగా సన్మానించారు.

## నారాయణపూర్ లో వృద్ధుడు ఉరి వేసుకుని ఆత్మహత్య

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్ గ్రామంలో రాయ కంటి రాజయ్య(56)సంవత్సరాల వృద్ధుడు అతిగా మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులతో శనివారం అర్ధరాత్రి తన గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నారని భార్య శోభారాణి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై మోతిరామ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .



# మహాలయ అమావాస్య పితృఋణానికి ప్రతీక ధర్మబోధకు పునాది

గొల్లపల్లి సెప్టెంబర్ 21,ప్రజా జ్యోతి

భారతీయ సనాతన సంప్రదాయంలో మహాలయ అమావాస్య ఒక మహత్తర ఆధ్యాత్మిక దినమని ఇది పితృదేవతలకు అర్పించే శ్రద్ధా ఘడియ అని అనంతుల భూమయ్య మా ప్రతినిధితో మాట్లాడుతూ తెలిపారు. ఆశ్వయుజ మాసానికి ముందు పక్షం పితృపక్షంగా పరిగణించబడుతుందని ఆ పక్షం చివరి రోజు మహాలయ అమావాస్యగా వస్తుందని ఆయన వివరించారు. ఈ రోజు పితృదేవతలకు తర్పణం పిండప్రదానం శ్రద్ధకార్యాలు చేయడం వలన పూర్వీకులు సంతృప్తి చెంది సంతానానికి సుభిక్షం కలుగుతుందని భూమయ్య గారు స్పష్టం చేశారు.
సనాతన ధర్మంలో ప్రతి మనిషి జీవితాన్ని నడిపించే మూడు ఋణాలు ఉంటాయని శాస్త్రాలు చెబుతున్నాయి దేవఋణం ఋషిఋణం పితృఋణం. వీటిలో పితృఋణం అనేది మనకు పుట్టుకతోనే బద్ధమైనది. తల్లిదండ్రులు మన శరీరాన్ని ప్రసాదించారు వంశపారంపర్యాన్ని ఇచ్చారు జీవనాధారాన్ని అందించారు. వారిని స్మరించకపోతే మన జీవితం అసంపూర్ణమని వేదాలు చెబుతున్నాయి. మహాలయ అమావాస్య రోజున పితృకార్యాలు చేయడం ద్వారా ఆత్మశాంతి కలుగుతుంది పితృదేవతలు ప్రసన్నమై సంతానానికి ఆయురారోగ్యాలు ఐశ్వర్యం కలిగిస్తారని ఆయన చెప్పారు.
భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుని ఉద్దేశించి



చెప్పిన మాటలను ఉదహరించిన భూమయ్య గారు పితృదేవతలను దేవతలను ఋషులను స్మరించి యజ్ఞాలు చేసే వాడు సర్వధర్మపరుడు అవుతాడు అనే గీతా వాక్యాన్ని గుర్తు చేశారు. అర్జునుడు యుద్ధరంగంలో విసిగిపోయినప్పుడు శ్రీకృష్ణుడు నీ కర్తవ్యాన్ని నిర్వర్తించడం నీ ధర్మం నీ పితృఋణం తీర్చడం నీ బాధ్యత అని ఉపదేశించాడని ఆయన వివరించారు.
ఉదయం పవిత్ర స్నానం చేసి గంగాజలం తులసి పంచగవ్యంతో శరీరాన్ని పవిత్రం చేసుకోవాలి. అనంతరం నువ్వులు అక్షతలు నీటితో తర్పణం చేసి తతస్తు పితృభ్యో నమః అని స్మరించడం శ్రేయస్కరం. పిండప్రదానం చేసి గోవులకు కాకులకు కుక్కలకు అన్నం పెట్టడం పేదలకు భోజనం పెట్టడం వలన పితృదేవతలు తృప్తి చెందుతారని ఆయన అన్నారు. ధాన్యం వస్త్రం దీపం పంచపాత్ర దానం ఈ రోజున విశేష ఫలితాన్నిస్తుందని ఆయన సూచించారు.
అయితే పితృఋణం తీర్చడం ఒకే రోజు చేసే కర్తవ్యం కాదు. ప్రతిరోజూ చిన్నచిన్న ఆచారాలను ఆచరించడం ద్వారా మనం పూర్వీకుల పట్ల శ్రద్ధ చూపవచ్చని భూమయ్య గారు వివరించారు. ఉదయాన్నే గంగాజలం చల్లి పూర్వీకులను స్మరించడం తల్లిదండ్రులను గౌరవించడం కాకులకు అన్నముక్క పెట్టడం ఇవే నిజమైన శ్రద్ధ అని అన్నారు. అలాగే వృద్ధాశ్రమాలు అనాథాశ్రమాల్లో అన్నదానం చేయడం పితృదేవతలకు సమానమైన పూజ అని ఆయన స్పష్టం చేశారు.
నేటి యువతకు ఈ అమావాస్య ఒక గొప్ప బోధన అని ఆయన వివరించారు. పూర్వీకులను గౌరవించడం కేవలం ఆచారపరమైన కర్తవ్యమే కాదు అది ప్రతి యువకుడి జీవన విధానంగా మారాలని ఆయన అన్నారు. పెద్దలను గౌరవించడం తల్లిదండ్రుల ఆజ్ఞను పాటించడం వారి ఆశయాలను నెరవేర్చడం ఇవన్నీ పితృసేవలో భాగమని భూమయ్య గారు స్పష్టం చేశారు. మనకు లభిస్తున్న విద్య సంపద జ్ఞానం అన్నీ మన పూర్వీకుల త్యాగాల వలననే అని ఆయన నొక్కి చెప్పారు.
చివరగా అనంతుల భూమయ్య అన్నారు మహాలయ అమావాస్య మనకు ఇచ్చే సందేశం చాలా లోతైనది. పితృదేవతలను గౌరవించు వంశపారంపర్యాన్ని మర్చిపోకు నీ జీవితాన్ని ధర్మమార్గంలో నడిపించు. భగవద్గీత చెప్పినట్లుగా కర్తవ్యాన్ని నిర్వర్తించడం ద్వారా నీ ఆత్మను నీ వంశపారంపర్యాన్ని రక్షించు. ఇవాళ పితృపక్షం ముగిసే చివరి రోజు కావడంతో ప్రతి ఒక్కరూ తమ తమ సామర్థ్యానుసారం శ్రద్ధకార్యాలు చేసి పూర్వీకులను స్మరించడం ద్వారా పితృఋణం తీర్చుకోవడానికి ఇదే సమయం. ఇది కేవలం కర్మకాండం కాదు మన వంశపారంపర్యాన్ని గుర్తు చేసుకుని ధర్మబోధను హృదయంలో నిలుపుకోవడానికి ఒక మహత్తర అవకాశం. ఇలా చేస్తే పితృదేవతలు సంతోషిస్తారు సనాతన ధర్మం నిలిచి ఉంటుంది సమాజం నైతికతతో నిండుతుంది.

# శభాష్ ఉప సర్పంచ్ సంపత్ రావు

కరీంనగర్ రూరల్,సెప్టెంబర్ 21,ప్రజాజ్యోతి:

రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో గెలిచేందుకు ఏవేవో చెబుతారు.అవి చేస్తాం ఇవి చేస్తాం అని హామీ ఇస్తారు.గెలిచి కుర్చీ ఎక్కాక హామీ గురించి అడిగితే సాకులు చెబుతారు.ఇదీ రాజకీయ నాయకులపై ప్రజలకున్న నిశ్చితాభిప్రాయం.చాలా మంది హామీలను విస్మరిస్తారు.కానీ 'నూటికో కోటికో ఒక్కరు' అన్నట్లుగా కొందరు మాటమీద నిలబడతారు.ఆరు నూరైనా చెప్పిన పని చేస్తారు. ఆ కోవలోని వ్యక్తి దుర్శేడ్ మాజీ ఉపసర్పంచ్ సంపత్ రావు,బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఈయన ఎన్నికల సమయంలో తాను గెలిస్తే ఊరి ప్రజలను తన కుటుంబంగా భావిస్తూ ఎల్లవేళలా వారి వెంట ఉంటానని వారికి కావాల్సిన సకల సదుపాయాలు కల్పిస్తానని ఆ ఊరి ప్రజలకు హామీ ఇచ్చారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో లేక పోయినా గ్రామస్థులకు ఇచ్చిన మాట ప్రకారం ఉప సర్పంచ్ సంపత్ రావు ప్రజల పక్షాన ఉన్నాడు,ఆదివారం నుండి ప్రారంభమయ్యే చిన్న బతుకమ్మ వేడుకలకు తమ దుర్శేడు డివిజన్ లో ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ కు తన వ్యక్తిగతంగా కలసి బతుకమ్మ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించినప్పటికీ నగరపాలక సంస్థ పట్టించుకోకపోవడం



వినతి పత్రం అందజేసిన పట్టించుకోకపోవడంతో సంపత్ రావు తన సొంత ఖర్చులతో బతుకమ్మ ఆట స్థలంలో ఏర్పాట్లను చేయించాడు,దీంతో గ్రామ ప్రజలు సంపత్ రావును అభినందించారు, ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితమే మున్సిపల్ కమిషనర్ కు బాధాకరమన్నారు.అలాగే గ్రామంలో చెత్త తరలించడానికి సంబంధించిన ట్రాక్టర్ గత నాలుగు ఐదు రోజుల నుండి రావడంలేదని అన్నారు,ఇప్పటికైనా అధికారులు స్పందించి తొమ్మిది రోజులపాటు కొనసాగే ఈ వేడుకలకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలన్నారు,

# బొప్పాపూర్ పురాతన శివ కేశవాలయ 22 23 24 తేదీలలో పున ప్రతిష్ట వేడుకలు

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో పురాతన600 సంవత్సరం చోళ, కాకతీయుల కాలం నాటి శివ కేశవ స్వామి వారితోపాటు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో సంతాన నాగేంద్ర స్వామి ,నవగ్రహ సహిత



,గరుడ స్తంభం, కుంభాభిషేకం ,స్వామివారి కళ్యాణం, ప్రాణ ప్రతిష్ట, గుడి పునర్నిర్మాణ ఉత్సవాలు ఘనంగా నేటి నుంచి 22, 23 , 24వ తేదీలలో నిర్వహించినట్లు ఆలయ పూజారులు కొండపాక శ్రీనివాసు పంతులు ఆచార్యులు రాచర్ల విశ్వనాథ్ శర్మ ,శ్రీనివాస్ శర్మ ,గ్రామస్తులు తెలిపారు .బొప్పాపూర్ గ్రామస్తుల విరాళాలు సేకరించి గుడిని పునర్వైభవాన్ని కొత్త హంగులతో తీర్చిదిద్ది పునర్ ప్రతిష్ట కార్యక్రమం కేశవ స్వామి భక్తి బృందం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

## రేణుకఎల్లమ్మ గుడి నిర్మాణ కమిటీ అధ్యక్షుడిగా ఆకుల రమేష్ గౌడ్

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండలం లోని రాచర్ల గొల్లపల్లిగ్రామంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా ఆకుల రమేష్ గౌడ్ ను



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రమేష్ గౌడ్ తో పాటు 11 మంది సభ్యులను నిర్మాణ కమిటీలో సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గౌడ సంఘ సభ్యుల సహకారంతోగుడి నిర్మాణం తొందరలో పూర్తి చేస్తాను అన్నారు ఈ కార్యక్రమంలో ఆకుల నాగభూషణం గౌడ్, కొండ రమేష్ గౌడ్, పందిర్ల నారాయణ గౌడ్ ,గణపతి గౌడ్ , కొండ దేవా గౌడ్, పందిర్ల రవి కాంతి గౌడ్ ,కొండ పర్ష గౌడ్, స్వామి గౌడ్, నరసింహులు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్ష ప్రచార సమితి వారిచే అన్నదాన కార్యక్రమం

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 21( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాణాంగంలో అఖిలభారత దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో పితృ అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఆదివారం రోజున భక్తులు చింతల రాజు స్రవంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అల్మాస్పూర్ కు చెందిన గురుస్వామి శ్రీనివాస్ హాజరయ్యారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి మండల అధ్యక్షులు చకిలం మధు, ఉపాధ్యక్షులు శ్రీ రామోజీ భాస్కర్, కన్వీనర్ శ్రీ రామోజీ శేఖర్ ,ప్రధాన కార్యదర్శి రామోజీ



దేవరాజ్ ,క్యాషియర్ గుర్రాల చంద్రమోహన్ రెడ్డి, కోలాబాపురెడ్డి ,అచ్చా రవి ,దోస శీను, అల్లాడి ఆంజనేయులు ,సతీష్ ,మణికంఠ ,తదితరులు పాల్గొన్నారు.ఖ

# దసరా పండక్కి ఊరెళితే జాగ్రత్తలు తీసుకోండి

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి )

దసరా పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు,బంధువుల ఇండ్లకి,విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల,కాలనీ,అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,తగిన ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీతెలిపారు. దసరా పండుగ సందర్భంగా చోరీల నియంత్రణకు గ్రామాల్లో,పట్టణాల్లో ముమ్మర పెట్రోలింగ్ చేయడం జరుగుతుందని,దీనికి అనుగుణంగా జిల్లా ప్రజలు పోలీస్ వారి సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ కింది సూచనలు చేశారు సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిదన్నారు
తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వండి.వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.
ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలే తప్ప,పక్కింటి వారికి తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దు.
మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లోకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళుతున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి
మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి.ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి.అని తెలిపారు ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి.
ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి.ఇంటి ముందు చెత్త చెదారం,న్యూస్ పేపర్స్,



పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నదని మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్పీ తెలిపారు..

## దేశాయిపేట గ్రామం ఘనంగా బతుకమ్మ సంబరాలు.

గంభీరావుపేట్ సెప్టెంబర్ 21 (ప్రజాజ్యోతి)

గంభరాపేట మండలం దేశ పేట గ్రామంలో ఆదివారం బొడ్డెమ్మతో బతుకమ్మ సంబరాలు ఆరంభం అయ్యాయి బీసీ



సంఘ సభ్యులు అందరూ కలసి బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు కుటుంబ సభ్యులు ఆడపడుచులు ఒక రకమైన చీరాలు కట్టుకొని సంబరాలు జరుపుకున్నారు

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

రఘునాథపాలెం మండలం ప్రజా జ్యోతి

రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులకు



ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను ఆదివారం కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు పంపిణీ చేశారు. మల్లెల సీతారాములు 22500,రూపాయలు,చెరుకూరి రాజేశ్వరి,15000 రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచేందుకు సీఎం సహాయనిధి అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు ,ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## నేలకొండపల్లి: ఇసుక ట్రాక్టర్ బోల్తా: డ్రైవర్ మృతి..

నేలకొండపల్లి: సెప్టెంబర్. 21.( ప్రజా జ్యోతి ).

నేలకొండపల్లి మండలం బుద్ధారం గ్రామ సమీపంలో అనంతగిరి మండలం కొత్తగూడెం గ్రామము కు చెందిన,తేజావత్ శారద ట్రాక్టర్.ఆదివారం తెల్లారి జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్



డ్రైవర్,భూక్య పసురాయ.17.స%శీ%:లు మృతి చెందాడు.ఇసుకతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడటంతో డ్రైవర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి మృత ద్రేహాన్ని,పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మూడవ ప్లాట్ ఫారం పై గుర్తు తెలియని మృతదేహం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఆదివారం మధ్యాహ్నం సుమారు 01:00 నిముషాలకు ఒక గుర్తు



తెలియని మగ మనిషి మృతదేహం ఖమ్మం రైల్వేస్టేషన్ మూడవ ప్లాట్ ఫారం సైకిల్ స్టాండ్ వద్ద వెల్లికిలగా పడి వున్నాడు.అతని వయసు సుమారు 70-75 సం. ల మధ్య ఉండవచ్చు. ఎత్తు, సుమారు 5.11 అడుగులు,చామన ఛాయా రంగు కలిగి,తెలుపు రంగు గళ్ళ ఫుల్ హ్యాండ్ షర్ట్ మరియు తెలుపు రంగు లుంగీ ధరించి వున్నాడు.షర్ట్ పై ఎం ఆర్ టైలర్స్, ప్రకాష్ నగర్ అని ఉ ంది. అట్టి మృత దేహన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్ర పరిచటం జరిగినది. దీని గురించి ఎవరికి -ఎలాంటి సమాచారము తెలిసినా ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు తెలియ చేయగలరు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయండి మట్టా దయానంద్

సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)

రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆదివారం నిర్మాణంలో ఉన్న సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయం, అధికారుల క్వార్టర్స్, సింగరేణి కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో ఉండగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ నిర్మాణ పనులలో వేగవంతం చేయాలని, జిఎం ఆఫీస్ కార్యాలయం త్వరలో ప్రారంభం ఏర్పాటు చేయాలని, కిష్టారం బీసీ కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి అయితే ప్రజలకు ఎంతగానో ఉ పయోగపడుతుందని, నిర్మాణ పనులను పరిశీలించి,పలు సూచనలు సలహాలు వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఓలు ప్రహ్లాద, నరసింహారావు, సింగరేణి సివిల్ సప్లై అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, నరుకుల్ల అప్పారావు, రవి, ఎన్.టి.ఆర్, ఐ ఎన్ టి యు సి నాయకులు తీగల క్రాంతి కుమార్,కోటి,మురళి,నరేంద్ర,రఫీ, నగేష్,రామచందర్ రావు, కాంగ్రెస్ నాయకులు, సింగరేణి అధికారులు ఉన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో రూ.41 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు అందజేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, తదితరులు

### ఎంపీ రామ సహాయానికి కృతజ్ఞతలు తెలిపిన ఉభయ జిల్లాల లబ్ధిదారులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఖమ్మం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు సంబంధించి 97 మంది లబ్ధిదారులకు రూ. 41 లక్షలు మంజూరయ్యాయి. కాగా లబ్ధిదారులకు ఖమ్మం గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి,రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ చెక్కులు అందజేశారు.ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవతోనే పేదలకు లబ్ధి ఈ సందర్భంగా పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి,మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్




తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంపీ రఘురాం రెడ్డి ప్రత్యేక చొరవ చూపి.. అర్హులైన పేదలందరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి చేకూరుస్తున్నారని అన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్సలు పొందిన పేదలను ఆదుకునేందుకు వేగంగా ఆర్థిక తోడ్పాటు అందేలా చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు పొందిన లబ్ధిదారులు ఎంపీ రఘురాం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రఘునాథపాలెం మండలాధ్యక్షులు బాలాజీ నాయక్,ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్,మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు, టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఉ ప్పునూతల నాగేశ్వరరావు, నాయకులు ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, డివిజన్ అధ్యక్షులు అర్వపల్లి శివ, బోడా శ్రావణ్, కాంపాటి వెంకన్న, మైనార్టీ నాయకులు గౌస్, ఐఎన్ టీయూసీ నాయకులు విప్లవ కుమార్,గురుమూర్తి, కరాటే వేణు,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి బిడ్డకు ఎంబీబీఎస్ సీటు

### : అభినందిస్తున్న శ్రీ వశిష్ట జూనియర్ కాలేజ్ మియాపూర్ యాజమాన్యం

### : ఆనందంలో తండ్రి బూరుగడ్డ సత్యనారాయణ

పినపాక, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మద్దెల గూడెం గ్రామానికి చెందిన పేదింటి బిడ్డకు నీట్ 2025 ఎంట్రెన్స్ ఎగ్జామ్ లో ప్రభుత్వ వైద్య కళాశాల వికారాబాద్ లో ఫ్రీ ఎంబీబీఎస్ సీటును సాధించాడు, వివరాలకు వెళితే పినపాక మండలం మద్దెల గూడెం గ్రామానికి చెందిన బూరుగడ్డ సత్యనారాయణ కుమారుడు బూరుగడ్డ జగదీష్ 2025 మెడికల్ ఎంట్రన్స్ లో కేటగిరి 208 ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి వికారాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటును సాధించాడు. తన తండ్రి ఒక సాధారణ వ్యవసాయ కూలీ చిన్న చిన్న వ్యవసాయ పనులు చేస్తూ, కొడుకుని ఎంబిబిఎస్ డాక్టర్ చేయాలనే తన తండ్రి కలను నిజం చేస్తూ బూరుగడ్డ జగదీష్ మెడికల్ సీట్ సాధించి తన తండ్రికి మెడికల్ సీటు రూపంలో గిఫ్ట్ ఇచ్చి వారి కుటుంబంలో ఆనందాన్ని నింపాడు. చిన్నప్పటి నుంచి ప్రభుత్వ, చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలలో విద్యను అభ్యసించిన బూరుగడ్డ జగదీష్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5వ తరగతి వరకు, తర్వాత చిన్నచిన్న ప్రైవేటు పాఠశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యాభ్యాసాన్ని కొనసాగించారు, అనంతరం శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్లో నీట్ ఎంట్రెన్స్ కోచింగ్ తీసుకొని, ప్రభుత్వ మెడికల్ కళాశాల వికారాబాద్ లో ఫ్రీ వైద్య సీటును



సాధించి, ప్రతిభ ఉండాలే కానీ పేదరికం లో చదివిన విద్యార్థులు తక్కువేం కాదంటూ జగదీష్ నిరూపించాడు, కుటుంబం పేదరికంలో ఉన్నప్పటికీని మొక్కవోని దీక్షతో పట్టుదలతో తండ్రి కలను సహకారం చేస్తూ, వైద్య (ఎమ్ బి బి యస్ ) సీట్ సాధించటం ఆ కుటుంబం సంతోషించే విషయం, నీట్ 2025 ఎంట్రెన్స్ క్వాలీఫై అయ్యి ఎమ్ బి బి యస్ సీటు సాధించిన భూరుగడ్డ జగదీశ్ కుటుంబ సభ్యుల తోపాటు స్నేహితులు, వారి బంధువులు మరియు శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్ యాజమాన్యం చైర్మన్ ప్రమీల రాణి, జనరల్ మేనేజర్ వంశీ చందు, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఉపేందర్, ప్రిన్సిపాల్ నవీంద్ర అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బూరుగడ్డ జగదీశ్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో కష్టపడి ఇష్టంతో చదివితేనే ఏదైనా సాధించగలమని దీని అంతటికీ శ్రీ వశిష్ట జూనియర్ కాలేజీ మియాపూర్ యాజమాన్యం అందించిన కోచింగే కారణం అని తెలిపారు.

## బచ్చా కార్తీక్ చేయుతగా ఆర్యవైశ్య సంఘం.

### విద్యుత్ షాక్ గురైన వ్యక్తికి 15వేలుఆర్థిక సహాయం

సత్తుపల్లి సెప్టెంబర్21(ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన బచ్చా కార్తీక్ గత రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్ గురి అవటంతో, సీరియస్ గా ఉ



ండటంతో హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద, తండ్రి లేకపోవడంతో ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రూ..15వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చికిత్స అందించుటకు డబ్బులు సరిపోయినంత లేనందున,ఎవరైనా దాతలు సహాయ,సహకారాలు అందించాలని కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు. సహాయం అందించవలసిన వారు ఈ నెంబర్ కు96761 84849 అందించవలసినదిగా కోరుతున్నారు. సహాయం చేసిన వారిలో వంకదారు వాసు,వందనపు వెంకటేశ్వరరావు,వంకాయల వరప్రసాద్,రాచమల్ల రాము, రాచమల్ల నాగేంద్రరావు, రాచమల్ల రవికుమార్, రాచమల్ల నారాయణరావు, సమమంతుల పెద్ద బసవరావు,సమయంతుల సత్యనారాయణ,సమయం తల శ్రీనివాసరావు ,సుగ్గల బాబు,ముత్త సురేష్ తదితరులు ఉన్నారు.

## దసరా కైనా" రోడ్డు "దశ మారేనా..

### బతుకమ్మ తీసుకొచ్చే మహిళలకు ఇబ్బంది తప్పవా..

### కొత్తగూడెంలో గుంటలమయమైన ప్రధాన రోడ్డు

### తాత్కాలికంగా అయినా రోడ్డు మరమ్మతులు జరుగునహెూ

కొత్తగూడెం, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):

కొత్తగూడెంలో ఉన్నహెూధాన రహదారి గుంటల మయమై ప్రమాదకరంగా ఉన్నది. రామవరం బ్రిడ్జి పరిస్థితి అలాగే ఉండగా, మొరేడుహెూబ్రిడ్జిపై కూడా రోడ్డు అద్వానంగా పెద్ద గుంటలహెూయమై



ఉన్నాయి. మెయిన్ రోడ్డుపై అలాగే రోడ్లు ఉన్నాయి , బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు ప్రధానంగా ఉన్న మొరేడువాగు వద్ద బతుకమ్మలను సాగనపడానికి కొత్తగూడెం చుట్టుపక్కల నుంచి మహిళలు భారీ సంఖ్యలో బతుకమ్మలతో అక్కడికి చేరుకుంటారు. రోడ్డు పరిస్థితి ఇలా ఉండటంతో ఏదైనా రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. దసరా కైనా రోడ్ల దశమారెనో వేచి చూడాలి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే,హెూంబంధితహెూధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## దశ దిన కర్మలకు బియ్యం వితరణ.

పినపాక, సెప్టెంబర్ 21(ప్రజాజ్యోతి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం గడ్డంపల్లి గ్రామంలో రెడ్డి మల్ల సావిత్రి (72) గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణం తో మరణించగా ఆ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయం గా దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంపెల్లి నగేష్, మార్త మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన ఆశ్రమ పాఠశాల కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి.

పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి:

రాష్ట్రవ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు,హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్,దినసరి కార్మికులు 11 రోజులుగా సమ్మె చేస్తున్నా, ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ఇప్పటికీ స్పందించకపోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గూగులోత్ బద్రు నాయక్ తెలిపారు.కార్మికులు చేస్తున్న డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని,కనీస వేతన చట్టం అమలు చేయకపోగా ప్రస్తుతం ఇస్తున్న వేతనాలను కూడా తగ్గించి శ్రమ దోపిడీకి పాల్పడటం అమానవీయమని ఆయన విమర్శించారు.కాంట్రాక్ట్,దినసరి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ,సమ్మె చేస్తున్న కార్మికులకు సేవాలాల్ సేన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది.ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలని,లేకపోతే జిల్లాలోని ఆశ్రమ పాఠశాలల్లో జరుగుతున్న శిబిరాలను సమీకరించి ఆందోళన మరింత ఉధృతం చేస్తామని బద్రు నాయక్ హెచ్చరించారు.అధికార పార్టీకి చెందిన గిరిజన ఎమ్మెల్యేలు కూడా వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## పాత్రికేయుడికి పరామర్శ...

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 21 (ప్రజా జ్యోతి):

బూర్గంపహాడ్ మండల నమస్తే తెలంగాణ పత్రిక విలేకరి మందపాటి వెంకటరెడ్డిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాపర్ కాగితపు వెంకటేశ్వర్లు ఆదివారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా కుడికాలు(పోలియో) తొడ వద్ద ఎముక విరిగింది. శస్త్ర చికిత్స అనంతరం సారపాకలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా తోటి విలేకరులతో కలిసి పరామర్శించారు.కుటుంబ పరిస్థితి అంతంత మాత్రమే ఉ ండడంతో ఈ రోడ్డు ప్రమాదం కుటుంబాన్ని మరింత కుంగ తీసింది. అనంతరం వెంకటరెడ్డి కుటుంబానికి జిల్లాలోని



కొత్తగూడెం, అశ్వారావుపేట, భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజకవర్గంలోని మండల నమస్తే తెలంగాణ విలేకరుల నుంచి కొంత మొత్తం(రూ. 15వేలు ) సేకరించి ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విలేకరులు వీరు నాయక్, బందారి మహేష్ పాల్గొన్నారు.

## అలరించిన ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం సంగీత లహరి

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 21, ప్రజా జ్యోతి: పట్టణంలోని గుప్తా కన్వెన్షన్ హాల్లో గాన గాంధర్వుడు ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం జ్ఞాపకార్థం నటరాజ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సంగీత లహరి కార్యక్రమం వీక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ ప్రత్యేక కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తి భీమపాక నగేష్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన



కార్యక్రమంలో జస్టిస్ భీమపాక నగేష్ మాట్లాడుతూ, తన పాటలతో తెలుగువారిని ప్రపంచస్థాయిలో గుర్తింపజేసిన ఎస్.పి బాలసుబ్రహ్మణ్యం సంగీతాన్ని స్మరించుకోవడం, నేను పుట్టిన భద్రాచలంలో ఇంత మంచి కార్యక్రమం జరగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు యువ కళాకారుల కీర్తిని పెంచడానికి వేదిక అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుప్తా కన్వెన్షన్ హాల్ అధినేత కటుకూరి ప్రభాకర్ గుప్తా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, పౌల్ రాజ్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వరలక్ష్మి, వ్యాపారవేత్త దొడ్డిపట్ల సత్యలింగం, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం..

వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. బాలాపూర్‌లో 9.1 సెం.మీ, ఇబ్రహీంపట్నంలో 9 సెం.మీ, హయత్‌నగర్‌లో 8.5 సెం.మీ, అబ్దుల్లాపూర్‌మెట్‌లో 7.6 సెం.మీ, మహేశ్వరంలో 7.5 సెం.మీ వర్షపాతం నమోదైంది. ఈ కుండపోత వర్షం కారణంగా అనేక ప్రధాన రహదారులపై నీరు నిల్వ ఉండి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి.హఠాత్తుగా కురిసిన వర్షంతో జీహెచ్‌ఎంసీ, హైడ్రా సిబ్బంది అప్రమత్తమై నీటి పారుదల పనుల్లో నిమగ్నమయ్యారు. వర్షం కారణంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా



అంతరాయం కలిగింది. అయినా వర్షం ఉత్సాహాన్ని తగ్గించలేకపోయింది. బతుకమ్మ పండుగ సందడి నగరంలో కొనసాగింది. కుండపోత వాన పడుతున్నప్పటికీ మహిళలు బతుకమ్మలు ఆడుతూ పండుగ ఉత్సాహాన్ని కొనసాగించారు. జోరు వానలోనూ "తగ్గేదే లేదంటూ బతుకమ్మలు ఆడిన మహిళల ఉత్సాహం చూసి అక్కడున్నవారు ఆశ్చర్యపోయారు. ఎస్సార్ నగర్, అమీర్‌పేట్, బోరబండ, ఖైరతాబాద్, ఎర్రగడ్డ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ, పంజాగుట్ట, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లక్డీకపూల్, లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ, సుచిత్ర, కొంపల్లి, గండిమైసమ్మ, దుండిగల్, గుండ్లపోచంపల్లి, మల్లంపేట్, బహుదూర్‌పల్లి, సూరారం, జీడిమెట్ల, చింతల్, షాపూర్‌నగర్, గాజులరామారం, బాలానగర్, జగద్గిరిగుట్ట, కూకట్‌పల్లి, హైదర్‌నగర్, జేఎన్టీయూ, ప్రగతినగర్, బాచుపల్లి, కేపీహెచ్‌బీ, ఆల్విన్ తదితర కాలనీ ప్రాంతాల్లో భారీగా కురుస్తోంది. దిల్‌సుఖ్‌నగర్, సైదాబాద్, చంపాపేట, రామంతాపూర్, ఉప్పల్, బోడుప్పల్, మేడిపల్లి, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం, బేగంపేట్, ప్యాట్నీ, పారడైస్ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మేడ్చల్ జిల్లాలోని మల్కాజిగిరి, కాప్రా, ఏఎస్‌రావునగర్, కుషాయిగూడ, చర్లపల్లి, జవహర్‌నగర్, నాగారంలో వర్షం దమ్మాయిగూడ, రాంపల్లి, కీసర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

మరోవైపు తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ మరో హెచ్చరిక జారీ చేసింది. రానున్న మూడు గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. హైదరాబాద్ సహా ఆయా జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.ఇదిలా ఉండగా సోమవారం కూడా రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. సోమవారం నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. వర్షం కురిసే సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అయితే తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతంతో ఈ నెల 25వ నాటికి అల్పపీడన ఏర్పడే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో వర్షాలు పడుతున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఆ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిశా ఉత్తరాంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈ నెల 26 నాటికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27న ఈ వాయుగుండం తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

# రియల్ దళారుల మాయాజాలం..!

## వైటిపిఎస్ అదనపు భూ సేకరణ చేపడుతుందంటూ పుకార్లు
## జాబ్ కార్డ్ వస్తుందని నమ్మి ఎక్కువ ధరకు భూములు కొంటున్న జనం

దామరచర్ల, సెప్టెంబర్ 21,( ప్రజాజ్యోతి ): రియల్ ఎస్టేట్ దళారుల మాయ మాటలు.. గ్లోబల్ ప్రచారాలతో... తమవారికి యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో... అమాయక జనం ఎక్కువ ధర చెల్లిస్తూ... అప్పులు తెచ్చిమరీ ఎగబడి భూములు కొంటూన్న పరిస్థితి దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంలో నెలకొంది. ప్లాంట్ నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఇప్పటికే పరిహారంతో పాటు సుమారు 500 మందికి ఉద్యోగాలు కల్పించారు తెలంగాణ ప్రభుత్వం, జెన్కో అధికారులు . ఇదే సాకుగా చూపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ దళారులు పనికిరాని భూములను అంటగట్టి జేబులు నింపుకునేందుకు పక్కాగా స్కెచ్ వేశారు. దానిలో భాగంగా వై టి పి ఎస్ నిర్వహణ కోసం మరికొంత భూమి అదనంగా సేకరించనున్నారని, దానిలో ఒక గుంట భూమి పోయిన వారికి కూడా పరిహారంతో పాటు జాబ్ కార్డు వస్తుందని మాయ మాటలతో పథకం ప్రకారం ప్రచారం చేయటంతో, యాదాద్రి పవర్ ప్లాంట్ కోసం సేకరించిన భూములకు సమీపంలో ఉన్న భూములను ఒక గుంట 6 నుండి 8 లక్షల వరకు (ఎకరం 2.40 కోట్ల చొప్పున) అమాయక జనానికి అంటగడుతూ సొమ్ముచేసుకుంటున్నారని తెలిసింది. నిజంగానే జాబ్ కార్డు వస్తుంది, తమ పిల్లలకు ఉద్యోగం దక్కి బంగారు



భవిష్యత్తు ఉంటుందన్న భ్రమలో వీర్లపాలెం,తాళ్ల వీరప్పగూడెం, నర్సాపురం, దామరచర్ల,పరిసర గ్రామాలతో పాటు, దూరప్రాంతాల నుండి కొందరు ఎగబడి మరీ భూములను కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మధ్యకాలంలో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్లు ఒక్కసారిగా పెరిగిపోవడంతో ఆరాతీయగా అసలు విషయం బయటపడినట్లు ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే 70 నుండి 100 మంది వరకు భూములు కొనుగోలు చేసినట్లు సమాచారం. కాగా వైటిపిఎస్ కోసం ఎలాంటి అదనపు భూసేకరణ చేపట్టడంలేదంటూ జెన్కో అధికారులు స్పష్టం చేసినట్లు సమాచారం. వై టి పి ఎస్ ప్లాంట్ పేరిట జరుగుతున్న మోసాలలో ఇదోరకం మోసం కొనసాగుతుంది. ఇప్పటికైనా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి, మోసాలకు అడ్డుకట్ట వేయాల్సి ఉంది.

## జీఎస్టీ అంటే 'వృద్ధిని అణిచివేసే పన్ను'

మొదటిపేజీ తరువాయి..

అనంతరం కాంగ్రెస్ కమ్యూనికేషన్స్ విభాగం జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. "రాజ్యాంగబద్ధ సంస్థ అయిన జీఎస్టీ కౌన్సిల్ చేసిన సవరణలకు తానే పూర్తి యజమాని అన్నట్లుగా ప్రధాని ఈ రోజు దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు," అని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ అంటే 'వృద్ధిని అణిచివేసే పన్ను' అని తాము ఎప్పటినుంచో చెబుతున్నామని జైరాం రమేశ్ గుర్తుచేశారు. అధిక పన్ను శ్లాబులు, నిత్యావసరాలపై భారీ రేట్లు, పన్ను ఎగవేతలు, సంక్లిష్టమైన నిబంధనలు వంటి సమస్యలతో జీఎస్టీ వ్యవస్థ నిండిపోయిందని ఆయన విమర్శించారు. 2017 జులై నుంచే తాము 'జీఎస్టీ 2.0' తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని, ఈ విషయాన్ని 2024 ఎన్నికల మేనిఫెస్టో 'న్యాయ్ పత్ర'లో కూడా స్పష్టంగా చెప్పామని తెలిపారు.ప్రస్తుత సంస్కరణల్లోనూ అనేక లోపాలున్నాయని జైరాం రమేశ్ ఎత్తిచూపారు. దేశ ఉపాధికి వెన్నెముక అయిన ఎంఎస్‌ఎంఈలు ఇప్పటికీ విధానపరమైన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెక్స్‌టైల్స్, పర్యాటకం, హస్తకళలు, వ్యవసాయ ఇన్‌పుట్స్ వంటి కీలక రంగాల్లోని సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు. విద్యుత్, పెట్రోలియం, మద్యం, రియల్ ఎస్టేట్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, రాష్ట్రాలకు జీఎస్టీ పరిహార కాలాన్ని మరో ఐదేళ్లు పొడిగించడంలో కేంద్రం విఫలమైందని, ఇది సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని దుయ్యబట్టారు."8 ఏళ్లు ఆలస్యంగా తెచ్చిన ఈ మార్పులు నిజంగా ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించి జీడీపీ వృద్ధికి దోహదం చేస్తాయో లేదో వేచి చూడాలి" అని జైరాం రమేశ్ అన్నారు. గత ఐదేళ్లలో చైనాతో వాణిజ్య లోటు రెట్టింపు అయి 100 బిలియన్ డాలర్లను దాటిపోయిందని ఆయన గుర్తుచేశారు. నవరాత్రుల సందర్భంగా 'జీఎస్టీ బచత్ ఉత్సవ్' జరుపుకోవాలన్న ప్రధాని పిలుపు నేపథ్యంలో కాంగ్రెస్ ఈ విమర్శలు చేయడం గమనార్హం.

# సిద్దిపేట ఎవ్వరి జాగీరు కాదు

మొదటిపేజీ తరువాయి..

సంబరాల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్యేకమైన పరిస్థితుల్లో అక్కున చేర్చుకున్న చింతమడక గ్రామాన్ని ఎప్పటికీ మర్చిపోనున్నారు. పుట్టి పెరిగి,ఆటలు ఆడుకున్న గ్రామంతో ఉండే అనుబంధమే వేరని, కులమతాల అంతరం లేకుండా అన్ని పండుగలు కలసి జరుపుకున్న గుర్తులు ఇంకా పదిలంగా ఉన్నాయన్నారు. చింతమడక అంటేనే పోరాటాల గడ్డ అని, ఈ గడ్డ నుండి బయలుదేరిన కేసీఆర్ తెలంగాణ కోసం కంకణం కట్టుకొని వెళ్లి తెలంగాణ రాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసి దేశ ,రాష్ట్ర చరిత్రనే మార్చాడని, అలాంటి శక్తి ఈ మట్టిదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉ



ద్యమంలో తెలంగాణ జాగృతి పాత్ర ఎనలేనిదని ఉద్యమానికి బాసటగా ప్రజల్లో బతుకమ్మను మరింతగా బలంగా తీసుకువెళ్లేందుకు, కాళ్లకు బలపం కట్టుకొని తిరిగిన రోజులు మీ అందరికీ తెలుసన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ బయలుదేరి కరీంనగర్ ఎంపీగా గెలిచిన సమయంలో సిద్దిపేటకు ఒకరిని తీసుకొచ్చి పెట్టారని, అతను మాత్రం సిద్దిపేట అంటే తన ప్రైవేట్ ప్రాపర్టీ అన్న విధంగా వివరిస్తున్నాడన్నారు. సొంత ఊరికి రావాలని ఎన్నోసార్లు ఆశించిన కొంతమంది ఆంక్షలు ఇప్పటి వరకు అడ్డొచ్చాయని.. ఇకపై వారి ఆంక్షలు తమపై ఎంత మాత్రం పనిచేయబోవన్నారు. కేసీఆర్ ను చింతమడకలో చంద్రుడు అంటూ పిలుచుకుంటారని అలాంటి చంద్రుడికి మచ్చ తెచ్చే పని చేసిన వ్యక్తిని వదిలిపెట్టనని, తల్లికి పిల్లను పాపిన వారి భరతం పట్టడం ఖాయమన్నారు. పెళ్లయి అత్తగారింటికి వెళుతుంటేనే ఆడపిల్లకు గుండెల నిండా బాదుంటుందని, అలాంటి తనను కుటుంబం నుండి దూరం చేసిన వారి సంగతి కూడా చూస్తానన్నారు. మీరంతా అండగా ఉంటే ఏదైనా సాధ్యమే అని, ఏ ఊరు ఎవ్వరి జాగీరు కాదని అడ్డుకోవాలని చూస్తే అంతకు పదింతలు బదలా తప్పదన్నారు. ప్రస్తుత ప్రత్యేక పరిస్థితులు మీ అందరికీ తెలుసని అయినప్పటికీ ఎంతో ప్రేమతో సంబరాలకు ఆహ్వానించిన మీ అందరిని ఎప్పటికీ మర్చిపోనన్నారు. దుఃఖంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారే నిజమైన ఆత్మీయులు అవుతారని అలాంటి ఆత్మీయతను పంచిన చింతమడక తనకి ఎప్పటికీ మరువలేని జ్ఞాపకమేనన్నారు. మీ అందరూ ఆశీర్వదిస్తే భూకంపం సృష్టిస్తానని ,మీ అండదండలు ఉంటే జన్మభూమి అయిన ఈ గడ్డ కర్మభూమి కావచ్చు అన్నారు.

## కొమరం భీమ్ ఆసీఫాబాద్ జి ల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రావు సస్పెన్షన్

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రైతులకు



చెందాల్సిన యూరి యా పక్కదారి పట్టడం పై ప్రభుత్వం సీరియస్ గా స్పందించింది. రైతులకు యూరియా పంపిణీ చేయడంలో నిర్లక్ష్యం వహించడమే కాకుండా పక్క మహారాష్ట్రకు తరలిపోవడాన్ని ప్రభుత్వం సీరియస్ గా వ్యవహరించింది. ఇందులో భాగం గా ఆసిఫాబాద్ జిల్లా వ్యవసా య అధికారి ఆర్. శ్రీనివాస్ రావు పై సస్పెన్షన్ వేటు వేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ఉత్తర్వులు జారీ చేశారు.కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లాలో శనివారం పంపి ణీ చేయాల్సిన రెండు లారీల యూరియా పక్కదారి పట్టడం తో రైతుల్లో తీవ్ర ఆగ్రహ ఆవేశా లు వ్యక్తమయ్యాయి.

# గాజులరామారంలో హైడ్రా కూల్చివేతలు

మొదటిపేజీ తరువాయి..

నిర్మించిన ఇళ్లను కూల్చివేసింది. ఆక్రమణదారుల చేతుల్లో దాదాపు రూ.4,500 నుంచి 5000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, జీహెచ్‌ఎంసీ అధికారులు, పోలీసుల సహకారంతో గాజులరామారంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. హైడ్రా అధికారుల చర్యలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము లక్షల్లో డబ్బులు చెల్లించి ఇంటిని కొనుక్కున్నామని, అమ్మినవారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా తమ నివాసాలను కూల్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. హైడ్రా చర్యలను నిరసిస్తూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిలబడి వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రస్తుతం గాజులరామారంలో మొత్తం 300 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా, ఇందులో 100 ఎకరాలు ఇప్పటికే ఆక్రమణకు గురైనట్లు హైడ్రా స్పష్టం చేసింది. వంద ఎకరాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం మిగిలిన 200 ఎకరాల భూమిని సైతం కాపాడేందుకు హైడ్రా రూ.15 వేల కోట్ల విలువ గల 300 ఎకరాల భూమికి కంచె వేయాలని యోచిస్తోంది. గాజులరామారం, ఐటీ కారిడార్‌కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. గతంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, %ఱ+×ూజ%, హెచ్ఎండీయే, హౌసింగ్ బోర్డు వంటి సంస్థలకు గత ప్రభుత్వాలు భూములు కేటాయించినా, వాటిని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు కబ్జాదారులు గ్రూపులుగా ఏర్పడి ఆ భూములను ఆక్రమించారు. కొందరు నేరుగా ప్లాట్లు విక్రయించగా, కొందరు చిన్న ఇండ్లు కట్టి బడ్జెట్ ధరలలో అమ్మేస్తున్నారు. కేవలం 3, 4 ఏళ్లలోనే 103 ఎకరాల




భూమిని ఆక్రమించారని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్ విలువ రూ.40 నుండి రూ.50 కోట్లు ఉంది. దాంతో ఆక్రమణలో ఉన్న భూముల విలువ రూ.4,500 నుంచి 5000 కోట్ల మధ్య ఉంటుందని తెలిపారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్ పరిసరాల్లో ఉండే వారిని తక్కువ ధర అని ఆకర్షించి సింగిల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించి అమ్ముతున్నారు. తమకు రెవెన్యూ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారుల నుంచి పర్మిషన్ వచ్చిందని, బిల్లులు ఉన్నాయని బాధితులు చెబుతున్నారు. తక్కువ ధరలకే ఇంటిని సొంతం చేసుకోవాలని కొంతమంది అప్పులు చేసి మరీ ఇళ్లు కొనుగోలు చేస్తున్నారు. కబ్జా భూములపై ఫోకస్ చేసిన హైడ్రా అధికారులకు ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో గాజులరామారంలో ప్రభుత్వ భూమి కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. అయితే వీటిని విక్రయించిన కబ్జాదారులతో పాటు పర్మిషన్లు ఇచ్చిన అధికారులు, సిబ్బందిపై ముందుగా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆ ప్రాంత వాసులు హైడ్రా అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కాగా.. గాజులరామారం ఇళ్ల కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. గాజులరామారంలో 317 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని రంగనాథ్ తెలిపారు. వందలాది ఎకరాలను ఆక్రమణదారులు కబ్జా చేశారన్నారు. 2014కి ముందు ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం 275 ఎకరాల భూమి ఇచ్చిందని.. భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్లు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్నామని.. తెలిపారు. రాజకీయ నేతలతో కొందరు అధికారులు కుమ్మక్కయ్యారని.. భూమిని పేదలకు అమ్మేశారని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. పేదల ఇళ్లను కూల్చొద్దని చెప్పాం.. ఖాళీగా ఉన్న ఇళ్లను మాత్రమే కూలుస్తున్నామని తెలిపారు. గాజులరామారంలోని భూములు స్వాధీనం చేసుకుని కంచె వేస్తామని రంగనాథ్ తెలిపారు.

# ఆదిలాబాద్‌లో భారీ భూ కుంభకోణం

## బట్టబయలు చేసిన పోలీసులు
## మావల పోలీస్ సక్సెస్‌ఫుల్ ఆపరేషన్
## మెసేజ్ యువర్ ఎస్పీ కార్యక్ర మం ద్వారా బట్టబయలు

ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 21, (ప్రజా జ్యోతి)



ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో ఓ భారీ భూ కుంబ కోణం బట్ట బ యలు చేశారు. మెసేజ్ యువ ర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా బా ధితులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కుంభకోణం బట్టబ యలు అయింది. గత 20 న ఆదిలా బాద్ పట్టణంలో కోట్లాది రూ పాయల విలువైన 7 ప్లాట్లను నకిలీ పత్రాలతో డబుల్ రిజి స్ట్రేషన్ చేసుకొని ఆక్రమించిన ముఠా గుట్టు ను మావల పోలీ సులు బట్టబయలు చేశారు.

ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని టీచర్స్ కాలనీకి చెందిన ప్రభు త్వ ఉద్యోగి అయిన ఆర్ డబ్లు ఎస్ ఈ ఈ గా పని చేస్తున్న నా నం వెంకట రమణ (60), మా వలకు చెందిన మాజీ సర్పంచ్ ఉష్కం ఏ ఉష్కమల్ల రఘుప తి (43), మరో ప్రభుత్వ ఉద్యో గి బెజ్జవార్ సంజీవ్ కుమార్ (49)ఆయుష్ విభాగం, రిమ్స్ ఆదిలాబాద్, సబ్ రిజిస్ట్రార్ దుప్పలపూడి అశోక్ ఈ దారు ణానికి ఒడి గట్టారు. బాధితు డు మిల్లింద్ కొర్తల్ వార్ మెసే జ్ యువర్ ఎస్పీ కార్యక్రమం లో ఇచ్చిన ఫిర్యాదుతో కేసు వెలుగులోకి వచ్చింది. నిం ది తులు ఒరిజినల్ సేల్ డీడ్స్ ఉ న్నా పట్టించుకోకుండా నకిలీ ప త్రాలు సృష్టించారు. సబ్ రిజి స్ట్రార్ అశోక్ కు రూ.7 లక్షల లంచం ఇచ్చి అదే ప్లాట్లను మ ళ్లీ రిజిస్ట్రేషన్ చేశారు. అనంత రం సుమారు రూ.2 కోట్ల విలు వైన ఈ భూమిని ఆక్రమించు కున్నారు. ఈ మేరకు పోలీసు లు రంగంలోకి దిగి కేసును ద ర్యాప్తు జరిపి ఐపిసి 447, 427, 420, 467, 468, 471, 120-బి సెక్షన్ ల కింద కేసు న మోదు చేశారు. మావల సీఐ కర్రస్వామి దర్యాప్తు లో భాగం గా ముగ్గురు నిందితులను అరె స్ట్ చేశారు. రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రార్ పై కూడా కేసు నమోదు చేశారు. ఆయన ప్ర స్తుతం పరారీలో ఉన్నారు. ఈ కేసును చేదించిన ఈ కార్యక్ర మంలో మావల ఎస్సై ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సంచలనం సృష్టించిన ఈ భూ భారీ కుంబకోణం జిల్లాలో కలకలం రేపింది.

## కేఏ పాల్‌పై లైంగిక వేధింపుల కేసు

మొదటిపేజీ తరువాయి..

పాల్పడుతున్నాడని వివరాలతో కూడిన ఆధారాలను బాధితురాలు షీ టీమ్‌కు సమర్పించింది. ఆమె ఫిర్యాదుతో కేసును పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌కు షీ టీమ్ బదిలీ చేసింది. వెంటనే స్పందించిన పోలీసులు కేసును నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించారు."కొద్దిరోజులుగా కేఏ పాల్ లైంగికంగా వేధిస్తున్నాడు. పని పేరుతో అనుచితంగా ప్రవర్తిస్తున్నాడు. వాట్సాప్‌లో అసభ్యకరమైన మెస్సేజ్ లు చేస్తున్నాడు." అని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొంది. పోలీసుల సమాచారం ప్రకారం, ఆమె అందించిన ఆధారాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. మరెవరికైనా %షశీతీఎ-జూశ్రీుఙషెవ% లో ఇలాంటి అనుభవాలు ఎదురైతే, వెంటనే షీ టీమ్ లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసు అధికారులు సూచిస్తున్నారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పంజాగుట్ట పోలీసులు ఆమెకు హామీ ఇచ్చారు. ఈ కేసు రాజకీయంగా సంచలనం రేపే అవకాశముంది. కేఏ పాల్ టీం మాత్రం మహిళ ఆయనపై చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని పేర్కొంది. ప్లాన్ ప్రకారం ఆయనపై ఆరోపణలు చేస్తున్నారంటూ కొట్టిపారేసింది. త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కేఏ పాల్ బరిలోకి దిగుతారని ప్రచారం జరగడంతో కొందరు ఆయనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని టీం చెబుతోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967